రవీంద్ర సాహిత్యం
ప్రథమ ముద్రణ '59

కృష్ణా ప్రింటింగు
వర్క్స్, విజయవాడ.

రెండు రూపాయలు

ఈ సంపుటిలో :

కూలిన కుటీరం

ఒకే రాత్రి

శాశ్వతీయ నవల

సమర్పణ

అంకితం:

మిత్రులు

సి. నాగేశ్వరరావు M. B., B. S. గారికి.

— అనువాదకుడు

కూలిన కుటీరం

భూపతి వనిపాటల ప్రసక్తి లేకుండా, ఇంటిపట్టున కూర్చున్నాడు, అతని జీవితం సుఖంగా గడిచిపోతుంది, కారణం అతను ఆగర్భ శ్రీమంతుడు! అసలే ఉష్ణదేశం! ఆపైన అతనిది 'కర్మిష్ఠి జాతకం'. అందువల్ల ఇంగ్లీషు దినపత్రిక నెలకొల్పటం తప్పనిసరి అయింది. తర్వాత పోద్దుపోవటంలేదని యెప్పటికీ చింతించనక్కరలేకపోయింది!

అతను బాల్యంనుంచీ ఇంగ్లీషులో ఉపన్యసించటమన్నా, ఇంగ్లీషులో వ్రాయటమన్నా, చెవి కోసుకునేవాడు. అవసరం లేకపోయినా, 'సంపాదక లేఖలు' వ్రాసి పంపేవాడు. చెప్పనలసింది లేకపోయినా, సభల్లో సమావేశాల్లో ఉపన్యసించేవాడు. రాజకీయ నాయకులుకూడా తమ పార్టీలో చేర్చుకునే తలంపుతో అతని గుణగణాలను ప్రశంసించకపోలేదు. వీటన్నిటి ఫలితంగా, రానురాను రచనాశక్తిమీంద అతని అభిప్రాయం దృఢపడసాగింది.

భూపతిబంధువు ఉమాపతికూడా, ప్లీడరువృత్తి కట్టిపెట్టి, బావగారి సహాయార్థం వచ్చాడు. "నీవు ఇంగ్లీషు దినపత్రిక పెట్టాలి. అప్పుడు నీ కలానికి ఎదురేమిటి?..."

భూపతి బాబులో ఉత్సాహం పెల్లివిరిసింది. పరాయి పత్రికల్లో రచనలు సాగించినందువల్ల వొరిగేదేమీ లేదు. స్వంత పత్రికలో అయితే, స్వతంత్రలేఖని నిరాటంకంగా

స్వేచ్ఛావిహారం చేస్తుందని మనసులో అనుకున్నాడు. ఆ తర్వాత కొద్దిరోజులకే ఉమాపతి సహాయ సంపాదకుడు అయ్యాడు; బావ భూపతిబాబు కోరికమీదనే సంపాదక పదవిని నలంకరించాడు.

ముఖ్యంగా, రాజకీయాలు, సంపాదకీయాలు యువావస్థలో ఒక నిషామాదిరి తను ప్రాబల్యాన్ని సాధిస్తుంటవి; దానికితోడు భూపతిని 'పుటికొల్పి' అందలమెక్కించే వారికీ తరుగు లేదు! ఈ విధంగా భూపతి పత్రికా నిర్వహణలో తల మునకలయ్యాడు. అతని బాలవధువు శ్రీమతి చారులత నెమ్మదిగా యవ్వనంలో అడుగుపెడుతూవుంది. వార్తాపత్రికా సంపాదకుని దృష్టిమాత్రం ఈ అభ్యుదయ వార్తలకి పోలేదు. అప్పుడు భూపతిబాబు ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్న ప్రభుత్వ దమననీతిని ఖండించటంలో తన్మయుడై వున్నాడు!

భర్త ధనవంతుడు. అందువల్ల చారులత ఇటు పూతికపుల్లతీసి, అటుపెట్టనక్కరలేదు. పరిపూర్ణమైన జీవితావశ్యకతల మధ్య ఫలించని పుష్పంమాదిరి అహోరాత్రులూ వికసిస్తూ వుండటమే, ఆమె నిష్ప్రయోజనజీవితానికి పరమావధి అయింది. ఆమెకు దేనికీ తరుగులేదు; నిర్విరామంగా ఆమోదప్రమోదాల్లో గడిచిపోతూవుంది. ఇలాంటి తరుణంలో కులకాంతలు భర్తను రాచి రంపానబెడతారు—దాంపత్య ధర్మము కుటుంబ మర్యాదలను వుల్లంఘించి, సంయమము అసంయమానికి, విహితము అవిహితానికి దారితీస్తుంది. కాని చారులతకు ఆ అవకాశం కూడా లభించలేదు.—వార్తాపత్రిక భిత్తిని భేదించి, భర్త మీద పెత్తనం చేయటం, ఆమెకు కష్టమయింది.

బంధువుల్లో ఒకరిద్దరాలు, యస్వవతి అయిన భార్యా ఏషయం యేమీ పట్టించుకోనంకకు, భూపతిని గట్టిగా మ దలించింది. అప్పుడు అతనికి నిద్రమత్తు చదిలినట్లుంది. "నిజమే, చారుకు వొక చెలికత్తె అవసరం. పొద్దస్తమానం ఇంట్లో వొంటరిగా కూర్చుంటే, యెలా ప్రొద్దుపోతుంది?" ఆ సందర్భంలోనే వొకరాడు భూపతిబాబు— "మీ వాళ్ళను ఇక్కడికి తీసుకు రాకూడదూ? తనయీమవాళ్ళెవరూ లేక, చారుకు బావుండమంటూవుంది!" అని చెప్పాడు భూమా పతితో.

'స్త్రీ సాంగత్యాభావమే' చారుకు దుఃఖదాయకంగా వుందని మాత్రం సంపాదకుడికి అర్థమయింది. తర్వాత తన బావమరిది భార్య మందాకినిని ఇంటికి తీసుకొచ్చి, సచ్చింతు డయాడు భూపతి!

దంపతులు ప్రథమ ప్రేమోన్మేష అరుణాలోకంలో పరస్పరం వొకర్ని వొకరు అపూర్వ ఉహాయతో నిత్యనూతనులుగా భావిస్తారు; సువర్ణ కాంతులతో నిరాజిల్లే దాంపత్య జీవితంలోని ఆ పురుష కాలము అచేతనావస్థలో యెప్పుడు అదృశ్యమవు తుందో యెవరూ గ్రహించలేరు. ఈ నూతనదంపతుల విషయంలో కూడా సరిగా అదేజరిగింది. నూతనత్వాన్ని చవి చూసేముందే, ఇద్దరూ వొకరికొకరు వసిచిక్కులు, అభ్యస్తులయిపోయారు.

చారులతకు చదువు సంధ్యలంటే, మహా ఆసక్తి అందువల్ల ఆమెకు కాలంగడవటం భారమనిపించలేదు. స్వయంకృషితోను, నేర్పుతోను చదువుకోటానికి యేర్పాటు చేసుకుంది.

భూపతి మేన తల్లొడుకు అమలుడు, కాలేజీలో 'థర్డియర్' చదువ్తుతున్నాడు. చాలా అతనివద్దనే చదువుకునేది; అమ్మాత్రా సికగాను కొన్ని ప్రత్యాతాలు సహించవలసివచ్చేది. తరచుగా అతనికి తెల్లవాళ్ళహోటల్లో భోజనానికి, ఇంగ్లీషు పుస్తకాలకు ముడుపు చెల్లించాలసివచ్చేది. ఒదీగక, అమలుడు అప్పుడప్పుడు స్నేహితులకి విందులుచేసేవాడు; ఆ భారమంతా ఆమే గురుదక్షిణగా వహించవలసి వచ్చేది! భర్త భూపతి ఆమెను యేమీ అపేక్షించేవాడుకాడు. కాని భర్త మేన తల్లొడుకు కాసేపు చదువుచెప్పిన నేరానికి, మితిలేని వ్యత్యయాలు జారీ చేసేవాడు. చాలా మధ్య మధ్య కృత్రిమ క్రోధాన్ని, వ్యతిరేక తను వెలిబుచ్చేదికాని ప్రయోజనం శూన్యం! చేనిలో వాళ్ళ దానికీ, వాళ్ళకి ప్రపయో గపడటమూ, స్నేహపూరితి ప్రత్యా తాలు సహించటమూ ఆమెకు చాల అవశ్యకమయిండి.

ఒకనాడు అమలుడు ఇంట్లో అడుగు పెడుతూనే —"వదినా, మా కాలేజీలో రాజుగారి అల్లుడు చదువు తున్నాడు. అతను ఈవేళ అంతఃపురాంగనల చేతితో అల్లిన మేజోళ్లు వేసుకు వచ్చాడు–నాకు జెర్రలు పాకినట్టుంది. వదినా, నాకూ ఇలాంటి మేజోళ్ళు కావాలి, లేకపో తే ఈ పుట్టు మర్యాదలు మంటగలిసినట్టే!" అని చెప్పాడు.

"నాకు ఏమైనా పనివుందా! రాత్రంబవళ్ళు నీకు మేజోళ్ళు కుట్టటంతప్ప—డబ్బులిస్తాను, బజారులో కొనుక్కో రాదూ!"

"అలా వీల్లేదు!"

చాకుకు ఆ అల్లిక చేతకాదు, కాని ఆమ్మాటు అతని ముందర వొప్పుకోవటం ఆమెకు ఇష్టంలేదు. అబద్ధం చెప్పి అడిగివుండవచ్చు, అతని ప్రార్థనను ఎలా మన్నించకుండా ఉండగలదు? ఈ ప్రపంచంలో తనను అడిగేదిమాత్రం ఎవరున్నారు? అతను కాలేజీకి వెళ్ళివుండవచ్చు, బాటుమాటుగా, చాలా శ్రద్ధతో ఆ అల్లిక నేర్చుకునివుంటాడు. అతను మేజోళ్ళరంగతి పూర్తిగా నుంచివుంటాడు. ఒకరోజు సాయంత్రం ఆమె అతనిని ప్రత్యేకంగా ఆహ్వానించింది.

అది ఎండాకాలం. డాబాయింటి అబ్బాయికి పీటవేసి, పీటముందర పళ్ళెం ఉంచింది. పళ్ళెంనిండా మాతకుంది. అతను కాలేజి దుస్తులుమార్చి, కాళ్ళూచేతులు కడుగుకొని టిప్‌టాప్‌గా వెలిసివచ్చాడు. అతను పీటమీదకూర్చుని. మాత తీశాడు-కత్తిని చెదిరేటట్టు అల్లిన వులెన్ మేజోళ్ళు వున్నవి. చాలాత బిరగబడి నవ్వుతూంది!

మేజోళ్ళు చూసి, అతని కోరికలు మోసులెత్తసాగినవి. ఒకసారి మళ్ళకు కావాలనేవాడు, మరొకసారి చుట్టూ లతలు పూలు అల్లిన డేబుసుమాలు కావాలనేవాడు! ఒకనాడు బయట గదిలో నూనె డాబులుపడిన యాజీచైకుకు పట్టుగలేబు-అల్లిక పనిచేసినది-కావాలని పురమాయించాడు.

ఏళ్ళారి చాకులత కాదు పోట్లాడేది కాని ప్రతిసారి శ్రద్ధాభక్తులతో ఆ ఎలాసపురుషుని కోరిక మన్నించేది! అబ్బాయి భయపడుతూ నడుగు—"పదిరా, ఎంతవరకు అయింది?" అని అడిగేవాడు. "యింకా మొదలు పెట్టందే! అరలు నాకు ఆవిషయమే గుర్తులేదు" అని అబద్ధాలు చెప్పేది!

కాని అమలుడు అంతటితో విడిచిపెట్టే జీవికాడు. రోజూ గుర్తుకు తెస్తూ, అభిమానం చూపేవాడు. అలా వెంట పడి పీడించే అమలుని రెచ్చగొట్టటానికే అమె ప్రదానీంత వెలి జుచ్చేది! తర్వాత ఆకస్మాత్తుగా వాడినాడు అతని వేడుక మన్నించి, తమాషా చూస్తుండేది.

శ్రీమంతుడైన భర్త గృహంలో అమె ఎవరికోసమూ చిన్న మెత్తపని చేయనక్కరలేదు. కాని అతనొక్కడే అమెకు యేదో ఒకపని కల్పించకుండా వూరుకునేవాడుకాడు! మొత్తం మీద ఈ పనులతో అమె హృదయ ప్రవృత్తి సార్థకమవు తూందని గట్టిగా చెప్పవచ్చు.

భూపతి అంతఃపురంలోని కాళీ జాగాను వుపవనమంచే అభిరుచి అతనికి అవుతుంది. అందులో ముఖ్యమైనది వుల్ల సూమిడి వొకటివుంది వృక్షజాతికి సంబంధించి నంతవరకు. దాని అభివృద్ధికి చారు, అమలుడు – వీరిద్దరిలో కమిటీ ఏర్పడింది. కొన్నాళ్ళనుంచి ఇద్దరూకలిసి కాగితాలమీద మహా వుల్లాసంతో వుపవనానికి రూపురేఖలు దిద్దుతున్నారు.

"పదినా! మన వనంలో పూర్వకాలపు రాకుమారి మాదిరి నీవు స్వహస్తాలతో మొక్కలకు నీళ్ళుపోయాలి!"

"వెనక్కవక్కన మృగ శాబకాలకు వొక గృహం వుండాలి."

"హంసలు విహరించడానికి, చిన్న బోనేకూడా వుండాలి!"

చారు ఈ ప్రస్తావనకు వుల్లాసపడుతూ—"అందులో నీల కమలాలుకూడా అవసరం—నాకు చాలా కాలంనుంచి నీలికమలాలు చూడాలనివుంది!" అని చెప్పింది.

"ఆ కొలనుబొంద వంతెన; రేవుదగ్గర చిన్న బోటూ"

"రేవు చలవరాతితో కట్టాలి."

అతను కాగితము పెన్సిలు తీసుకుని రూళ్ళుకొట్టి, కంపాసుతో స్కెచ్ గీశాడు. తర్వాత ఇద్దరూ విత్యమూ మార్పులు, చేర్పులు చేస్తుండేవారు. ఇలా యించుమించు పాతిక, ముప్పయిదాకా తయారయినవి!

ప్లాను పూర్తయినాక, ఎస్టిమేటు తయారవుతూవుంది. చారులత స్వంతఖర్చులు తగ్గించుకుని, ఆ డబ్బుతో నెమ్మదిగా ఉపవన నిర్మాణం చేయించాలని నిర్ణయం జరిగింది. భూపతికి అసలు ఇంట్లో, ఎక్కడ యేమిజరిగేదీ తెలియదు. పని పూర్తి అయినాక భర్తను ఒకనాడు ఆహ్వానించి, చకితుణ్ణి చేయాలని చారు యోచించింది. 'అల్లావుద్దీన్ మాజిక్ లాంపు' సహాయంతో జపానునుంచి ఈ ఉద్యానవనం తెచ్చి యిక్కడ పెట్టారని వారు తలుస్తారు!

కాని ఎస్టిమేటు ఎంత పొదుపుగా చేసినా, ఆమెకు నచ్చలేదు. అంత డబ్బు యెక్కడనుంచి తెస్తుంది? అందువల్ల చాలా మార్పులతో అయలుడు మరొక ప్లాను సిద్ధంచేశాడు.

"అయితే మరపేమి చేద్దాం వదినా, కొలను విషయం అలా ఉండనివ్వు, తర్వాతచూద్దాం. ఏం, అంతేనా?"

"కాదు కాదు, కొలను లేకపోతే యెన్నిపూవ్వా ఆ అందచందాలు రావు! నీలకమలాలు అందులో నెలకొల్పి పుష్పించేది!"

"అయితే మృగశాబకాలపు చిన్న కుటీరం, రెల్లుతో వేస్తే పని జరిగిపోతుంది!"

అందుకు ఆమె కోపగించుకొని—"పోనివ్వు, అసలు నాకు యేమిష్టమో!" అంది.

మారిషస్‌నుంచి లవంగలతలు, మైసూరునుంచి చందనపు మొక్కలు, సిలోనునుంచి దాల్చినమొక్కలూ తెప్పించాలని మొదట్లో అనుకున్నారు. అయితే వాటికి బదులు మానికతలానుంచి దేశవిదేశాలవి కొన్ని మొక్కలు తెద్దామని చెప్పాడు. అందుకు చాయలత మొహమింకా చేసుకుని—"అయితే, నాకు ఉపవనమే అక్కర్లేదు!" అంది.

ఎస్టిమేటు తగ్గించటానికి యిది సరియైన పద్ధతి కాదని అందరికీ తెలుసు. కాని ఎస్టిమేటుతోపాటు తన కోరికలు చంపుకోవటం ఆమెకు దుర్భరం! అయితే మైకీ మొహా మాట్లాడినా, అతనికీ యిది మనస్కరించలేదు.

"మరినా, నీవు ఉపవనాన్ని పెంచి అమ్మాయితో యెందుకు చెప్పవు – తప్పక డబ్బు యిస్తాడు!"

"లేదు, వారితో చెప్పితే తమాషాయేముంది? మన మిద్దరమే ఉపవనం నిర్మించాలి. వారిలో ఆ కే మరొక 'ఈడెన్ గార్డెను' తయారవుతుంది. అప్పుడు మన ప్లాను యేం కాను?"

అ యిద్దరూ మామిడిచెట్టు నీడను కూర్చుని, కల్పనా లోకంలో విహరిస్తున్నారు. అంతలో చాపబుట్టతో మందాకిని మేడమీదనుంచి పిలిచి..."వేళ మిగిలిపోయింది, మీరిద్దరూ యేంచేస్తున్నారక్కడ?" అంది.

"మామిడికాయలతో దొరకుతవేమోనని చూస్తున్నాను"అంది చారులత

పులుపంటే నోరూరే మందాకిని — "దాంతికితే, నాకూ కొంచెం పట్టుకురా" అంది.

చారు, అమలుడు నవ్వుకున్నారు. ఆ ఇరువురి సంకల్పాలలో ప్రధానమైన ఆనందము, గౌరవము, భావ్యావంచనముతో సంబంధములేకపోవటమే! మందాకినిలో ఇతర సుగుణాలు యెన్ని వున్నప్పటికీ, కల్పనాశక్తి బొత్తిగా లేదు; ఆమె ఈ విషయాల్లో స్వారస్యం యెలా పొందగలదు? అందువల్ల ఆమె వీళ్ళ ఐమిటీలన్నిటికీ దూరంగా వుండిపోయింది.

చివరికి అ వ్యవహారం యెట్టిచేటూ తగ్గలేదు, వారి కల్పనాశక్తి పరాజయాన్ని స్వీకరించలేదు. అలా కొన్నాళ్ళపాటు చెట్టుకింద ఐమిటీ సమావేశం జరుగుతూనే వుంది. యెక్కడ లోనేరు తబ్బించాలో, యెక్కడ రాతి అరుగు కట్టించాలో అమలుడు ఫ్రెంచ్‌సున్నంతో గుర్తులు పెట్టాడు.

అమలుడు అమలుడు మామిడిచెట్టుకింద యెక్కడ అరుగు కట్టాలో, రిఫ్ఫ్‌గోలతో చూపుతూ గుర్తుపెడుతున్నాడు. అంతలో చారువచ్చి, చెట్టునీడను కూర్చుని – "అక్కా, నీకు వ్రాత అలవాటుపుంటే చాలా బాగుండేది!" అంది.

"ఎందుకని?"

"ఈ వుపనగాన్ని వర్ణిస్తూ, నీచేత వొకకథ వ్రాయించే దానిని! ఆ కథలో, కొలనూ, నీలకమలాలూ, మూసిడిచెట్టూ అన్నీ వుండేని. మనిద్దరికి మినహా, యెవరికీ యేమీ అర్థమయేది కాదు. బలేతమాషాగా వుండేది! ఒకసారి ప్రయత్నించి చూడు—నీవు తప్పక వ్రాయగలవు!"

"సరే, నేను వ్రాస్తే, యేమి బహుమానమిస్తావు?"

"యేంకావాలి?"

"నా దోమతెరమీద లతలు పూలు మంచి పట్టుతో అల్లాలి."

"యిదే నీ ఆగడం! యెవరైనా దోమతెరకు అల్లు కుంటారూ!"

దోమతెరవంటి పదార్థాన్ని అందచందాలులేని చెర సాలగా వుంచటానికి వ్యతిరేకిస్తూ, యెన్నో యుక్తులు చూపాడు. "ప్రపంచంలో పదిహేను అణాలవంతు ప్రజ సౌందర్యమనేది యెరుగదు. ఆ సౌందర్యం వారిని బాధించక పోవటమే మనకు మంచి తారాణం!"

చాలు లోలోపల యిందుకు సమ్మతించింది. ప్రపంచంతో వారిద్దరి కమిటీకి సంబంధం లేనందుకుకూడా ఆమె చాలా వుల్లాసంగా వుంది. "అలానే అల్లియిస్తాను. కాని నీవు వ్రాయాలి!"

అనులుడు సాభిప్రాయంగా – "నేను వ్రాయలేనని నీకు సందేహమా?" అన్నాడు.

చాలు ప్రత్యేజతురాలై – "అయితే, యేదో వ్రాసిన ట్టుందే! నాకు చూపించవూ?" అంది.

"ఇవాళ వద్దులే వదినా!"

"ఊహూ ఇవాళే! నా మీదనొట్టే, వ్రాతప్రతి ఇప్పుడు తీసుకురాకపోతే!"

వాసవానికి, తనరచన చదివి వినిపించాలనే తీవ్ర అభిలాషే ఇంతసేపూ అతనిని నిలిపింది. ఆమెకు అర్థంకాదేమోనని, నచ్చదేమోనని సంద్విగ్ధావస్థలో పడ్డాడు. అతను వ్రాతప్రతితెచ్చాడు. మొహం యెర్రవారింది. గొంతు సవరించుకుని చదవనారంభించాడు—"ఓ నా శుభ్రవ్రాతప్రతి! ఇంతవరకు నిన్ను కల్పన స్పృశించలేదు. నూతికాగృహంలో భాగ్యపురుషుడు ప్రవేశించే పూర్వము శిశు లలాటఫలకంమాదిరి నీవు నిర్మలమూర్తివి, రహస్యమయివి. నీ చివరిపేజీలో చివరివంక్తిలో ముగింపు వ్రాసేదెన్నటికో! నీ యీ శిశులేఖలు నేడు అసమాప్తిని స్వప్నంలోకూడా ఊహించలేకపోతున్నవి."

చారు చెప్పుసీడను సబ్బుగాకూర్చుని ఆలకిస్తూవుంది. చదవటం అయినాక కొంచెంతాళి—"నీవు వ్రాయలేనన్నావుగదూ!" అంది.

అమలుడు ఆనాడు ప్రప్రథముగా మాదక సాహిత్య రసాన్ని చవిచూశాడు. కొంగ్రొత్తరచన, కొంగ్రొత్తసాకి! మూడవజాము సూర్యరశ్మి, దీర్ఘమైన నీడలుపడటంవల్ల రహస్యమయమవుతూంది.

ఉద్యానవన సంకల్పం, ఇతరసంకల్పాలమాదిరే, అనంత కల్పనాక్షేత్రంలో యెప్పుడు అడుగునపడిపోయిందో వారిద్దరిలో యెవరికీ తెలియలేదు. ప్రస్తుతం అమలుని రచనలదిశనే ముఖ్యంగా చర్చజరుగుతూంది. "పదినా, నాకొక నూతిన

భావం స్ఫురించిందా!" అనేవాడు అమలుడు. చాను ఉత్సాహంతో లేచి— "పద, దక్షిణపక్క వరండాలోకి వెళ్దాము, అక్కడే ఏంటాను. ముదాకిని తాంబూలంకోసం ఇక్కడికి వచ్చే వేళ అయింది!" అనేది.

చాను వరండాలో వేసువడకకుర్చీలో కూర్చునేది; అమలుడు మెట్లమీద క్రిందిభాగాన్ని ఆసనం చేసుకునేవాడు.

సాధారణంగా అమలుని రచనలు విస్పష్టంగా ఉండేవి కావు; ఒక విషయాన్ని వివరించి చెప్పాలంటే, అతనికి గొంతు పట్టుకున్నట్టుండేది. అనేకవిషయాలు కలగాపులగంచేసి అతని వ్రాతలు అర్థంచేసుకోవటం ఎవరికైనా కష్టమే! అతనుతనే అనుండేవాడు— "నీకు చక్కగా వివరించలేకపోతున్నాను వదినా!"

"లేదు లేదు, నాకు చాలాభాగం అర్థమవుతూ ఉంది. నీవు త్వరగా పూర్తిచెయ్యి!" అని చెపుతూఉండేది.

ఆమెకు కొంత అర్థమయినా, కొంత అర్థంకాక, కొంత వరకు వూహించుకుని, కొంతవరకు అతను ఆవేశంలో వ్యక్తీకరిస్తుంటే, ఉత్తేజితురాలయి, మనసులో ఏ భావాన్ని చిత్రించమంటుందో చెప్పలేము. కాని అది ఆమెకు సుఖాన్ని, హాయిని ఇచ్చేది. రచన పూర్తికానందుకు ఆమె తహతహలాడిపోయేది. ఆసాయంత్రం— ఎంతవరకు వ్రాశావు?" అని అడిగేది. అమలుడు— "అంత త్వరగాఎలాపూర్తవుతుంది?". అనేవాడు చాయిలత మురిపాడు ఉడయమే మళ్ళీ చిలుకపలుకుతో— "ఇంకా పూర్తి కాలేదా?" అని ప్రశ్నించేది. "కొంచెం ఆలోచించుకోవిన్నా వదినా!" అనేవాడు అమలుడు. ఆమె కోపగించుకుని— "పోనీ, నాకెందుకులే!" అనేది.

సాయంత్రానికి ఆకోపం యిసుమడించి, మాటలు బ్రద్దయే పరిస్థితి వచ్చేటప్పటికి, అమలుడు జేబురుమాలు తీసే నెపంతో, వ్రాతకాగితాలు జేబులోనుంచి కొంచెం పైకి కన్పరచేవాడు! మరుక్షణమే మాగనోము విడిచిపెట్టేది. "పూర్తి చేశావే! నా దగ్గర అబద్ధమా! చూపించవూ?"

"ఇంకా పూర్తి కాలేదు, మిగతాది వ్రాసి, తర్వాత వినిపిస్తాను."

"అలాకాదు, నేను ఇప్పుడే వినాలి!"

అమలుడు 'తక్షణమే వినిపించాలని తహతహ లాడే వాడు. కాని కాసేపు వొరి చేతుల్లోనుంచి మరొకరు కాగితాలు లాక్కోవటానికి ప్రయత్నించనిదే, విన్పించటం యిష్టం లేదు. ఆ తర్వాత పేజీలు సరిచేసి, పెన్సిలుతో వొకటి రెండు చోట్ల దిద్దేవాడు. అంతలో చారులత జలభారవినమ్ర మేఘమాలికవలె ద్విగుణీకృత కుతూహలంతో ఆ వ్రాత ప్రతి మీదికివంగి చూస్తుండేది. ఇలా అమలుడు ఎప్పటి కప్పుడు వ్రాసినంతవరకు విన్పించవలసివచ్చేది. సన్నివేశాన్ని గురించి వివర్శ ప్రతివివర్శలు జరుగుతుండేవి.

ఇంతవరకు ఈ తరుణహృదయాలు ఆకాశ కుసుమ సంగ్రహంలోనే చిక్కుకుని వున్నవి కాని యిప్పుడు కావ్య కుసుమకృషి ప్రారంభమయినందువల్ల మిగతా విషయాలన్నీ విస్మరించారు.

ఒకనాడు సాయంకాలం అమలుడు కాలేజినుంచి వచ్చాడు. అతని జేబు కొంచెం భారంగా ఉన్నట్టుంది. అతను ఇంట్లోకి అడుగు పెడుతుండగానే, చారులత కిటికీలోనుండి

అతని నిండు జేబు కేసి చూసింది. అతడు ప్రతిరోజూ కాలేజీ నుంచి తిన్నగా లోనికి వచ్చేవాడు. కాని ఈవాళ ఆ నిండు జేబుతో బైటి గదిలోనే వున్నాడు. లోపలికివచ్చే చిన్నెలేమీ కన్పించటంలేదు. చారులత బయటిదాకావచ్చి అనేక సారులు గాజులు గలగలమనిపించింది కాని ఎవరూ విన్పించుకున్నట్లు లేదు. చివరకు ఆమె కోపగించుకుని, తన వరండాలోకి వెళ్ళి మన్మథదత్తు రచించిన పుస్తకం తీసుకుని చదవ ప్రయత్నించ సాగింది.

మన్మథదత్తు నవీన రచయిత. అతనిశైలి చాలవరకు అమలుని శైలితో పోలిఉంటుంది. అందువల్ల అమలుడు అతనిని ప్రశంసించటం అలావుంచి, అప్పుడప్పుడు చారులత దగ్గర అతనిరచనలు విశృత పుచ్చారణతో చదివి, హేళన చేసేవాడు. ఆమె అమలుని చేతిలోనుంచి పుస్తకం లాక్కుని దూరంగా విసిరివేసేది. కాని ఆమె యివాళ అమలుని పాదాల చప్పుడు వినగానే ఆ మన్మథదత్తు 'కలకంఠ' కావ్యము మహా శ్రద్ధాసక్తులతో పఠిస్తూవుంది. అమలుడు అక్కడికివచ్చాడు. కాని ఆమె కన్నెత్తి అటు చూడలేదు.

"ఏమిటి ఏదినా చదువుతున్నావు ?"

ఆమె జవాబు చెప్పలేదు. అమలుడు ఆమె వెనుకకు వెళ్ళి నిలబడి, పుస్తకంపేరు చదివి—"బలే! మన్మథుని 'జల గండ'మా!" అన్నాడు.

"అబ్బ! నన్ను వేధించవద్దు. చదువుకోనివ్వు,"

అమలుడు ఆమె వెనుక నిలబడి వ్యంగ్యస్వరంతో చదవనారంభించాడు—"నేను తృణాన్ని; క్షుద్ర తృణాన్ని.

రక్తాంబర రాజవేషధారివయిన అశోకపృథువూ, నే నొక తృణమాత్రుణ్ణి! నాకు పూలంగాని, నీడగాని లేదు. తలయెత్తి ఆకాశం చూడలేను. వసంతకోయిల నన్ను ప్రశ్నయించి 'కుహు, కుహూ' రవంతో ప్రపంచాన్ని మైమరిపింపదు— అయినా నీవు విరియబూచిన నీ ఉన్నత శాఖలతో నన్ను ఉపేక్షచేయవద్దు. నీకు ప్రణమిల్లుతున్నాను. నేను తృణమాత్రుణ్ణని నన్ను హీనంగా యోచించవద్దు" అపోలుడు ఇంత వరకు పుస్తకంలోనిది చదివి, తర్వాత తనతెరపున కొంతకలిపి మళ్ళీ ప్రారంభించాడు. "నేను అరటితొక్కను, నీలో గృహో పరిసీమల విహరించే అసవకాయవు!"

ఆమెకు కుతూహలంతో రోషం రాలేదు. పక్కన నవ్వింది పుస్తకం దూరంగా విసరేసి "నీవు పట్టి మప్పగాతివి. యితరుల రచనలంటే కళ్ళల్లో నిప్పులు పోసుకుంటావు!" అంది.

"కాని నీ బొదార్యానికి చెప్పుకోవాలి. తృణమాత్రం లభించినా చాలు, నీవు జీర్ణం చేసుకోవాలను కుంటున్నావు!"

"సరేగాని మహాశయా, ఆ జేబులో దేమిటో ముందు బయటికి తీయండి."

"ఏమిటో నీవే చెప్పు?"

అతను చాలసేపు చారులతను వేధించి, జేబులోనుంచి సుప్రసిద్ధ మాసపత్రిక 'సరోరుహము' బయటికి తీశాడు. అమలునిరచన 'నా వ్రాతప్రతి!' ఆ మాసపత్రికలో ప్రచురించి వుంటారని ఆమె వూహించింది.

రచన చూసి ఆమె యేమీ మాట్లాడలేదు. పడిన చాల ఆనందిస్తుందని అమలు ఆశించాడు కాని ఆ చిన్నెలేమీ గోచరించలేదు. "పదినా, యీ పత్రికలో మీ యిద్దరి రచనలకు తావు యివ్వను. అర్థమయిందా ?"

అమలుడు చెప్పినదానిలో కొంచెం అత్యుక్తిలేక పోలేదు. వాస్తవానికి, మూర్కెట్టులో చెలామణి అయ్యే రచనలు దొరికితే, ప్రచురించకపోవటమనేది జరిగేదు. కాని అతను వివరించటం మానలేదు. "సంపాదకుడు చాల గట్టివాడమ్మీ. వందరచనలుపంపితే, ఒకటికూడా నచ్చుతుందో లేదో!" అందుకు చారులత సంతోషించటానికి ప్రయత్నించింది కాని ఆమెకు సాధ్యంకాలేదు. తన మనసులోయెందుకు నొచ్చుకున్నదీ గ్రహించాలనుకుంది కాని తగిన హేతువేదీ కన్పించలేదు.

అసలు ఆ రచన అమలుడు, చారులత వారిద్దరిసొత్తు! అమలుడు రచయిత, ఆమె పాఠకురాలు! ఇలా గోవ్యంగా వుంటమే ఆమెకు అనందం. ఆ రచనలు అంబగారూ చదవటం, చాలమంది ప్రశంసించటమంటే, ఎందుకు యింతగా తాను దుఃఖపడుతున్నదీ ఆమెకు తిన్నగా బోధపడలేదు. కాని ఒకే ఒక పాఠకురాలితో రచయితకు దొరకనివాటిని పొందగలిగేదు. అతను తన రచనలు పత్రికలకుపంపి, ప్రశంసలుకూడా అందుకున్నాడు.

మధ్యమధ్య భక్తుల ఉత్తరాలుకూడా వస్తున్నవి. అతను వాటిని వదినకు చూపేవాడు. అందుకు చారులతకు ఆనందమూ కలిగేది, దుఃఖమూకలిగేది! ఇప్పుడు అమలుని రచనావ్యాసంగానికి, ఆమె ప్రోత్సాహము, ప్రోద్బలముతో పూర్వంమాదిరి

అవసరంలేకుండాపోయింది. అతనికి అప్పుడప్పుడు పూర్వపరిచయంలేని యువకులవద్దనుంచి ఉత్తరాలుకూడా వస్తున్నాయి. అనుకుని అతనిని పరిచయంచేసుకోడానికి. కాని మనసుకు హాయిగావుండేది కాదు! ఆకస్మికంగా, బంధించిన్నన్నీ నారిద్దరికమింటే కవితాలు తెలుసుకుని, దేశంలోని పాఠకగణము కారిపవృత్తిమధ్యకు రావటమేమిటి!

భూపతిబాబు ఒకనాడు తీరికగావుండి, మాటల సందర్భంలో– "మన అనులుడు చక్కగా వ్రాస్తాడని నాకు ఇన్నాళ్ళనుంచి తెలియనే తెలియదు!" అన్నాడు.

భూపతిబాబు ప్రశంసించినందుకు ఆమెకు సంతోషంగావుంది. అనులుకు, భూపతిబాబు ఆశ్రితుల్లో వ్యాకరు! కాని అనులుకీ, నిగర్వావాకీ భేదమున్నదని భర్తగహించినందుకు ఆమె ఎంతో అభినందించింది. "నేను అనులున్ని ఇంకస్నేహంతో, ఆదరంతో దేవుకి చూస్తున్నాననో మీరనుకూ ఈనాటికి ప్రగాఢంచగలిగారు. కాని నాకు ఎప్పుడో అతని నిలువ తెలుసు! అతడు తృణీకరించవలసినవ్యక్తికాదు!" అని ఆమె ఆంతర్యం!

"మీరు అతని రచనలు చదివారా?"

"ఆఁ లేదు. సరిగా చదవలేదు. ఏనా ఇవన్నీ చదవటానికి నాకు తీరుబాటయేదీ? కాని మన నిశికాంతుడు చదివి, బాగా మెచ్చుకున్నాడు. అతనికి సాహిత్యంలోనుంచి ప్రవేశంవుంది."

భూపతి మనసులో అనులునిగురించి ఆదరభావం ఏర్పడాలని ఆమె హృదయపూర్వకంగా వాంఛిస్తూవుంది.

ఉమాపతి పత్రిక చందాదారులకు ప్రతిసంవత్సరమూ నడుమనడుమ ప్రత్యేకకానుకలు సమర్పిస్తూ ఖండాలకి భూపతి శాబుకు నచ్చజెపుతున్నాడు. కాని భూపతిశాబుకు అందువల్ల నష్టానికిబదులు, లాభం ఎలావస్తుందో అంతుబట్టటంలేదు.

చారులత ఒకసారి గదిలోకివచ్చి, ఉమాపతినిచూసి వెళ్ళిపోయింది. కొంచెంసేపు అటూ యిటూ తిరిగి మళ్ళీ గదిలో అడుగుపెట్టింది. ఇద్దరూ యేదో ఎకౌంట్సును గురించి చర్చిస్తున్నారు. ఉమాపతి ఆమె వేగిరపాటుచూసి, యేదో సాకుచెప్పి బయటికి వెళ్ళిపోయాడు. భూపతి ఎకౌంట్సుతో తల బద్దలుచేసుకుంటున్నాడు.

ఆమె లోపలికివచ్చి "ఇంకా మీపని తెమిలినట్లులేదే! రాత్రింబవళ్ళూ ఆ పత్రిక పెట్టుకుని ఎలా బాధ్దుపుచ్చుతారో అని ఆలోచిస్తుంటాను!" అంది.

భూపతి ఫైల్సుపక్కకునెట్టి, మందహాసంచేశాడు, "నిజానికి, చారులత విషయం శ్రధ్ధతీసుకోటానికి తీరుబాటే లేకుండా వుంది; ఇది చాలఘోరం! పాపం ఎలా బాధ్దుపోతుందో!" అనుకున్నాడు మనసులో.

భూపతి స్నేహపూరిత స్వరంతో – "ఇవాళనుంచీ నీకు ఆటవిడుపులాపుండకే మాష్టరుగారు యెటో వుడాయించారు. మీ నూకులు నియమాలన్నీ విడ్డూరంగా వున్నవి. శిష్యు

రాలు పలకా పుస్తకం చేతబట్టుకుని సిద్ధంగా వుంది, కాని వంతులుగారు పత్తాలేరు. అమలు ఇప్పుడు వేళకు వచ్చి పాఠాలు చెప్పటం లేదా?" అన్నాడు.

"నా చదువుసంధ్యలో, అతని సమయం వ్యర్థం చెయ్యటం న్యాయమా! మీరు అమలుని యేదో మామూలు ట్యూషనుకు అనుకున్నారా?"

అతను చూపు సడలకుండా పట్టుకుని దగ్గరకుతీస్తూ – "నేను మామూలు ట్యూషనుగా యేమిటి! నేనుగనుక లేకపోతే వది నకు పాఠాలు చెప్పటమయితే–"అన్నాడు.

"ఆహా! చెప్పవలసిన దేముంది! భర్త అయితేనే, ఇంత సొంపుగా ఉంది. ఇకను:" ....

భూపతి కొంచెం బాధపడ్డాడు. "సరే, నేనే రేపటి నుంచి చెపుతాను. యేం చదువుతున్నావో చూద్దాము పుస్తకాలు పట్టుకురా!"

"చాల్లెండి, మీరు చెప్పినట్టే వుంది! కాసేపు ఆ ఎకౌంట్సు దూరంగా పెట్టి, నా మాట ఒకటి ఆలకిస్తారూ?"

"తప్పకుండా! ఇప్పుడు నా మనస్సును నీ ఇష్టమొచ్చిన వేపు మళ్ళించవచ్చు!"

"మంచిది, ఇదిగో ఈ రచన చదవండి. గొప్పగా వ్రాశాడు. ఈ రచన చదివి, నవగోపాలబాబు అమలుని రస్కిన్‌తో పోల్చాడని సంపాదకులు వ్రాశారు."

భూపతి సంశోచిస్తూ పత్రిక తీసుకుని చూశాడు – ఆ లేఖపేరు 'ఆషాఢ చంద్రుడు'

భూపతిబాబు క్రితం రెండుమూడు రోజుల్లో ప్రభుత్వ బడ్జెట్టు ప్రవేశపెట్టడానికి అంకెలతో యుద్ధం చేస్తున్నాడు. ఆ అంకెలు మొక్కవోని పాదాలవున్న కీటకాలవలె దిక్కు మాలినట్టు ఆ మస్తిష్కకందరాల్లో తిరుగుతూన్నవి. అలాంటిస్థితిలో మాతృ భాషలో వ్రాసిన 'ఆషాఢచంద్రుడు' మొదటినుంచి చివర దాకా చదవటానికి మనస్కరించలేదు. రచనబాగా చిన్నది కాదు.

"ఆషాఢమాస చంద్రుడా! నీవు రాత్రిళ్ళు మేఘాల్లో దోబూచులాడుతావు దేనికి? స్వర్గలోకంనుంచి యేమైనా దొంగిలించి పట్టుబడ్డావా? లేక నీ కళంకం కప్పిపుచ్చుకోటానికి యెక్కడా తావులేకపోగా లేదా? ఫాల్గుణమాసపు ఆకాశాన మబ్బుపొడ కానరానప్పుడు, ప్రపంచం నగ్నమైన నిర్లజ్జని మాదిరి నిర్మలాకాశంలో నీరూపం ప్రదర్శించుకున్నావు. దశదిశలా వ్యాపించిన నీ ఆచిరునవ్వే నేడు శిశువ్వప్నం మాదిరి, ప్రియురాలి స్మృతిలా, సుకేశ్వరికళాచేవి కుంతలాల్లోని ముత్యాలహారం మాదిరి—" రచన ఇలా సాగిపోయింది.

భూపతి తల గోక్కుంటూ "చక్కగా వ్రాశాడు కాని నాకు యిస్తావు దేనికి? ఈ కవిత్వ విషయాలు నాకు అర్థంకానా" అన్నాడు.

ఆమె చిన్నబుచ్చుకుని భర్త చేతిలోనుంచి పత్రిక లాక్కుని "అయితే, మీకు అర్థమయే దేమిటి?" అంది.

"నేను యిహలోక జీవిని. మహా అయితే మానవుణ్ణి అర్థం చేసుకోగలను."

"సాహిత్యంలో మానవునిగురించి వ్రాయరా!"

"కల్పన జాస్తి! అదికాక, మానవుడు కళ్ళముందు కన్పిస్తూంటే, అతన్ని కాల్పనిక జగత్తులో అన్వేషించినందు వల్ల ప్రయోజనమేమిటి?" అని భూపతిబాబు ఆమె చుబుకం పట్టుకుని చెప్పసాగాడు. "నిన్ను అర్థం చేసుకోటానికి 'మేఘ నాధనధ' 'చండీదాసు' చదవాలసిన పనేముంది?"

భూపతిబాబు తనకు కావ్యాలు అర్థం కానందుకు అభిమానపడేవాడు! కాని చదవకుండానే అమలు రచనలంటే సుహాశ్రద్ధ! చెప్పనలసింది యేమీ లేనప్పటికీ, కల్పించి ఇన్ని విషయాలు ఎలా వ్రాస్తారు? యిది నావల్ల మాత్రంకాదు. అమలువిలో యింత శక్తిసామర్థ్యాలున్నవని యెవరికి తెలుసు అని భూపతిబాబు అబ్బురపోయేవాడు.

భూపతిబాబు తాను రసజ్ఞుణ్ణి అంగీకరించేవాడుకాదు. కాని సాహితీ ప్రియుడని మాత్రం చెప్పవచ్చు. యెవరైనా రచయితలు వచ్చి తన సహాయాన్ని అర్థిస్తే పుస్తక ప్రచురణకు వుదారంగా ఇచ్చి పంపేవాడు. 'యీ కృతి నా పేర అంకితం ఇవ్వవద్దు' అని చెప్పటం మరచేవాడు కాదు. వార పత్రికలు, మాసపత్రికలు, చిన్నవి, పెద్దవి, మంచివి, చెడ్డవి అన్ని పుస్తకాలు కొనేవాడు. ఆ ప్రస్తావన వచ్చినప్పుడు "నేనేమో చదవను, ఆ మీదట కొనకుండా పాపం మూట కట్టుకుంటే, దానికి ప్రాయశ్చిత్తంకూడా లేదు" అంటుండేవాడు. చదవక పోబట్టే, అతనికి చెడు పుస్తకాలన్నా ద్వేషం లేదు. అతని లైబ్రరీలో మాతృభాషలో ఇన్ని గ్రంథాలు వుండటానికి ముఖ్య కారణం ఇదే.

అనులుడు భూపతికి ఇంగ్లీషు పుస్తకాలు చూడటంలో చేదోడుగా వుండేవాడు. అతను యేదో వ్రాస్తపతి అర్ధంకాక ఒక బండిలో చేతపట్టుకు వచ్చాడు. భూపతి మందహాసంచేస్తూ "అమల్, నీవు 'అసాధ చంద్రుడి'మీదో, ద్రౌపదంలో ముగ్గిన కాళవృక్షం మీదో, నీ యిష్టమొచ్చినట్టు వ్రాసుకో! నా కేమీ అభ్యంతరం లేదు. నేను ఒకరిస్వేచ్ఛను అడ్డురాను. కాని నా స్వేచ్ఛకు ఆటంకం కలిగించట మేమిటి? మీ వదిన నీ రచనలు చదివేదాకా, నా ఊపిరి తీస్తూవుంది. యిదేం న్యాయమంటా" అన్నాడు.

అనులుడు నవ్వి—"ఇదేమిటి వదినా, నా రచనలవల్ల అన్నాయికి నీ మూలాన అన్యాయం జరుగుతుందనుకుంటే, అసలు కలం పట్టుకునేవాణ్ణేకాదు!" అన్నాడు.

సాహిత్య రసాస్వాదనకు విముఖుడైన భూపతివద్ద కరుణా రసపూరితమైన తన రచనలకు నిరాదరం జరిగినందుకు, అతనికి చాలమీద కోపం వచ్చింది. ఆమె వెంటనే ఇది గ్రహించి బాధపడింది. విషయం మార్చాలనే ఉద్దేశంతో—"మీరు తమ్ముడి పెళ్ళి ఎందుకు చేయరూ, అప్పుడు మీకు ఈ రచన బెడదతప్పిపోతుంది" అంది.

"నేటి యువకులు మనలాంటి మూర్ఖులుకారు. వారి కవిత్వమంతా రచనలతోనే సరి, పనిపాటల్లో మంచియోగ్యులు! మరిదిని నీవు మాత్రం పెళ్ళికి ఏమి వొప్పించగలిగావు?"

చాలు పెళ్ళినాక, భూపతి—"అమల్, నాకు ఈ పత్రిక గొడవతో కాలంసరిపోతూంది, పాపం చారు చాల యేకాకిగా వుంటూంది. చేతిలో ఏమీ పనిలేక నడుమ నడుమ నా గది

లో వచ్చి తొంగిచూసిపోతుంది. నీవు చాకు దృష్టిని చదువు సంధ్యలకేసి మలిపితే, బాగుంటుంది. అప్పుడప్పుడు ఇంగ్లీషు కావ్యాలు అనువాదంచేసి, విన్పిస్తుంటే, పొద్దూపోతుంది, ప్రయోజనమూ వుంటుంది. చాకుకు సాహిత్యమంటే అభిరుచి ఉంది". అని చెప్పాను అతనితో.

"ఆమాట నిజమే! పదిన కొన్నాళ్ళు శ్రద్ధగా చదివితే చక్కగా వ్రాయగలదని నా నమ్మకం."

భూపతి నవ్వి—"నేను అంతగా అనుకోవటం లేదు. కాని నాకంటె ఆమె సాహిత్య విమర్శ చక్కగా చేయగలదని గట్టిగా చెప్పగలను". అన్నాడు.

"ఆమెలో చక్కని కల్పనాశక్తి వుంది. సాధారణంగా స్త్రీలలో కల్పనాశక్తి చాలా అరుదు!"

"పురుషుల్లోనూ అరుదని చెప్పటానికి నేనే తార్కాణం! సరే, నీవు మీ పదినను ఎొకవ్యక్తిని చేసుకగలిగితే, నీకు మంచి బహుమతి యిస్తాను!"

"అదేమిటో చెప్పు అన్నాయి?"

"మీ పదినకు తోడు మరదలిని వెదకి పట్టుకువస్తాను."

అమాయుడు నవ్వి – "అయితే ఆమెనుకూడా ఎొక వ్యక్తిని నే మూలసివస్తుంది. ఇక నా జీవితమంతా యిందుకే సరి పోతుంది!" అన్నాడు.

సోదరులిద్దరూ ఆధునికులు కావటంవల్ల, వారి సంభాషణలో సంకోచానికి తావులేకపోయింది.

4

అమలుడు పాఠక సమాజంలో వేళ్ళ ప్రతిష్ఠలు పొంది, పూర్వంకంటె ఇప్పుడు తలయెత్తుకుని తిరిగేస్థితికి వచ్చాడు. పూర్వం అతను స్టూడెంటు మాదిరివుండేవాడు. కాని ప్రస్తుతం సమాజంలో ఒక గణ్యతకు వచ్చినవ్యక్తి మాదిరి గోచరిస్తున్నాడు. కదాచిత్తుగా సాహిత్య సభల్లో లేఖలు చదువుతున్నాడు, సంపాదకులు, సంపాదకుల దూతలు అతనివద్దనచ్చి, సాదరంగా ఆహ్వానించి, తేనీరుతో, విందులతో సత్కారాలు చేస్తున్నారు. ప్రజలు అతన్ని అనేక కమిటీలలో సభ్యుడిగా వుండమనీ, సభలకు అధ్యక్షతవహించమనీ బలవంతం చేస్తున్నారు. ఇంట్లోని దాసదాసీలు, ఆత్మీయులు ఇత్యాదుల దృష్టిలో అతనికి ఆదరం పెరిగింది. కాని మందాకిని యింతవరకూ అతనికేమీ ప్రత్యేకతయివ్వలేదు. అమలుడు, చారులత-వీళ్ళిద్దరి హాస్యాలాపాలు, విమర్శలు కుర్రచేష్టలుగా యెంచి వుపేక్షదృష్టితో చూసేది; ఇంట్లో తనపనులేమిటో చూసుకునేది. వళ్ళిద్దరికంటె తను గొప్ప అనీ, కుటుంబానికి తన అవసరం యెంతగానో వుందనీ భావించేది. అమలుడు సమిలే ఆకుబీడీలకు మిత్తి వుండేదికాదు. అందరికీకావలసిన తాంబూలాలు చూసేబాధ్యత మందాకినిది! అందువల్ల తాంబూలానికి అయ్యే దుర్వ్యయానికి ఆమె చిరచిర లాడేది! అమలుడు, చారులత ఇద్దరూ కుట్ర పన్ని, తాంబూలాలన్నీ కాజేసేవారు. రాను రాను వారికి

ఇదొక మనోవినోదంగా తయారయింది. కాని ఈ వినోదప్రియులు పరియాచకం మండాకినికి బొత్తిగా గిట్టేదికాదు!

అసలు వాస్తవమేమిటంటే, ఆశీర్వాదులు ఒక్కొక్కరు ప్రసన్నదృష్టితో చూడలేక! అమలుని కోసం తాను శ్రమపడటం, మండాకినికి అవమానంగా యెంచేది. చారు అమలుణ్ణి వెనకేసుకు వచ్చేది. అందువల్ల ఆమె చెడివి నిప్పి యేమీ అనలేకపోయేది. కాని లతన్ని వుపేక్షించటానికి యెప్పుడూ ప్రయత్నిస్తుండేది. అవకాశం దొరకగానే చాటుగా దాస దాసీలవద్ద అతనిని నిందించటం మరిచేదికాదు. వాళ్ళుకూడా ఆమెమాటలకు వంత పలికేవాళ్ళు.

కాని అమలుని పేరు ప్రతిష్ఠలువిని, మండాకిని క్రుళ్ళిపడింది. అతను పూర్వపు వ్యక్తికాదు. ఇప్పుడు అతనిలోని సంకోచపూరితమైన వినయము అదృశ్యమయింది. యితరులను తృణీకరించే అధికారంకూడా అతనికి చేజిక్కినట్టుంది. ప్రపంచంలో పేరు ప్రతిష్ఠలు సంపాదించి నిస్సంకోచంగా యెవరైతే తనను వ్యక్తీకరించుకోగలరో, యెవరైతే ఒక నిర్ణీతమైన అధికారాన్ని పొందుతారో అటువంటి సమర్థులు సహజంగానే స్త్రీల దృష్టిని ఆకర్షించగలరు! అందరూ అమలుణ్ణి శ్రద్ధాసక్తులతో చూడటం గమనించి తానూ అమలుని బొమ్మత్వంనుంచ కన్నెత్తిచూసింది. అతని లేమోమువీూద విరాజిల్లే గర్వోజ్జ్వలమైన నూతనదీప్తి ఆమె నేత్రాల్లో ఒకవిధమైన మోహాన్ని సృష్టించింది. అప్పటినుంచీ ఆమె అతన్ని నూతన దృష్టి చూడసాగింది.

ఇప్పుడు తాంబూలాలు దొంగిలించ నక్కరలేకుండా పోయింది. అతనికి వేరు ప్రఖ్యాతులు రావటంవల్ల వాళ్ళిద్దరి వినోద ప్రియత్వానికి అంతరాయం కలగటం చారులతకు తీరని నష్టమే! ఇప్పుడు అడగకుండానే అతనివద్దకు ఆసులు వక్కలు వస్తున్నవి. జేనుక్ తయుగులేదు. అదీగాక వారిద్దరి సుసంఘటిత దళానికి 'మందాకినిని నేర్పుగా దూరంగావుంచే' ఆనందానికి కూడా విఘ్నంకలిగే పరిస్థితి యేర్పడింది. ఇకను ఆమెను దూరంగా వుంచటం కష్టమయింది. అమలుడు ఒక్క చారునే స్నేహితురాలుగా, విజ్ఞురాలిగా యెంచటం మందాకినికి కంటగింపుగా వుంది. పూర్వం తనను వుపేక్షించినందుకు, యిప్పుడు ప్రతిక్రియ చేయాలనుపుంది. తత్ఫలితంగా అమలు, చారు ఒకచోట చేరగానే మందాకిని ప్రతిబింబం పడి, 'ప్రళయానం' తలుపుకు దబ్బేది! ఆకస్మికంగా మందాకినిలో వచ్చిన ఈ మార్పువల్ల వారి హాస్యాలాపనకు అవకాశం లభించటమే దుర్లభమయింది.

మందాకిని ఇలా పిలవనిపేరంటానికి వచ్చిపోవటం, చారుకు ఎంత అయిష్టంగాఉందో, అమలునికి అంత అయిష్టత లేనట్టుంది! విముఖురాలైన వొక స్త్రీ మనస్సు, క్రమంగా తనకేసే మొగ్గు చూపటం గ్రహించి, అతను లోలోపల ఒక విధమైన ఆనందం పొందుతున్నాడు. కాని చారు ఆమెను అంతదూరాన చూడటానికే, తీవ్రమృదుస్వరంతో—"అదిగో, వస్తూంది!" అన్నది. "వచ్చిందీ వేధించటానికి!" అని మాట కలిపేవాడు అమలుడు. ప్రపంచంలో అందరిపట్ల విరక్తి వెలిబుచ్చటమే, యించుమించు వారికి అలవాటైపోయింది; అతను

ఒక్కమాటుగా ఈ అలవాటు ఎలా మానగలడు! తీరా మందాకిని దగ్గరకు రాగానే, తెచ్చిపెట్టుకున్న సౌజన్యంతో —"విశేషాలేమిటి. ఈవాళ ఎవరూ ఆకు బీడీలు కాజేసినట్టు లేదే!" అనేవాడు! మందాకిని—"అడిగే అడగకముందే వస్తుంటే, కాజేయవలసిన వని ఏముందిక?" అని జవాబిచ్చేది. "అయినా, కాజేయటంలో ఉండేఆనందం, అడిగితీసుకోటంలో ఎందుకుంటుంది?" అనేవాడు. "మీరు ఏదో చదువుతూ, మధ్యలో అపారేసి నేనూ వింటాను". అనేది మందాకిని!

అంతకుపూర్వం మందాకినికి అతని రచనలు వినాలని ఆసక్తి ఎన్నడూ కలగలేదు. కాని కాలం బలీయమైనది!

అరసికులాలు మందాకినివద్ద అమలుడు ఏదైనా చదవటం చారులతకు ఇష్టంలేదు. మందాకినికూడా తన రచనలు వినాలని అమలుని కోరిక! "అమలుడు 'కమలాకాంతుని ఆఫీసు'మీద నవలొకటి వ్రాశాడు అది నీకేం తెలుస్తుంది?" అంది చారు.

"నేను మూర్ఖురాలినే కావచ్చు— ఐతే మాత్రం జ్ఞాత్తిగా తెలియిపడంటావా?" అంది మందాకిని.

అప్పుడు అమలునికి మరోవిషయం తలపుకు వచ్చింది. ఒకనాడు చారులత, మందాకిని ఇద్దరూ వేకాడుతున్నారు. అమలుడు తన రచన చేతపట్టుకుని, చారుకు వినిపించాలని తహతహ లాడుతూ అక్కడికి వచ్చాడు. ఎంతకూ ఆట ముగియనందుకు అతను లోలోపల విసుక్కుంటున్నాడు. అతను చివరకు—"అయితే మీరు ఆడుకోండి వదినా, నేను అఖిలబాబు వద్దకువెళ్ళి విన్పిస్తాను." అన్నాడు. చారు అతని

వృత్తరీయం పట్టుకుని—"ఎక్కడికి వెళుతావు, కొంచెం కూర్చోరాదూ!" అని, త్వరగా తనే ఓడిపోయి, ఆట ముగించింది. చారు సౌజన్యం వెలిబుచ్చుతూ—"నీవుకూడా వినరాదు పదినా!" అంది. "కాదమ్మా, నాకు నిద్రముంచుకొస్తోంది. వింటేమాత్రం నాకేం తెలుస్తుంది చట్టుబండలు?" అని, మందాకిని అంత త్వరగా పేకాట ఎత్తివేసినందుకు కోపగించుకుని, లేచి వెళ్ళిపోయింది.

ఇవాళ ఆ మందాకినే 'కమలాకాంతుని' సమీక్ష వినటానికి ఉవ్విళ్ళూరుతూంది! "నీవు వింటానంటే, నాకు మహా సంతోషం!" అన్నాడు అమలుడు మందాకినితో! అమలుడు పేజీలు సర్దుకుని చదవటానికి ఉపక్రమించబోయాడు. అంతలో చారు— "మరిదీ, గ్రంథాలయంనుంచి పాత మాసపత్రికలు తెచ్చియిస్తానన్నావుగదూ!" అంది.

"ఇవాళకాదులే!"

"ఇవాళే తెస్తానన్నావు. మరిచిపోయినట్టుంది!"

"ఎందుకు మరిచిపోతాను? నువేకదా చేప్పు—"

చారు మధ్యలోనే అందుకుని— "సరే, లేకపోతే మానె! మీరు చదువుకోండి. నేను ఎవరినైనా గ్రంథాలయానికి పంపుతాను" అని, లేచివెళ్ళింది.

అమలుడు ఏదో బెడదతప్పదనుకున్నాడు. మందాకిని విషయం గ్రహించి, చారువట్ల ఆమెమనస్సు విషాక్తమయింది. చారు వెళ్ళిపోయినాక, అక్కడవుండాలా, వెళ్ళాలా అని అమలుడు సందిగ్ధావస్థలోపడ్డాడు. అంతలో మందాకిని ముసిముసి నవ్వులునవ్వుతూ— "వెళ్ళి. పదిన అలకతీర్చుబాబూ! ఆమెకు

కోపంవచ్చింది. నీ రచనలు విసిపించి, వృథాగా చేసికిచిక్కల్లో పడతావన్నా!" అంది.

ఇకపై అక్కడనుంచి లేవటం, అతనికి చాలా కష్టమైంది. చాయమీరిన గొంతెం వినుక్కుని– "నాకేమించిక్కు!" అని, చదవనారంభించాడు ముందాకిని రెండుచేతులతో ఆ వ్రాత ప్రతినిమూసి– "వద్దుబాబూ, వద్దు!" అంటూ, పొర్లివచ్చే కన్నీరు అపుకుని వెళ్ళిపోయింది.

5

చాలా బంధువులయింటికి విందుకువెళ్ళింది. ముందాకిని గదిలో కూర్చుని, జడ అల్లుకుంటూవుంది. అంతలో 'వదినా!' అని పిలుస్తూ, అమలుడు లోనికివచ్చాడు. చాలా విందుకు వెళ్ళటం అమలుకు తెలుసని ఆమెకు గట్టినమ్మకం! ఆమెవద్దా– "రా బాబూ. నీవు వచ్చింది ఒకరికోసమైతే, మరొకరు తటస్థ పడ్డారు! నీ అదృష్టమే లాలావుంది!" అంది.

"గాడిదకు, కుడివేపువచ్చిన, ఎడమవేపువచ్చిన అని భేదమేముంటుంది? రెండూ దానిదృష్టికి సమానమే!" అని, అక్కడకూర్చుని– "మీ వూరునుగురించి చెప్పరాదూ, నాకు వినాలనివుంది!" అన్నాడు గొంతెంతెగి.

అమలుడు కథావస్తువుకోసం అన్నివిషయాలూ శ్రద్ధగా ఆలకించేవాడు. అందువల్ల ముందాకినిని ఇప్పుడు ఉపేక్షించటం లేదు. ముందాకిని మన స్తత్వము, ఆమెజీవితం అతనికి శ్రద్ధాస్పద మైనవి. ఆమె ఎక్కడపుట్టింది, ఎక్కడ పెరిగింది, ఎప్పుడు వివాహమయింది ఇత్యాది విషయాలన్నీ అతను గుచ్చిగుచ్చి

అడిగి తెలుసుకున్నాడు. ఆమె జీవనవృత్తాంతాన్ని గురించి ఇంత కుతూహలం ఎందుకో అతనుచెప్పలేమ; మంచాకినికూడా మైమరచి ఆనందంతో స్వవిషయాలు చెప్పుకుపోతూవుంది. మధ్యమధ్య "నేనేం వాగుతున్నానో, నా కేతెలీయదు" అనేది కాని మానలేదు చెప్పటం! అపులుడుకూడా ఆమెను ప్రోత్స హిస్తూ – "కాదు, నాకు వినముచ్చటగావుంది చెప్పు!" అనేవాడు.

మంచాకిని తండ్రినద్ద వొకగుమాస్తా ఉన్నాడు. అతను తన రెండో భార్యతో కీచులాడి, నిరశనవ్రతం ప్రారంభించే వాడు. చివరకు ఆకలిబాధకు తాళలేక, యెలా వాళ్ళ ఇంటికి చాటుగా వచ్చిందీ, ఆతని భార్య అకస్మాత్తుగా వచ్చి యెలా అతన్ని పట్టుకున్నదీ వర్ణిస్తూవుంది. అపులుడు యేకాగ్ర చిత్తంతో వింటూ, కౌతుకంతో నవ్వుకుంటున్నాడు. అంతలో చారువచ్చింది. కథాక్రమానికి భంగం కలిగింది. తన రాకవల్ల ర క్తికట్టిన సభ, తేలిపోయిందని చారుకు స్పష్టంగా బోధపడింది.

"పదినా, చాలా త్వరగా వచ్చావే!"

"ఊఁ, త్వరగానే వచ్చాను" అంటూ చారు వెళ్ళ బోయింది. "నీవు వచ్చేటప్పటికి యేవేళ అవుతుందోనను కున్నాను రతీంచావు! మన్మథదత్తు 'సంధ్యావిహంగం' నీకు వినిపిద్దామని తొనుక్కువచ్చాను." అని చెప్పాడు అపులుడు.

"ఇప్పుడు కాదులే, నాకు వనిపుంది!

"పనివుంటే నన్ను పురమాయించు!"

అపులుడు ఇవాళపు స్తకం తెస్తాడని చారుకు తెలుసు. అతని మనసులో యీర్ష్యాగ్నిని రేకెత్తించటానికి ఆమె వొక

పథకం సిద్ధంచేసుకుంది – మన్మథదత్తుని బాగా ఆకాశానికి యెత్తితే, అమలుడు వెక్కిరింపుగా చదివి, మన్మథ దత్తుని హేళన చేస్తాడు! చారు ఇవన్నీ వూహించుకుని, ఆహ్వాన కర్తలు యెంత బలవంతం చేసినా వొంట్లో బాగాలేదని సాకు చెప్పి, పడుతూ లేస్తూ త్వరగా ఇంటికి వచ్చింది. కాని మిగలా వచ్చినాక, అక్కడే హాయిగా గడిచిపోయేది, రావటం అన్యాయమనుకుంది. మందాకిని లేకి మనిషి! గదిలో వొంట రిగా కూర్చుని, అమలునితో ఆ పకపకలేమిటి? నలుగురూ చూస్తే, యేమనుకుంటారు? కాని ఈ విషయాన్ని పురస్కరించుకుని ఆమెను మందలించేది యెలా? ఆమెకూడా తనను అలానే తప్పపడితే? కాని ఆమె విషయం, తన విషయం వొకటి యెలా అవుతుంది? తాను అమలునితో సాహిత్య చర్చ చేస్తుంది. అతన్ని ప్రోత్సహిస్తుంది! కాని మందాకినికి అలాంటి ఉద్దేశమే ఉంటానికి వీల్లేదు. 'మందాకిని నిస్సందేహంగా ఈ సరళ హృదయుణ్ణి వశంచెసుకోటానికి వలవన్నుతూ ఉంది. ఈ భయంకర విపత్తునుంచి అమలుని రక్షించటం తన విధి! కాని అతనికి యీమాయావిని ఆంతర్యం విప్పిచెప్పేది యెలా? విప్పిచెప్పినందువల్ల లోభం అగ్నికన్యగురించే మో! పాపంఅన్నాయి, రాతింబవళ్లు వ్రతికనుగురించి సతమతమవు తున్నాడు. మందాకిని యేమో ఇంట్లో మూలన కూర్చుని అమలుని ఆకర్షించడానికి యెత్తులు వేస్తూవుంది! అన్నాయి నిశ్చింతగా ఉన్నాడు. మందాకిని మీద అగాధమైన నమ్మిక ఆయనకి. ఇదంతా కళ్ళారాచూస్తూ, తాను నిమిత్తంగా యెలా వుంటుంది? యిది చాల ఘోరం! కాని అమలుడు యిదివరకు

యిటువంటి వ్యక్తిగాడు. కాస్త వ్రాయటం మొదలుపెట్టి అతని పేరు నలుగురికి తెలియగానే యీ అనర్థం దాపరించింది! అమలుడు వ్రాయటానికి మూలకారణం తానేగా! మరి తాను అతన్ని ఏ దుర్ముహూర్తాన ప్రోత్సహించిందో! ఇంతా తనకు అతనిమీద అధికారం యేముంది? అతను యివ్వగలు పది మంది అదరసక్కారాలు రుచిమాసిన తర్వాత, ఒకరు తగ్గినందువల్ల మునిగిపోయేదేమీ వుండదు.

అమలుడు తన గుప్పిట్లోనుంచి బయటపడి, చదివుంది చేతుల్లోవడి, పెద్ద ప్రపంచంలో చిక్కుపున్నాడని చాలా గ్రహించింది. యివ్వగలు తనకు సమానమైన స్థానం యివ్వటంలేదు. ఎవ్వాళ తనను మించిపోయాడు. అతను రచయిత; తాను పాఠకురాలు; దీనికి ప్రతిక్రియ చేసితీరాలి! యిలా ఆలోచిస్తూ ఆమె హృదయం ఉన్మత్తస్వరంతో "అమలుడు అదృశ్యకుడు, మందాకిని చూడాలని; అన్నాయి దురదృష్టవంతుడు" అని పలికినట్లుంది.

6

ఆది ఆషాఢమాసం. ఆకాశంలో తొలకరి మేఘాలు తావుకు కమ్ముకొస్తున్నవి. పగలే గదిలో చీకట్లు అలుముకోటం వల్ల చారు కిటికీకింద్ద తిలవమకు కూర్చుని యేదో వ్రాసుకుంటూ వుంది. అమలు పిల్లి అడుగులు వేసుకుంటూ ఎవ్వాడు వచ్చి నిలబడ్డాడో ఆమెకు తెలియదు. మేఘాల స్నిగ్ధకాంతిలో చారు వ్రాస్తూవుంటే అతను చదువుకు పోతున్నాడు. ఆమె

యెవట అమలుని రచనలు ఒకటి రెండు పడివున్నవి. అవే ఆమెకు ఆదర్శం!

"వ్రాయటం నా వల్ల కానివని అనేదానివే!" అకస్మాత్తుగా అమలుని కంఠస్వరం విని చారు త్రుళ్ళిపడింది. చప్పున వ్రాసేకాగితాలు దాచి "ఘోరం, అన్యాయం" అంది.

"ఇందులో అన్యాయం యేముంది?"

"చాటుగా దేనికి చదవాలి?"

"ప్రకాశ్యంగా వీలులేక!"

చారు తాను వ్రాసింది చింపి వేయబోయింది కాని అతను ఆ కాగితాలు ఆమె చేతిలోనుంచి లాక్కున్నాడు.

"నీవు యిది చదివావా, జీవితాంతం నీతో పలకను!"

"నన్ను నిషేధించావూ, నేనూ జీవితాంతం పలకను!"

"చదివితే నామీద వొట్టే మరి!"

చివరికి ఆమే పరాజయం స్వీకరించకతప్పలేదు. కారణం అతనికి తన రచన చూపించాలని ఆమె ప్రాణం తహతహ లాడుతూవుంది. కాని వల్లమాలినసిగ్గుకు గురికావలసివస్తుందని ఆమెకుతోచలేదు. అమలు ఎంతో బ్రతిమాలి, ఆమెమొహానాన్ని అంగీకారంగా తీసుకుని, చదవ నారంభించగానే, ఆమెకు ముచ్చెమటలు పోసినవి. 'నేను తాంబూలం తెస్తా' నంటూ వక్కగదిలోకి వెళ్ళిపోయింది.

అమలు చదవటంముగించి, చారువద్దకువెళ్ళి– "పదినా, చాల చక్కగా వ్రాశావు!" అని చెప్పాడు.

చారు ఆకులమీద కాచుచల్లటం మరిచిపోయింది. "వరియాచకాలకేమిగాని నా కాపీ నాకు ఇవ్వు!"

"అసంభవం! సాఫ్ట్‌వాసి, పత్రికకు పంపుతాను."

"ఆఁ. పంపిస్తావు చూస్తానుగా!"

చారు కాపీ ఇవ్వమని అమలుని పీడించసాగింది. కాని అమలుడు సమ్మతించలేదు. అతను పదేపదే "ఏదైనా పత్రికకు పంపించ దగిన రచన" అని చెప్పగా, ఆమె పూర్తిగా నిరాశ చేసుకుని—"నీతో ఎవరు నెగ్గుతారు! వట్టి మొండివి! అనుకున్నది పూర్తికానిదే ఊరుకోవు!" అంది.

"అన్నాయికి ఒకసారి చూపించాలి."

చారు అమాట చెవినిపడగానే ఒకులుముడిచి యివ్వటం మరిచిపోయి, లేచి నిలబడి, ఆ కాపీ లాక్కొనటానికి ప్రయత్నిస్తూ—"కాదు, వారికి చూపించటానికి నేను ఒప్పుకోను. వారితో మాటమాత్రంగా అన్నా, నేను అట్లా కలంపట్టు తునేదిలేదు!" నిష్కర్షగా చెప్పింది.

"పదినా, నీవు చాల పొరపడుతున్నావు. అన్నాయి మొక్కి ఏమన్నప్పటికీ, ఈ రచన చూసి చాలా సంతోషిస్తారు!"

"వారేమీ సంతోషించనక్కరలేదులే!"

చారు తన రచనలతో అమలుణ్ణి ఆశ్చర్యచకితుణ్ణి చేయాలని పంతం పట్టింది. మందాకినికి, తనకు ఎంత తారతమ్యముందో నిరూపిస్తేగాని ఆమె మనసుకు శాంతి వుండదు! కొన్నాళ్ళనుంచి ఎన్నో రచనలు, ప్రారంభించి, నచ్చక అన్నీ చింపివేసింది. కారణం, తన ప్రాతలన్నీ అమలుని రచనల మాదిరే వున్నవి. పోల్చి చూసుకుంటే, అతని రచనలకు కాపీలావున్న తావున చక్కగావుంది. మిగతాది మామూలుగా ఉంది. ఇవి అమలుని కంటపడితే నవ్వుకుంటాడు. ముక్కలు

ముక్కలుచేసి, పొరపాటున అతని చేతపడతవేమోనని కొలనులో పారవేసింది.

మొదట ఆమె 'శ్రావణమేఘాలు' అనే శీర్షికతో వ్రాసింది. భావాలనే అశ్రుజలంతో అభిషేకించి, చక్కనిరచన పూర్తిచేశాననుకుంది. తర్వాత ఆమెకు హాటాత్తుగా యిది అమలుని 'ఆషాఢమాస చంద్రుడు' అనే రచనకు మారు రూపుగా తోచింది. "చందమామా, నీవు దొంగచూదిరి మేఘాలచాటున దాగుడుమూత లాడతావేంకి" అని అమలుడు వ్రాశాడు. "కాదంబినీ, నీవు ఆకస్మికంగా వచ్చి, నీలాంచలం మరుగున చుదమామను దొంగిలి, పారిపోతున్నావేం" అని తాను వ్రాసింది. ఆమె యెలానూ అమలుని శైలిని త్యజించలేక, విషయమే మార్చివేసింది. ఆమె అత్తవారిఊళ్ళో చెట్ల నీడలతో చీకట్లుక్రమ్మే చెరువు ఒడ్డున కాళికా దేవాలయం ఉంది. ఆ దేవాలయాన్నిగురించి, భయోత్పాతాలతో నిండిన కొన్ని బాల్యస్మృతులు ఆమె మనసులో మెదులుతున్నవి. ఆ దేవి మహత్తును గురించి చిరకాలంనుంచి ఎన్నో కట్టుకథలు వాడుకలో ఉన్నవి. వాటిని ఆధారం చేసుకుని ముచ్చటగా వ్రాసింది. ప్రారంభంలో కొంతవరకు అమలుని శైలిని అనుకరించి శబ్దాడంబరం విశేషంగా వుంది కాని తర్వాతభాగం శిష్ట వ్యావహారిక భాషలో చక్కగా సాగిపోయింది.

అమలుడు సాంతంచదివి మనసులో "మొదట చక్కగా కుదిరింది కాని చివరిలో రచన తేలిపోయింది. అయినా,

తొలి ప్రయత్నంగా రచయిత్రిని అభినందించవచ్చు!" అనుకున్నాడు.

"మరిదీ! మనిద్దరంకలసి మాసపత్రిక వెలువరిస్తే, ఎలా వుంటుంది?"

"కాకినీ లేనిదే పత్రిక యెలా నడుస్తుంది?"

"మనకు డబ్బుతో పనేముంది? వ్రాతిపత్రిక నడుపుదాం! అందులో మనిద్దరి రచనలే వుంటవి. యెవరికీ చూపవద్దు. రెండుప్రతులు చాలు. చెరొకటీ తీసుకుందాం!"

కొన్నాళ్ళక్రితం యీ ప్రస్తావన వచ్చివుంటే, అమలు ఆనందంతో పుక్కిరిబిక్కిరి అయేవాడు. కాని యిప్పుడు గోప్యంగా వుంచమంటే, అతనికి ఉత్సాహం సన్నగిలింది. తన రచనలు నలుగురూ చూస్తేకాని, తృప్తికలగటం లేదు. అయినా వెనకటి రీవి నిల్పుకోబానికి వుత్సాహం చూపాడు. "చాలా బాగుంటుంది."

"కాని నీ ఎొక మాటయివ్వాలి. మనపత్రికకు మినహా వేటికీ నీ రచనలు ప్రచురణార్థం పంపకూడదు."

"అయితే, సంపాదకులు నన్ను చిత్రవధ చేయరూ?"

"ఇక నా చేతిలోనేనా మారణాస్త్రం లేకపోయింది!"

యిద్దరూ యేకాభిప్రాయానికి వచ్చారు. సంపాదకులు, రచయితలు, పాఠకులు అయిద్దరే! వారితోనే ఒక కమిటీ యేర్పడింది.

"పత్రికకు 'చారుకళ' అని పేరుపెడదాము" అన్నాడు అమలు.

చారు తక్షణమే నిర్ణయించింది. "కాదు, 'అపుల' అని నామకరణం చేద్దాం."

ఈ నూతన వ్యవస్థవల్ల, చారులత యీ మధ్యకలిగిన దుఃఖం మరచిపోయింది. ఇందులో ఇతరులెవరికీ, ముఖ్యంగా మందాకినికి ప్రవేశంలేకుండా చేసినందుకు ఆమెకు చాలా సంతోషంగావుంది.

7

ఒకరోజు భూపతిబాబు చారుతో—"నీవు రచయిత్రివి అవుతావని ఒక్కనాటికీ అనుకోలేదు!" అన్నాడు. ఆమె మోము సిగ్గుతో ఆరక్తమయి, ప్రతిళ్ళీపడి—"నేనా, రచయిత్రినా! ఎవరన్నారు మీతో? శుద్ధ అబద్ధం!"అని చెప్పింది.

"వస్తువుతో సహా పట్టుపడ్డావు ప్రేయసీ! కానాలంటే ఋజువు ఇదిగో!" నని, 'సరోరుహ' పత్రిక తీసి చూపాడు. చారు గుప్తధనంగా యెంచి, యేరచనలను ప్రాత-పత్రికలో సంతరించుకుంటూ వుందో. అవే రచయితల పేరుతో సహా సరోరుహ మాసపత్రికలో ప్రచురింపబడినవి. తాను ఎంతో ముద్దుగా పంజరంలో పెంచుకునే పక్షులను తలుపుతీసి, బయటికి విడిచిపెట్టినట్లుగా ఉంది. భర్తముందర పట్టుపడిన సిగ్గు మరచిపోయి విశ్వాసఘాతకుడైన అమలునిమీద లోలోపల నిప్పులు కక్కుతూవుంది.

అంతలో—"ఇది చూడు"—అంటూ, భూపతిబాబు 'విశ్వబంధు' మాస పత్రిక తెచ్చి, ఆమె ముందర పడేశాడు. అందులో 'ఆధునిక గద్యశైలి'మీద ఏొక వ్యాసం ఉంది.

చాయ ఆ పత్రికను చేత్తో దూరంగా త్రోసివేస్తూ—"నేనేం చేసుకోను!" అంది. ఆమెకు అమలునిమీద ఎంతో కోపంగా వున్నదంటే, అభిమానంతో ఆమె తన మనస్సులో మరో విషయానికి తావు ఇవ్వలేకపోయింది.

"ఒకసారి చదివి చూడ"మని భూపతి బలవంతం చేశాడు.

ఆమెకు ఒకసారి పేజీలు తిరగవేయక తప్పలేదు. భావాడంబరంతో నిండిన ఆధునిక రచయిత గద్యశైలిని ఖండిస్తూ మన్మథదత్తు శైలిని హేళనచేశాడు. ఆ వ్యాసంలోనే నవీన రచయిత్రి శ్రీమతి చారులత భాషలోని సహజసారళ్య సరసత్వాలూ, చిత్రరచనా నైపుణిని, మన్మథదత్తు రచనలతో తూలుస్తూ, విశేషంగా ప్రశంసించారు. 'యిలాంటి శైలిని అనుసరించి, సాఫల్యం పొందగలిగితేనే, అమల్ కంపెనీ సార్థకమవుతుంది. లేకపోతే అది ఆశయ సిద్ధిని పొందలేదని గట్టిగా చెప్పవచ్చు"అని వ్యాసం ముగించారు.

"గురువుకు పాఠాలు చెప్పటమంటే, ఇదే!" అన్నాడు భూపతి.

ఆమె తోలిగా ప్రశంసల నందుకున్నందుకు అనందాను భూతి పొందుతూనే వుంది కాని మరుక్షణమే తీవ్ర మనోవేదనకు గురిఅయింది. ఆమె మనసులో ప్రవన్న తాభావానికి తావే లేకుండాపోయింది. తోడ్పడాయకమైన ప్రశంసానుధాపాత్ర, ఆమె పెదవులదాకా రాగానే, దూరంగా తోసివేసేది. తన రచన పత్రికలో ప్రచురించి, తనను విస్మితపరచాలని అమలుడు ఊహించి ఉంటాడు. ప్రచురించిన పిమ్మట ఏదైనా పత్రికలో

తప రచనను ప్రశంసిస్తూ, సమీక్ష వెలువడితే, అదిరెండూ ఒకేసారి చూపించి, తనకోపం చల్లార్చి, ప్రోత్సహిద్దామని అతను సంకల్పించుకుని ఉంటాడు. మరి సమీక్ష వెలువడిన తర్వాతకూడా అనులుడు తనవద్దకువచ్చి, చూపించక పోవటానికి కారణమేమిటి? ఈ సమీక్ష చదిని అనులుడు నొచ్చుకుని ఉంటాడు. అందుకే ఈ పత్రికలు రెండూ బయట పెట్టలేదు. చారులత ఏకాంతంగా 'స్వాతశసుభాయ' నిర్మించుకున్న సాహిత్య కుటీరము, ఆకస్మికంగా ప్రశంస అనే శిలావృష్టికి, తుప్పగా కూలిపోయే పరిస్థితి దాపురించింది. ఆమెకు ఇది ఏమాత్రమూ రుచించలేదు!

భూపతిబాబు వెళ్ళినాక, ఆమె నడకగదిలోకి వెళ్ళి నిశ్శబ్దంగా మంచంమీద కూర్చుంది. ఆమె ఎదుట 'సరోరుహా' 'నిశ్వబంధు' మాసపత్రికలు, పడివున్నవి.

అంతలో అనులుడు ఆమెను ఆశ్చర్యపరచాలనే వుద్దేశంతో, పత్రిక చేతపట్టుకుని, అడుగులో అడుగువేస్తూ గదిలోకి ప్రవేశించాడు. చారు 'నిశ్వబంధు' పత్రికలోని సమీక్ష ముందరపెట్టుకుని మైమరచివుంది!

అనులుడు గదిలోకి వచ్చిసమాదిచే నిశ్శబ్దంగా వెళ్ళిపోయాడు. 'నా శైలిని నిందించి, ఆమె శైలిని పొగిడాడివ ఆనందంలో ఆమె బాహ్యప్రపంచాన్నే మరచిపోయింది!' యీ ఆలోచన రాగానే అతని మనసు విషాక్తమయినట్టుంది. ఎవరో ఎొక మూర్ఖుడి సమీక్షకు పొంగిపోయి, గురువును మించానని భావిస్తున్నందుకు, ఆమెమీద కోపం ముంచు

కొచ్చింది. ఆమె ఆ పత్రికను ముక్కలు ముక్కలుగా చించి, నిష్ప్రయోజనంగా పోయవలసింది అని మనసులో అనుకున్నాడు.

అమలుడు చారుమోద కోపగించుకొని, మందాకిని గది వద్దకు వెళ్ళి ఆమెను పిలిచాడు. మందాకిని అతని కంఠస్వరం చెవినిపడగానే, స్వాగతం చెప్పింది. "రా బాబూ! యివాళ అయాచితంగా దర్శనాలయినవి. అందుకు నా అదృష్టాన్ని యేమని కొనియాడను!"

"నావి ఒకటి రెండు కొత్తరచనలు తెచ్చాను, వింటావా?"

"నీవు యెప్పుడూ ఆశపెట్టటమేకాని వొక్కనాడైనా విన్పించిందెక్కడ! వద్దులే బాబూ! మళ్ళీ యెందుకైనా కోపం వస్తే, నీకే తంటా—నా దేంపోతుంది!"

అతను కొంచెం తీక్ష్ణస్వరంతో – "కోపంవస్తుందా, యెందుకు – నరే, ఆ విషయం నేనుచూసుకుంటాను, గాని నీవు విను!" అన్నాడు.

మందాకిని చాల శ్రద్ధాసక్తులతో వినటానికి సిద్ధమై కూర్చుంది. అమలుడు కమ్మని కంఠంతో దర్పంగా చదవ నారంభించాడు.

అతని రచనలు మందాకినికి సరికొత్త; ఆమెకేమీ అంతుపట్టటంలేదు. అందువల్ల ఆమె మోమునిండ ఆనంద రేఖలు వెలిబుచ్చుతూ, మహోదీతగా ఆలకిస్తూవుంది. "అభిమన్యుడు గర్భావసలో వ్యూహంలోకి చొచ్చుకుపోవటమే అభ్యసించాడు. వెలికిరావటం నేర్చుకోలేదు. అదమాదిరి నడీ ప్రవాహం పర్వతలోయల పాషాణ గర్భంలో పడివుంది.

ముందుకు సాగిపోవటమే తెలుస్తుంది, కాని వెనకకు తిరిగి రావటం చేతకాదు. నదీప్రవాహం, యుద్ధం, కాలం, ప్రపంచం — ఇవన్నీ ముందుచూపు గలవి. సువర్ణమండిత స్మృతిశిలాఖండాలను విరజిమ్మి వచ్చిన మార్గాన మళ్ళీ యెన్నడూ పాడంపెట్టవు! మానవుని మనసుమాత్రం వెనుదిరిగి చూడగలదు; ఈ అనంత జగత్తు అటుకేసి చూసిన పాపాన కూడా పోదు!"

సరిగా అసమయాన వాకిట్లో యెవరిదో నీడకన్పించింది. మందాకిని చూసీ చూడనట్లు గమనిస్తూనే వుంది. ఆమె రెప్ప వేయకుండా, అమలుని మొహంకేసి చూస్తూ, స్థిర, గంభీర మనోయోగంతో వింటూవుంది. ఆ నీడ మరుక్షణమే అదృశ్యమయింది!

అమలుడు రాగానే, అతనియెదట 'విశ్వబంధు' మాస పత్రికను తగురీతిగా నిందించాలని, ప్రతిజ్ఞాభంగంచేసి, అమలుడు, ఆమె రచనలు పత్రికలో ప్రచురించినందుకు మందలించాలని ఎొకనిర్ణయానికి వచ్చి, అతనికోసము యెదురు చూస్తూవుంది. కాని అతను వచ్చేవేళ మించిపోయిందిగా యెక్కడా అయివులేదు! ఈలోపు ఆమె మరొక రచన పూర్తి చేసి, అమలునికి విన్పించాలని ఆరాటపడుతూంది. కాని శ్రోత రాకపోవటంవల్ల అలానే ఉండిపోయింది.

అప్పుడేయెటునుంచో అమలుని కంఠస్వరం విన్పించింది. "ఇదాసంగతి! మందాకిని గదిలో!" అని స్ఫురించగానే శరావాతురాలిమాదిరి లేచి పిల్లి అడుగులతో మందాకిని గదివద్దకు వెళ్ళి నిలబడింది. అమలుడు చదివే రచన తాను యింతవరకు

మినలేదు. "మానవుని మనస్సుమాత్రం వెనుదిరిగి చూడగలదు; ఈ అనంతజగత్తు అటుకేసిచూసిన పాపానకూడా పోదు."

చారు యెలా వచ్చిందో అలా నిశ్శబ్దంగా అక్కడ నుంచి వెళ్ళలేకపోయింది. ఇవాళ అడుగడుగునా అపహాస్యానికి గురిఅయి, ఆమె పోర్పు సన్నగిల్లింది. "మందాకినికి యొక్క పంక్తికూడా అర్థంకాదు. మరి యేమనుకుని, అమలుడు మూర్ఖునిమాదిరి తన రచనలు విన్పించి సంతృప్తిపడుతున్నాడు! ఈ విషయం గొంతెత్తి చెప్పాలను"కుంది. కాని అలా చేయలేక కోపంవచ్చి కాళ్ళచప్పుడుతో ఈ భావం వ్యక్తంచేసి తన గదికివెళ్ళి తలుపులు గడియవేసుకుంది.

అమలుడు ఋణకాలం చదవటం ఆపాడు. మందాకిని ముసిముసి నవ్వులు నవ్వుకుని, చారు గదికేసి కనుసన్న చేసింది "పదిన నన్ను క్రీతదాసుణ్ణిగా ఎంచుతూవుంది. నా రచనలు ఆమెకు విన్పా, మరొకరికి విన్పించకూడదట! నానాటికీ ఆమె దౌష్ట్యానికి అంతులేకుండావుంది" అని, అమలుడు మనసులో అనుకుని యింకా బిగ్గరగా చదవసాగాడు.

చదవటం ముగిసినాక, చారులత గదిముందరగానే వెళ్ళుతూ, ఒకసారి ఆ గదివంక కన్నెత్తి చూశాడు. చారు కూడా కాలి అనికిసిన్బట్టి అమలుడు యిచ్చే బెల్ఫినట్లు గ్రహించింది. ఆకసు ఋణకాలంసూడా ఆగనందుకు క్రోధఖేదాలతో ఆమె కరం అవసద్దమయింది. ఆమె తన కొత్త రచనలన్నీ తీసి, యొక్కొక్కటి చించి, పోగులుపెడుతూవుంది పావం, ఏ దుర్ముహూర్తంలో రచనా వ్యాసంగానికి ఉపక్రమించారో ఆ యిద్దరూ!

8

సందెవేళ వరండాలోని మల్లెలు, సువాసనలు వెదజల్లుతున్నవి. విడిపోయిన మేఘాల్లోనుంచి నిర్మలాకాశంలో నక్షత్రాలు కన్పిస్తున్నవి. చారు యింకా తల దువ్వుకోలేదు, దుస్తులు మార్చుకోలేదు. కిటికిదగ్గిర మనకచీకట్లో వొంటరిగా కూర్చునివుంది. పిల్లవాయువులు ఆమె శిరోజాలతో ఆటలాడుకుంటున్నవి. కళ్ళనుంచి కన్నీటిచుక్కలు రాలేదికూడా తెలియకుండా అలానే కూర్చునివుంది.

అంతలో భూపతిబాబు వచ్చాడు. అతనిమోము ఉదాసీనంగా, హృదయంభారాక్రాంతంగా వుంది.ఇది సాధారణంగా అతను వచ్చే వేళకాదు. వత్తికవనులు చక్కబెట్టుకుని, ఇంటికి వచ్చేటప్పటికి అలస్యమవుతూవుండేది. ఇవాళ అతను చీకటి పడుతుండగానే, చారు వద్దకు ఆమె సానుభూతిని ఆశించి వచ్చాడు. అతను కొంచెం ఆశ్చర్యంతో—"చారూ!" అని పిలిచాడు.

అకస్మాత్తుగా భూపతిబాబు పిలుపునిని, ఆమె తుళ్ళిపడింది. ఇంక పెందలకడ వసారని ఆమె వూహించలేదు. భూపతిబాబు ఆమె జుత్తు వేళ్ళతో సవరిస్తూ స్నేహార్ద్రికరంతో—"చీకట్లో వొంటరిగా కూర్చున్నావేం! మందాకిని యెక్కడికి వెళ్ళింది?" అన్నాడు.

చారు అనుకున్నట్టుగా యివాళ యేదీ జరగలేదు.

అమలుడు వచ్చి తీసుకుపోవడని ఆమె నమ్మకం! అందుకు ఆమె సిద్ధమే కూర్చుంది. కాని తలనుతలంపుగా భర్త కంఠస్వరంవిని, ఆమె తనను సంభాళించుకోలేక ఆపుకు మని యేడ్చింది.

భూపతిబాబు వ్యాకులపడుతూ–"ఏమిజరిగిందిచారూ?" అని అడిగాడు.

'ఏమిజరిగిందో' చెప్పటం అంత తేలికకాదు. చెప్పటానికి అసలు జరిగిందిమాత్రం యేముంది? 'అమలుడు తన రచన ముందుగా మందాకినికి విన్పించా'డని యవరికి చెప్పకుంటుంది? ఆమాటవింటే, భూపతిబాబు యెగశాళిచేయడూ? ఇంత అల్పవిషయాన్ని పురస్కరించుకుని, ఒకరినిద్దఅభియోగం తేవటానికి మూలకారణాన్ని అన్వేషించగలగటం చారుపల్ల అసాధ్యమని చెప్పవచ్చు. నిష్కారణంగా ఇంత దుఃఖపడటం మొదటిసారి అక్కడకాక, ఆమె మనోవేదన ఇంకా అధికమయింది.

"ఏంజరిగిందో చెప్పవూ? నావల్ల యేమైనా అన్యాయం జరిగిందా?– నేనెప్పుడూ ఏనోపనిపాటల్లో తలమునకలుగా వుంటానని నీకు తెలియకపోలేదు. నీ మనస్సును యేమైనా నొప్పించివుంటే, అది తెలిసిమాత్రం కాదు!"

భర్త ప్రశ్నకు ఏమిసమాధానంచెప్పాలో పాలుపోక, ఆమె మరీ అధీరురాలయింది. వారు కాసేపు నన్ను ఒంటరిగా విడిచిపెడితే, బ్రతికిపోతాననుకుంటూంది లోలోపల.

భూపతిబాబు, ఆమెవద్దనుంచి ఏమీ జవాబు రాక పోయేప్పటికి, మళ్ళీ స్నేహాక్రర్వరంతో చెప్పసాగాడు–"నేను ఎక్కువసేపు నీవద్ద ఉండకపోవటం, నాతప్పే! అందుకు నాకు

చాలా లజ్జగావుంది. ఇకనుంచి అలా జరగదు. అహోరాత్రులు పత్రికలతో తల బద్దలుచేసుకోకూడదని నిర్ణయానికివచ్చాను. ఇవాళనుంచి నీయిష్టంవచ్చినంతసేపు ఇంట్లోనేవుంటాను!"

చారు అధీరురాలై– "అందుకుకాదు–" అంది.

"మరి దేనికి?" అంటూ, భూపతిబాబు మంచంమీద కూర్చున్నాడు.

చారు తన విరక్తిని కప్పిపుచ్చలేకపోయింది. "ఇప్పుడు కాదు, రాత్రికి చెపుతాను!"

భూపతి క్షణకాలం స్తబ్ధుగావుండి– 'మంచిది, అలానే, అంటూ, నెమ్మదిగాలేచి బయటికివెళ్ళిపోయాడు. పాపం తాను చెప్పాలనుకున్నదికూడా, ఆమెతో చెప్పలేకపోయాడు.

భూపతిబాబు ఒకవిధమైన మనోవ్యథతోనే తిరిగివెళ్ళాడని చారు అనుగామాన చేసుకోకపోలేదు మనసులో ఒకసారి పిలుద్దామా అనిపించింది. కాని వచ్చినాక ఏమిమాట్లాడేట్టు? సానుతాపం ఆమె హృదయాన్ని గాయపరిచింది కాని దానికి ప్రతిక్రియ ఏమిటో, ఎంతకూ తోచలేదు.

ఆరాత్రి చారు, భర్తకు చాలశ్రద్ధతో అన్నంపెడ్డించి, విసనకర్ర చేతబట్టుకుని, వారికోసం నిరీక్షిస్తూవుంది.

అప్పుడే ముందాకిని 'బిరజూ' నోకర్నిపిలిచి– 'అమల బాబు భోజనమయిందా?' అని అడిగింది. వాడు 'బాబుగారు భోంచేశా'రని చెప్పాడు. 'భోజనాలుకాగానే, తాంబూలం ఎందుకు తీసుకెళ్ళలేదు?' అని ముందాకిని వాణ్ణి తలమాయ చీవాట్లు పెడుతూవుంది.

అంతలో భూపతిబాబు భోజనానికివచ్చి కూర్చున్నాడు; చారు విసుగుతూవుంది.

ఇవాళ భర్తతో ప్రసన్నంగా, మార్దవంగా మాట్లాడాలని చారులత ప్రతిజ్ఞచేసింది. విషయనిర్ధారణకూడా ముందుగానే ఆలోచించి చేసుకుంది. కాని మందాకిని కంఠస్వరం ఆమె వథకాన్ని తారుమారుచేసి వూరుకుంది. తత్ఫలితంగా, భర్త వద్ద పెదవివిప్పి ఒక్క మాట చెప్పలేకపోయింది! భూపతిబాబు కూడా చికాకుగా, అన్యమనస్కంగా వున్నాడు. అతను సరిగా భోంచేసినట్టులేదు. చారు ఒక్కసారిమాత్రం– 'అన్నంకలిపి, అంతా పదిలివేస్తున్నాకేం!' అంది. 'ఏం, నేను తక్కువ తిన లేదే!' అన్నాడు భూపతిబాబు.

అతను పడకగదిలో–"ఇందాకరాత్రికి యేదో చెపుతానన్నావ్రకదూ!" అన్నాడు చారుతో.

"చూడండీ, కొన్నాళ్ళనుంచి మందాకిని తీరు నాకేమీ బాగుండలేదు. ఇకను ఆమెను ఇక్కడ వుంచటానికి నాకు ధైర్యం చాలటంలేదు."

"యేం జరిగిందేమిటి?"

"అనుమానిస్తట్లు ఆమె ప్రవర్తన చూసినవాళ్ళు, సిగ్గుతో తల యెత్తలేకపోతున్నారు."

అతను మందహాసంచేసి – "నీకు మతిపోయినట్టుంది! అమలుడు యింకా కుర్రవాడు, సరిగ్గా కళ్లు–"అన్నాడు.

"మీరు ఇంటిసంగతులు పట్టించుకోరు. ప్రపంచంలోని సంగతులతో పత్రికలన్నీ నింపుతుంటారు. ఏమైనా, నాకు అన్నాయినిగురించే చింతగా వుంది. అన్నాయి తిన్నదీ, లేనిదీ

కూడా ఆమె వర్ణించుకోవటంలేదు. అమలునిగురించి మాత్రం తాంబూలంలో కొంచెం సున్నం తక్కువైతే చాలు, నోకర్లని యిల్లు యెగిరిపోయేటట్లు కేకలు పెడుతుంది."

"అసలు స్త్రీలందరూ, సందిగ్ధ మనస్కులు! ఇందులో యేముంది లే!" అని భూపతి చప్పరించాడు.

"సరే, మేము సందిగ్ధమనస్కులమయితే మానె! కాని నా యింట్లోమాత్రం ఇలాంటి సిగ్గుమాలినపని సాగనివ్వను!"

నిరాఘాటమైన చారు అనుమానానికి భూపతిబాబు మనస్సులో నవ్వుకున్నాడు – కొంచెం సంశ్లిష్ట చెందాడని కూడా చెప్పవచ్చు! కుటుంబం పవిత్రంగా వుండటానికి దాంపత్య ధర్మానికి వూహామాత్రంగానయినా, కళంకం సోక కుండా వుండటానికి, సతీసాధ్వులయిన స్త్రీలు అప్రమత్తులై, వొక కంట కనిపెడుతూ వుంటంలోనైతం వొక విధమయిన మాధుర్యము, మహత్తూ వుంది. భూపతి శ్రద్ధా స్నేహాలతో ఆమె లలాటం చుంబించి – "యీమాత్రానికి గగ్గోలు పడ నక్కరలేదు. వుమాపతి ప్రాక్టీసు పెట్టటానికి మైమనసింగు వెళ్తూ, భార్యనుకూడా తీసుకెళ్ళుతాడు" అని చెప్పాడు.

భూపతిబాబు తన దుశ్చింత, ఈ ఆపదసంధానం మరిచిపోదామని లేబులుమీదనుంచి వ్రాతపుస్తకం తీసి "ఇవాళ నీ కొత్తరచన యేదైనా విన్పించు చారు!" అన్నాడు.

చారు చప్పన ఆ పుస్తకం లాక్కుని – "ఇది మీకు నచ్చదు. యెగతాళి చేస్తారు!" అంది.

భూపతి బాబు కొంచెం నొచ్చుకుని చారు చూడ కుండా నవ్వుతూ–"లేదు. యెగతాళి చేయను! నిద్రపోతున్నా

వని నీకు భ్రమకలిగేట్టట్టు, శ్రద్ధగా వింటాను.” అని చెప్పాడు. అయినా భూపతి మాట పనిచేయలేదు. చూస్తూండగానే, ఆమె రచనలన్నీ యెక్కడిపక్కడ మాయమయినవి.

9

భూపతిబాబు తన మనసులోని విషయాలు వాపతో చెప్పలేకపోయాడు. పుణ్యవతి ఆఫీసు మేనేజరు. చందాలు, ప్రింటింగుపేపరు వ్యవహారాలు, నౌకర్లకు జీతభత్యాలు, సమస్తం పుణ్యవతికే అప్పగించాడు.

ఈ మధ్యనే అకస్మాత్తుగా న్యూసు ప్రింటువాళ్ళు లాయరు నోటీసు యిప్పించారు. భూపతి చకితుడయాడు. వాళ్ళబాకీ చాలాపెద్ద మొత్తం వేలదాకా వుంటుంది. అతను పుణ్యవతిని పిలిచి “ఈ నోటీసేమిటి? ఆ తాలూకు డబ్బు నీచేతి కెప్పుడో ఇచ్చాను. వాళ్ళబాకీ నాలుగైదు వందలకంటె మించకూడదే!” అన్నాడు.

“వాళ్ళు యెక్కడో పొరపాటు పడివుంటారు.”

కాని విషయం ఎక్కువరోజులు దాగలేదు. కొంతకాలంనుంచి పుణ్యవతి యిలానే మోసం చేస్తున్నాడు. ఒక్క న్యూస్‌ప్రింటు వాళ్ళనేముంది, బజారులో అందరూ తెలిసినవరకు భూపతిపేర అప్పులు తెచ్చాడు. స్వగ్రామంలో కడుతున్న యింటికి కావలసిన సామగ్రిఅంతా. భూపతిపేర యేదోఒక కాంట్రాక్టు ఎక్కించి జేరవేశాడు.

చివరికి పట్టుపడగానే, పుణ్యవతి రూక్షస్వరంతో “నేనేమీ దేశంవిడిచిపోవటంలేదు. నెమ్మదిగా మీ బాకీ మప్తాగా

తీర్చుకుంటాను. లేకపోతే నన్ను మారుపేరున పిలవండి!" అన్నాడు.

నామ పరివర్తనంతో భూపతిబాబుకు ఎొరగేదేమీ లేదు. అతను ధనస్థానికి దుఃఖపడటంలేదు. కాని వుమాపతి నమ్మకద్రోహానికి నిలువుర నీరై, కాళ్ళూ చేతులూ ఆడటం లేదు.

ఆనాడే అతను వేళకాని వేళ చారువద్దకు వెళ్ళాడు. ఈ ప్రపంచంలో కనీసం ఒక తావును నమ్ముకోవచ్చునసే అనుభూతికోసం అతని హృదయం ఆరాటపడింది. కాని అప్పుడు చారు తన దుఃఖంతోనే, సందెదీపం పెట్టకుండా చీకట్లో కిటికి వద్ద కూర్చునివుంది.

వుమాపతి మరుసటిరోజే ప్రయాణానికి సిద్ధపడ్డాడు. మార్కెట్లో పొక్కడముందే, యిక్కడనుంచి జారుకోవాలని చూస్తున్నాడు. భూపతి యేవగింపుతో పలకరించలేదు. వుమాపతి, ఆ మౌనం తన అహోభాగ్యమనుకున్నాడు.

అనులుండు వచ్చి మందాకినిని "మూటాముల్లె కట్టుకుని ఎక్కడికి ప్రయాణమయ్యారు?" అని అడిగాడు.

"పరాయి యింట్లో యెంతకాలమని ఉంటాము. ఎప్పుడో ఒకనాటికి వెళ్ళవలసిందేగదా!"

"యింతకూ యెక్కడికి ఈ ప్రయాణం?"

"స్వగ్రామం!"

"ఇక్కడ యేమి యిబ్బంది వచ్చింది?"

"నాకేంయిబ్బందిబాబూ, మీఅందరితోకలిసివుండటం

నాకు హాయిగానే వుంది. కాని అందరికీ అలా వుంటుందా!" అని, మందాకిని చారు గదికేసి, చేసన్న చేసింది.

అమలుడు గంభీరుడై ఏమీ మాట్లాడలేదు.

"ఛీ! ఛీ భూపతిబాబు మనసులో ఏమనుకుంటారో తని తగని సిగ్గుగా వుంది!" అన్నది మందాకిని.

అమలుడు ఈ విషయాన్నిగురించి తర్వాత ఏమీ చర్చకు దిగలేదు. చారు మీ ఇద్దరిమీద చెప్పగూడనిమాట ఏదో అన్నాయి చెవిని వేసి వుటుందనిమాత్రం మనసులో అనుకున్నాడు.

అతను ఇంట్లోనుంచి బయటికి వచ్చి, రోడ్డుమీద పచారుచేస్తున్నాడు. ఇకను ఆఫీసులో అడుగు పెట్టటానికి అతని మనస్సు వప్పటంలేదు. అన్నాయి పదిన చెప్పినమాట నమ్మి తనను అపరాధిగా యెంచితే, మందాకిని అనుసరించినమార్గమే తనకూ తప్పదు! మందాకినికి వుద్యానవన చెప్పటం, ఒకవిధంగా తనకూ బహిష్కారదేశం వచ్చినట్టే—కాకపోతే నోటి మీదగా చెప్పలేదు, అంతే! ఇకను నా కర్తవ్య మేమిటో స్పష్టమయింది; తుణకాలంకూడా ఇక్కడ వుండకూడదు. కాని అన్నాయికి తనమీద ఎలాంటి దురభిప్రాయం ఏర్పడటమూ మంచిదికాదు. ఇన్నాళ్ళనుంచి నన్ను నమ్మి, ఇంట్లో స్థానమిచ్చి, పెంచి పెద్దచేశాడు. ఆ నమ్మకాన్ని నేను చింతాకంతకూడా భంగపరచలేదని అన్నాయికి విప్పి చెప్పకుండా వెళ్ళేది ఎలాగు?

భూపతిబాబు, బంధువర్గం కృతఘ్నత, ఋణదాతల తాకీదులు, దొంగలెక్కలు, చిల్లిగవ్వ మిగలని పెట్టుబడి—

యీ బెంగతో తలవట్టుకు కూర్చున్నాడు. ఈ శుష్క-మాన సిక దుఃఖంలో అతనికి ఎవరూ తోడులేరు. ఈ గంభీర మనో వేదనను ఖుణభారాన్ని యేకాకిగానే ఎదుర్కోవటానికి సిద్ధ పడుతున్నాడు. ఇంతలో అమలుడు తుఫానుమూదిరి గదిలో ప్రవేశించాడు. దుశ్చింతలలో మునిగి తేలుతున్న భూపతి బాబు వులికిపడి, అతనివంక చూచి—"ఏశేషా లేమిటి?" అని పలుకరించాడు అమలుడు ఏదో దుర్వార్త తెచ్చిపుంటాడని పించింది భూపతిబాబుకు.

"అన్నాయి ! నన్ను సందేహించటానికి ఏదైనా కారణం వున్నదా?"

భూపతి ఆశ్చర్యంతో—"సందేహించటమూ, నిన్ను ! అన్నాడు. లోకంతీరు గమనిస్తుంటే, ఒకనాటికి సందేహించినా అబ్బురమేమీ లేదు అనుకున్నాడు మనసులో.

"వదిన నా ప్రవర్తనగురించి ఏమైనా చెప్పిందా?"

"ఇదావిషయం! సరే, బ్రతికిపోయాను! స్నేహాభినయం యిది! మళ్ళీ రొంపమీదికి ఏమిముంచుకువచ్చిందో ననుకున్నాను. ఇలాంటి ఘోరసంకటావస్థలోకూడా యీ తుచ్ఛ విషయాలు ఆలకించక తప్పటంలేదు. ప్రపంచం ఒకచెంపన పంతెనను ఒకపువ్వు పూపిచూస్తూనే, మరోచెంపన తన వస్తు వాహనాలు జేరవేసుకుంటుంది! లోకంతీరే అంత! మరోసమ యాన అయితే భూపతిబాబు, అమలుని ఎగతాళిచేయకుండా విడిచిపెట్టేవాడుకాదు. కాని ఇవాళ అతనిమనసులో ప్రసన్నత కలికానికికూడా లేదు. "నీకేమైనా మతిపోయిందా అమల?"

"వదిన ఏమీ చెప్పలేదా?"

"నిన్ను అమితస్నేహంతో చూస్తుంది. ఒక వేళ చెప్పినా అందులో కోపగించుకోవలసిందేమీలేదు!"

"నేను ఉద్యోగంకోసం ఎక్కడికైనా వెళదామనుకుంటున్నాను."

"అనుల్, నీ కుతంత్రతనానికి మితిలేకుండావుంది. ముందు శ్రద్ధగా చదువుకో, తర్వాత ఉద్యోగంసంగతి!" అని మందలించాడు భూపతి.

అమలుడు మొహం చిన్నబుచ్చుకుని అక్కడనుంచి వెళ్ళాడు. భూపతి చుండాలనిజష్టరులోని జమాఖర్చులు టాలీ చేసుకుంటున్నాడు.

10

అమలుడు బాగా యోచించుకుని, అన్నాయిని, వదినను ఒకచోట కూర్చోబెట్టి, యీ విషయం తేల్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. తర్వాత వదినకు అప్పగింత పెట్టవలసిన మాటలు నాలుగూ తీవ్రంగా మననంచేసుకుంటున్నాడు.

మందాకిని వెళ్ళిపోయింది. చారు అమలుసిపిలిచి అతని కోపం శాంతపరచాలని సంకల్పించుకుంది. కాని అతన్ని వీడో ఒకరచన విన్పించే నెపంతో పిలవాలి. అమలునిరచనను అనుకరిస్తూ, చారు 'అమావాస్యప్రకాశం' వ్రాసింది. అతనికి తన స్వతంత్రశైలి రుచించదని ఆమె యెప్పుడో అర్థంచేసుకుంది.

"పూర్ణిమ తన సమస్తకాంతిని ఒక్కసారిగాప్రకటించి" నందుకు, చారు నిరసించింది. "షోడశకళాపూర్ణుడయినచంద్రుని సమస్తప్రకాశము, అమావాస్య గాఢాంధకారంలో పొరలు

పొరలుగా బంధింపబడివుంది; చంద్రకళ ఒక్కటే విలువైన కాలేదు. అందువల్లనే పూర్ణిమ వుజ్వలతకారణంగా, అమావాస్యనాటి అంధకారం ఇంత పరిపూర్ణంగా వుంది!" అని వ్రాసింది. అమలుడు తన రచనలు అందరికీ విన్పిస్తాడు, చాలు అలా చేయడు. పూర్ణిమ, అమావాస్య వుపమానంలో ఈ ఆభాస యేమైనావుందా?

కుటుంబంలోని తృతీయ వ్యక్తి భూపతిబాబు, గడువు సమీపిస్తున్న బుణదాత నోటీసునుంచి బయటపడదామని, తన ప్రాణమిత్రుడు మోతీలాలువద్దకు వెళ్ళాడు. కష్టకాలంలో మోతీలాలుకు కొన్ని వేలు అప్పుపెట్టి ఆదుకున్నాడు. ఇవాళ ఈ ఘోర సంకట సమయంలో భూపతిబాబు ఆ బాకీకోసమే వచ్చాడు. మోతీలాలు అప్పుడే స్నానంచేసి, వొంటిమీద చొక్కాకూడా లేకుండా, వినయక్రమతో విసురుకుంటూ, చిన్న చిన్న అట్టరాల్లో 'సహస్రసుదర్శనామం' వ్రాసుకుంటున్నాడు. అతను భూపతిబాబును చూసి, చాలా సౌహార్దభావంతో — "రా, రా! యెక్కడా నీ దర్శనమే కావటంలేదు!" అని పలకరించాడు

తర్వాత, డబ్బుమాట హెచ్చరించగానే, మోతీలాలు దిక్కులు చూస్తూ – "డబ్బేమిటిరా ఈమధ్య యేమైనా తీసుకున్నానా?" అన్నాడు.

భూపతి సంవత్సరం, తారీఖులతో అంతా గుర్తు చేశాడు.

మోతీలాలు విరగబడి నవ్వుతూ – "నీవుచెప్పేది ఆ

పాతబాకీ సంగతా! దానికి కాలదోషంపట్టి చాలారోజు లయింది!" అన్నాడు.

భూపతి దృష్టిలో ప్రపంచమే మారురూపు దాల్చినట్టుంది. ముసుగు తొలగిన ప్రపంచ సరళినంతా, భూపతి బాబుకు ఎొళ్ళు జలదరించింది. హఠాత్తుగా పుట్టెనవచ్చినపుడు, భీతిచెందిన మానవుడు మొరక కన్పించిన దిక్కుకు పరుగెత్తినట్లు భూపతికూడా ఈ నిష్ఠుర బాహ్యప్రపంచంనుంచి తన అంతఃపురానికి చేరుకున్నాడు. "ప్రపంచం తీరు యెలావున్నప్పటికీ, చారు మాత్రం నన్ను వంచించ'దని మనసులో అనుకున్నాడు.

చారు అప్పుడు మంచంమీద ఎొళ్లో దిండుపెట్టుకుని, దిండుమీద నోటుబుక్కు పెట్టి, ముందుకువంగి యేదో వ్రాస్తూవుంది. భూపతిబాబు బాగా సమీపానికి రాగానే, ఆమె బాహ్యప్రపంచంలోపడి, తడబాటు చెందింది; చప్పున ఆమె బాసికపెట్టుక్రింద నోటుబుక్కు దాచి, సర్దుకు కూర్చుంది.

మనోవేదనవున్న వ్యక్తి స్వల్పవిషయానికే యెంతో నొచ్చుకుంటాడు. చారు యిలా అనవసరంగా కంగారుపడటం, త్వరగా నోటుబుక్కు తీసి దాచటంచూసి, అతని మనసు తీవ్రంగా గాయపడింది. తన రచనా ప్రవాహానికి తలవని తలంపుగా విఘ్నం తటస్థించినందుకు, భూపతియెదట నోటుబుక్కు దాచినందుకు ఆమె చాల కంగారుపడింది; యికను చారు పెదవివిప్పి ఒక్కమాట మాట్లాడలేదు.

ఇనాళ భూపతి తానుగా యివ్వగలిగిందీ చెప్పగలిగిందీ యేమీలేదు. అతను రిక్తహస్తాలతో చారును వేడుకోటానికి వచ్చాడు. చారు సానుభూతి చూపుతూ ప్రేమతో

పలకరించినా అతనికి కొండెక్కినట్టుండేది. సుతృప్తిపడేవాడు. కాని ఇక్కడ పరిస్థితి వేరు. తాత్కాలిక ఉపశాంతి కలిగించటానికి కూడా ప్రేమ భాండాగారం తాళంచెవి ఆమె యొవ్వెదికినా కంటికి కనపడలేదు! ఆ గదిలోని నీరవత్వం, యిద్దరి కఠోరమౌనవ్రతంతో యింకా ఘనీభవించిందీ భూపతి కాసేపు అలాగే కూర్చుని, దీర్ఘంగా నిట్టూర్చి, నెమ్మదిగా బయటికి వెళ్ళాడు

అదే సమయంలో అమలుడు కటూక్తులన్నీ కంఠస్థం చేసుకుంటూ, చకచకా చాకు గదికేసి వస్తుబ్బాడు. అతను దారిలో కళాకాంతులులేక, శుష్కించిన భూపతి మొహం చూసి ఉద్విగ్నుడయ్యాడు

"అన్నాయి! ఎంతోబాగాలేదా?"

అకస్మాత్తుగా అమలుని స్నిగ్ధ కంఠస్వరం విని, భూపతి సమస్త హృదయం అశుభారంతోటి పొంగి పొరలినట్టుంది; కాసేపు అతని నోటచూట రాలేదు. అతికష్టంమీద తమాయించుకుని-"లేదే!-నీ కొత్తరచనలు యేమైనా ప్రింటు అవుతున్నవా యేమిటి?" అన్నాడు.

అమలుడు కంఠస్థం చేసుకున్న కటూక్తులన్నీ క్షణమాత్రంలో అదృశ్యమైనవి! త్వరగా వచిన దగ్గిరకు వెళ్ళి-"వదినా యేం జరిగింది? అన్నాయి అలావున్నాడేమిటి?" అని అడిగాడు ఆదుర్దాగా.

"ఊహుఁ, అలాంటిదేమీలేదు! ఒకవేళ వారి పత్రికను ఎవరైనా తూర్పారపట్టారేమో!"

అమలుడు తల పంకించసాగాడు.

అతను పిలవకుండానేవచ్చి సహజధోరణిలో మాట్లాడటం చారుకు చాల హాయి అనిపించింది. ఆమె వెంటనే తన లేఖ ప్రస్తుతానికెత్తి-"ఇవాళ నేను 'అమావాస్య ప్రకాశం' వ్రాస్తున్నాను. కొంచెం యేమరివ్వుంటే వారు చూసేవారే!" అని చెప్పింది.

అమలుడు తన రచన చూపమని బలవంతంచేసి, పీడిస్తాడని ఆమె గట్టిగా అనుకుంది. అందుకే తన నోటుబుక్కు తీసి చేతితో అటూ ఇటూ ఊపింది. కాని అతను తీవ్రదృష్టితో ఒక పర్యాయం ఆమె మోముపంక చూశాడు. అతను మనసులో యేమనుకున్నాడో చెప్పలేము! ఆ మరుక్షణమే త్రుళ్ళిపడి లేచి నిలబడ్డాడు. పర్వతమార్గాన ప్రయాణించే బాటసారి జాగరూకుడు విడిపోగానే, మరొక అడుగు ముందుకువేస్తే, పాతాళపురికి తీసుకుపోయే అగాధమైన లోయ యెదట చూసినట్లు వులికిపడ్డాడు! అతను కొన్ని క్షణాలు ఆగి, యేమీ మాట్లాడకుండా నిశ్శబ్దంగా వెళ్ళిపోయాడు.

అమలుని ఈ అపూర్వప్రవర్తన భావమేమిటో ఆమెకు బొత్తిగా అర్థంకాలేదు. ఆమె స్తబ్ధుగా కూర్చుని, అతని గమనం చూస్తూవుంది.

11

భూపతి మరునాడు మళ్ళీ పడకగదికి వెళ్ళి చారును పిలిచి అమలునికి మంచి సంబంధం వచ్చింది." అని చెప్పాడు. చారు అన్యమనస్కురాలుగా వుంది. "ఏమిటా వచ్చిందీ?"

"సంబంధం!"

"ఏం, నేను నచ్చలేదా!"

భూపతి బిగ్గరగా నవ్వి – "నీవు నచ్చావో లేదో యింతవరకు అమలుని అడిగి చూడలేదు. ఒకవేళ నచ్చినా, నాహక్కును అంతత్వరగా వదులుకోబోవటంలేదు"అన్నాడు.

"అబ్బ, అలా అవాకులు చవాకులు మాట్లాడతా రేమిటి? మీకోక మంచి సంబంధం వచ్చిందని స్వయంగా చెప్పితిరి!" అని చెపుతుండగానే ఆమెమోము యెర్రవారింది.

"అలా అయితే పరుగెత్తుకుంటూ వచ్చి నీకే చెప్పాలి మెచ్చి మేకతోలు కప్పుతావని!"

"అయితే, మరి అమలునికా మంచి సంబంధంవచ్చింది! మంచిదే, శుభస్య శీఘ్రం! కాయపడండి!"

"రఘునాథబాబు వకీలు, వారే తమ పిల్లను అమలునికిచ్చి పై చదువులకు అమలుని విదేశాలకు పంపుకుంటామని వరమానంనుంచి వరమానం పంపారు!"

చారు చకితురాలై – "విదేశాలా?" అంది.

"అవును!"

"అమలు విదేశాలు వెళ్లుతాడా! బాగుంది మంచిదే! మీరొకసారి కదిపి చూడండి!"

"ముందుగా నీవొకపర్యాయం నచ్చజెప్పటంమంచిది!"

"నేను లక్షసార్లు చెప్పిచూశాను. ఇక్కడ నామాట చెవిని పెట్టేది యెవరు! నా వల్లకాదు!"

"పెళ్ళికి వొప్పుకోడనిపిస్తుందా?"

"యీవరకు చాలాసార్లు ప్రయత్నించి చూశాను. సమ్మతిస్తేనా!"

"కాని ఇవ్వాడు ఈ సదవకాశం చేజారిపోనివ్వటం మంచిదికాదు. నేనూ అప్పుల్లో మునిగివున్నాను. పూర్వం మాదిరి అమలుని ఇంట్లో వుంచుకుని, చదువు సంధ్యలు చెప్పించటం కష్టమనుకుంటే మో!"

భూపతిబాబు అమలుని పిలిపించి – "వర్ధమాన వకీలు రఘునాథబాబు నీకు పిల్లనిస్తామని కబురుచేశాడు. పెళ్ళి కాగానే, నిన్ను చదువుకు విదేశాలు పంపుతామనికూడా చెప్పారు. నీ ఉద్దేశమేమిటి?" అని అడిగాడు.

"మీకు సమ్మతమైతే, నాకేమీ అభ్యంతరంలేదు."

అమలుని జవాబుకు భూపతి, చారు యిద్దరూ చాల ఆశ్చర్యపడ్డారు. అమలుడు ఒకమాత్రాన సమ్మతిస్తాడని ఎవరూ వూహించలేదు.

చారు తీవ్రస్వరంతో పరిహాసంచేస్తూ "యివాళ అన్నాయి సమ్మతి కావటమే తడవు, తల యెగరవేశావు, ఆహా! మీ సోదరుని వినయవిధేయతలు చూడండి! యింత కాలంనుంచి అన్నాయిమీద యీ భక్తి యేమైపోయింది మరిదీ!" అంది.

అమలుడు మారు పలకకుండా, నవ్వటానికి ప్రయత్నించాడు.

అమలుడు మూగనోము పట్టటంచూసి, చారు అతన్ని హెచ్చరిస్తున్నట్లు ఆవేశంతో "బాబూ, నాకేపెళ్ళి చేసుకోవాలని వుందని చెప్పరాదూ, మధ్యలో సాకు అన్నాయి అనుమతి దేనికి?" అంది.

భూపతి మందహాసంచేస్తూ "అమలుడు యిన్నాళ్ళ నుంచి తోడికోడలు పేరుబెంచే, నీ కెక్కడ యీర్ష్య కలుగు తుందోనని కాదంటున్నాడులా వుంది!" అన్నాడు.

అనూటకు చాపుమోము ఆరక్తమయింది. ఆమె గోలపెడుతూ "నాకు యీర్ష్యా! యెప్పటికీ కలగదు. మీరు అలా నూట్లాడటం చాలా అన్యాయమంటాను" అంది.

"అనుగో చూడు, నేను భార్యతోకూడా పరిహాస మాడకూడదట!"

"కాదు. యిలాంటి పరిహాసమంటే నాకు గిట్టదు."

"సరే, మహాపరాధం జరిగింది; మన్నించు. అయితే మరి, వివాహవిషయం స్థిరపరుచు కున్నట్టేనా?"

అమలుడు "అవును" అన్నాడు.

"పిల్ల మంచిదో, కాదో చూసేదాకా కూడా ఆగ లేవా మరిదీ! నీవు యిలాంటిస్థితిలో వున్నావని సూచన ప్రాయంగానైనా చెప్పలేదేం!" అంది.చారు.

"అమల! పిల్లను చూడాలనివుంటే అందుకు ఏర్పాటు చేయవచ్చు. పిల్ల చక్కనిచుక్క అని విన్నాను" అనిచెప్పాడు భూపతి.

"లేదు. అలాంటి లాంఛనాలతో యేమీ పనిలేదు."

"పెద్దగారి మాటవినండి ఈ విడ్డూరం యెక్కడైనా వుందీ! పిల్లను చూసిరాకుండానే పెళ్ళా! వీరికి యిష్టంలేక పోతే మానె, కనీసం మనమైనా చూడాలిగదా!"

"వద్దు అన్నాయి, పెళ్ళిచూపులతో వృథా కాల హరణం యెందుకు?"

"అక్కడలేదూ, కాలహరణమయితే, హృదయం విదీర్ణమవుతుందికాబోలు! నీవు బాసికంకట్టుకుని నిలుచున్న పాటున బయలుదేరు, లేకపోతే ఆ రాజ్యలక్ష్మిని యెవరైనా తన్ను కెళ్లుతారేమో!"

చాపు వేళాకోళానికి అమలుడు కించిత్తుకూడా చలించ లేదు.

"ఏదేశాలు వెళ్ళటానికి లోపల్లోపల యింత తహతహ లాడిపోతున్నావు యెందుకు? ఇక్కడ నిన్ను యెవరు కట్టివేసి, ఆపబోతున్నారు! నూటు, బూటువేసి దొరకానిదే, ఈకాలపు కుర్రకారుకు సంతృప్తికలగదు! మరిదీ, అక్కడనుంచి వచ్చినాక, మాలాంటి శ్యామవర్ణులను గుర్తుపట్టగలవా?"

"అయితే విదేశాలు వెళ్ళిన ఫలితమేముంది!" అని, జవాబిచ్చాడు అమలుడు.

భూపతి నవ్వి – "నలుపు మరవటానికేగదా విదేశాలు వెళ్ళేది? అంత భయమెందుకు చారూ, శ్యామవర్ణోపాసకుణ్ణి నేనువుండగా!" అన్నాడు.

భూపతి ప్రసన్నచిత్తుడై, వెంటనే వర్ధమానం వుత్తరం వ్రాశాడు.

లగ్న నిశ్చయమయింది.

12

ఈలోపు భూపతి పత్రిక ఆగిపోయింది. దాని ఖర్చు భరించటం భూపతికి తలకుమించిన వ్యవహారమయింది. అతను ఇంతకాలంనుంచీ యేకాగ్రచిత్తంతో, నిమగ్నమైవున్న 'సార్వ

జనీన' మనే విశాల, నిర్మల పదార్థ సాధనకు తృణమాత్రంలో స్వస్తిచెప్పవలసివచ్చింది. అతని జీవితంలోని క్రియాకలాపాలన్నీ గత పన్నెండేళ్ళనుంచీ యాంత్రికమార్గాన అవిచ్ఛిన్నంగా సాగిపోతూ, అకస్మాత్తుగా యాంత్రికతావ్రణ అగాధంలో పడిపోయినట్టుంది. అందుకు భూపతి సంసిద్ధంగా లేడు. తాను తలపెట్టిన ప్రయత్నాలన్నిటికీ అకస్మికంగా అవాంతరం వచ్చిపడింది; యేంచేయాలి? తుచ్ఛార్థులయిన అనాథ బాలురమాదిరి, ఆ కార్యక్రమం తన మొహంకేసి చూస్తూవుంది. చివరికి భూపతి వివశుడై, ప్రజారంగానికి తిలోదకాలిచ్చి, అంతఃపురంలో కరుణామయి, సేవాపరాయణ అయిన స్త్రీ వద్దకు చేరాడు.

కాని ఆమె అప్పుడు మనసులో ఏమాలోచించుకుంటుందనుకున్నారు? 'ఎంత ఆశ్చర్యం! అమలుని పెళ్ళిచేసుకోవటం, మంచిదే! కాని ఇంతకాలానికి మమ్మల్ని విడిచి, పరదేశాలు వెళ్ళుతున్నందుకు అమలునికి చీమకుట్టినట్టు కూడా లేదేం! యింతకాలం కన్న బిడ్డలాపెంచి పెద్ద చేశామనే తలపేలేదు! పారిపోవటానికి కొంచెంసందు చిక్కగానే, మూటాముల్లె సర్దుకు సిద్ధమయాడు. అసలు ఇందుకే ఎదురు చూస్తున్నాడేమో! వైకి ఎంత తియ్యని కబుర్లు చెప్పేవాడు, ఎంతప్రేమ వొలికించేవాడు! మనిషిని గుర్తించగలగటం మాటలుకాదు. అంత చక్కగా వ్రాసే వ్యక్తికి 'హృదయమే' వుండదని ఎవరు కలగన్నారు

చారు తనతో పొల్చుకుని, అమలుని హృదయ విహీనతను నిరసించ ప్రయత్నించింది కాని ఆమె వల్ల కాలేదు. నిరంతరమూ లోలోపల మనోవేదన, తప్తశోలం మాదిరి

ఆమె అభిమానాన్ని అపార్థంచేసి, వ్యాకులపడుతూ వుంది. "అమలుడు తెల్లవారితే ప్రయాణమవుతాడు. అయినా ఒక్కసారి ఇటు మొహం చూపలేదు. దారిద్ర్యమధ్య వేగుతున్న వైమనస్యం తుడిచిపెట్టటానికికూడా తీరిక చిక్కలేదు!"

అమలుడు స్వయంగా వస్తాడు దీర్ఘకాల అమోఘ ప్రమోదాలు, స్నేహము ఇలా తుంచివేయడమా చారు క్షణమూ అనుకునేది. కాని ఎక్కడ వచ్చాడు! చివరికి అమే కబురుచేసింది. "కొంచెం ఆగి వస్తా" నన్నాడు. ఆ జవాబుకు చారు వరండాలోనే చతికిలపడింది. ఉదయంనుంచి మబ్బుపట్టి వుక్కబోస్తూఉంది. చారు నడుములుగా వెంట్రుకలు ముడివేసుకుని, అలసటగా వుండి, విసనకర్రతో విసురుకుంటూ ఉంది. ఇలా చాలాసేపు గడిచింది. క్రమంగా చేతిలోని విసనకర్ర అలానే ఉండిపోయింది. ఆమె హృదయంలోనుంచి ఉన్నట్టుండి అధీరత, దుఃఖము, క్రోధమూ పొంగులు పారుతున్నట్టుగా ఉంది. "అమలుడు రాకపోతే, నాదేం పోయింది!" అని మనసులో అనుకుంటూ వుంది. కాని ఏమాత్రం కాలి సవ్వడి విన్పించినా, మనసు వాకిలికేసి వురకలేస్తూఉంది.

దూరాన చర్చిలో పదకొండు కొట్టారు. భూపతిబాబు స్నానంచేసి, భోజనానికి లేస్తారు. ఇంకా అరగంట వ్యవధి ఉంది. అమలు వస్తేపోను! ఎలాగైనా గాని, ఇద్దరిమధ్య వేగుతున్న నీరవవైమనస్యము తుడిచివేసి తీరాలి! అతన్ని ఇలా పంపగూడదు. సమవయస్కులయిన వదినా మరదుల మధుర సంబంధము అనేకపర్యాయాలు–అలగటం, బ్రతిమాలటం మాటలు మానివేయటం– మళ్ళీవలకరించటం – స్నేహవుత్సా

తాలు చవిచూసింది. పవిత్ర పరామర్శతో నిర్మితమైన లతాని కుంజము ధూళిపాలుచేసి, సునాయాసంగా దూర దేశాలు వెళ్ళ గలడా? కించిత్తుకూడా పశ్చాత్తాపం కలగదా? వదినా మరదుల కన్నీటి బిందువులతో చివరిసారిగానైనా, ఆనుబోదెను తడపడా?

ఆ అరగంట గడిచిపోవస్తూంది. చారు జారుముడిలోని పూగుత్తి తీసి, వ్రేలికి మెలిపెడుతూ, విన్నపూంది. యెంత ప్రయత్నించినా కన్నీరు నిలవరించుకోలేకపోయింది. అంతలో నౌకరువచ్చి 'అమ్మగారూ, బాబుగారికి ఎొకకొబ్బరి బొండాము కావాలి!" అన్నాడు. చారుకొంగునుంచి తాళంచెవులగుత్తి విప్పి వాడిముందు విసిరివేసింది. నౌకరు ఆశ్చర్యపడి, చెవులు తీసుకుపోయాడు. ఆమెకు దుఃఖం కంఠాగ్రమయింది.

భూపతి యథాసమయాన నవ్వుతూ భోజనానికి వచ్చాడు. చారు విసనకర్ర చేతపట్టుకుని వచ్చింది. అమలుడు కూడా వున్నాడు. ఆమె అతని మొహంకేసి చూడలేదు. "వదినా నన్ను పిలిచావా?"

"ఆఁ, ఇప్పుడేమీ పని లేదులే!"

"అయితే వస్తాను, నేను మూటాముల్లె సర్దుకోవాలి!"

చారు దృష్టదృష్టితో అమలుని మొహంవంక చూసి—"వెళ్ళు" అంది.

అమలుడు ఎొకసారి ఆమెవంక చూసి వెళ్ళిపోయాడు.

భూపతి భోంచేసి, కాసేపు చారువద్ద కూర్చుంటాడు. ఇవాళ అతను ఎకౌంట్సుతో సతమతమవుతున్నాడు. అందువల్ల తీరుబాటుగా కూర్చోవటానికి లేనందుకు విసుక్కుని—

"నేను యీపూట యెక్కువసేపు వుండలేను, లెక్కలు చూసుకోవాలి" అన్నాడు. "చారు వెళ్ళరాదూ!" అంది.

ఆమె అలిగిందనుకున్నాడు భూపతి. "నా వుద్దేశం నిలుచున్నపాటున బయలుదేరాలనికాదు. కొంచెం విశ్రాంతి తీసుకు వెళ్ళతాను!". చారుప్రదాసీనంగా వున్నందుకు, చాలసేపు అనుతప్త చిత్తంతో, ఆక్కడే కూర్చున్నాడు. కాని యెలానూ సంభాషణ రక్తికట్టలేదు యెంత ప్రయత్నించినా!

"అమలుడు రేపు వెళ్లుతాడు, కొన్నాళ్ళు నీకు బావుంటుంది.

చాలా మారుమాటాడకుండానే, యేదో తేవాలనే మిషతో మరో గదిలోకి వెళ్ళింది. భూపతిబాబు కొన్ని నిమిషాలు యెదురుచూసి, తనూ బయటికి వెళ్ళాడు.

ఈ నాలుగురోజులకే అమలుడు చిక్కి, సగమయ్యాడని చారు అతన్ని చూడగానే గ్రహించింది. అతని మోము మీద తారుణ్యస్ఫూర్తి అదృశ్యమయింది. అందుకు ఆమెకు సుఖము, వెంటనే దుఃఖమూ కలిగినవి. భావి వియోగమే అతను శుష్కించిపోవటానికి మూలమని, ఆమెకు భవంతకూడా సందేహంలేదు. మరి అమలుని ప్రవర్తన ఇలావుందేమిటి? అతను దూరంగా ఎందుకు తప్పుకుతిరుగుతున్నాడు? అతను కావాలని వీడ్కోలు సందర్భాన్ని ఇంతవిముఖంగా, కటువుగా ఎందుకుచేస్తున్నాడు?

ఆమె పడుకుని యేవో ఆలోచించుకుంటూ, ఆకస్మికంగా త్రుళ్ళిపడి లేచికూర్చుంది. ఆమెకు మండాకిని తలపు కొచ్చింది. 'అమలుడు మండాకినిని ప్రేమిస్తున్నాడేమో! ఆమె

వియోగంవల్లనే అమలుడు ఇలా శుష్కించి- ఛీ! ఛీ! అమలుని మనసు ఇంత కలుషితమైనదా, క్షుద్రమైనదా? పరిణీత మీదికి అతనిమనసుపోతుందా? అసంభవం!' సందేహవిముక్తకావటానికి శక్తిమొద్దీ ప్రయత్నించింది కాని సందేహం ఆమె మనసులో గట్టిగా గూడుకట్టుకుపోయింది.

ఇలానే అమలుడు వెళ్ళేసమయం సమీపించింది కాని మబ్బు విడిపోలేదు.

చివరకి అమలుడువచ్చి కంపించే కంఠంతో- "వదినా, నాకు బయలుదేరేవేళ అయింది. ఇకనుంచి అన్నాయి విషయం నీవు స్వయంగా శ్రద్ధతీసుకోవాల్సి చాల కష్టాల్లో వున్నాడు. నీవువిటా, అన్నాయినిసోదార్చేవారెవరులేరు- మరో మార్గమూలేదు." అని చెప్పాడు.

అమలుడు అన్నాయి చింతాగ్రస్తుడుగా వుంటంచూసి స్వయంగా పరిశోధించి. వాస్తవస్థితిగతులేమిటో గ్రహించాడు. 'భూపతిబాబు ఎలా యేకాకిగా కష్టాలను, విపత్తులను యెదుర్కొంటున్నాడో, యెవరివద్దనుంచి అతనికి ఎలా సహాయం గాని, చివరకు ఓదార్పుగాని లభించటంలేదో, ఏనా భూపతిబాబు యీ విషమసంకటస్థితిలోకూడా తనను ఆశ్రయించుకునివున్న బంధుబాంధవులను ఎలా ఇబ్బందులపాలు గాకుండా చూస్తున్నాడో' ఆలోచించుకుని అమలుడు నిట్టూర్చాడు. తర్వాత చాపువిషయం, స్వవిషయం ఆలోచించాడు. అతని మోము ఆరక్తమయింది. 'ఆషాఢచంద్రుడు, అమావాస్యప్రకాశము'మంటగలవనివ్వు; నేను బారిష్టరునై, అన్నాయికి తోడ్పడగలిగితే ధన్యుణ్ణనుకుంటాను.

రాత్రంతా జాగారంచేసి, చాలా వీడ్కోలుసందర్భంలో యేమి మాట్లాడాలో యోచించుకుంది. హాస్యపూరిత అభిమానము, ప్రసన్న పుత్రీభావంతో రంగరించి ఆమె మనసులోనే శబ్దాలను సునిశితము, సుమధురము నొర్చుకుంది. కాని తీరా సమయానికి పెదవి విప్పలేకపోయింది. "ఉత్తరాలు వ్రాస్తూ వుంటావుగదూ!" అని మాత్రం అనగలిగింది.

అమలు చారుకు సాష్టాంగప్రణామం చేశాడు. ఆమె వొక్క పరుగున గదిలోకి వెళ్ళి తలుపు గడియ వేసుకుంది.

13

భూపతి వర్ధమానలో వివాహం చేయించి, అమలుని విదేశాలు ప్రయాణం చేయించి యింటికి తిరిగివచ్చాడు.

అందరితో తల బొప్పికట్టి, విశ్వాసిపరాయణుడయిన భూపతి మనసులో ప్రపంచమంటే వొకవిధమైన విరక్తి కలిగింది, ఇప్పుడు అతను నలుగుర్నికలుసుకోవటం, సభలు – సమావేశాల్లో పాల్గొనటం అన్నీ యిష్టంతప్పినని. అతను వొకొక సారి 'అన్ని విషయాల్లో ఆత్మవంచన చేసుకున్నాను. నా జీవితంలో సుఖంగా గడపవలసిన కాలం నృధాగా పోయింది. జీవితంలో వసంతకాలం బూడిదలోపోసిన వన్నీరయింది' అని వాపోయేవాడు. మరొకసారి 'వ్రతిక మూలపడటంతో నాకు విముక్తి లభించింది. అన్నీ నా మంచికే!' అనుకునేవాడు. సందెవేళ మసకచీకటి ప్రారంభం కాగానే, పశువులు గూటికి చేరినట్లు భూపతికూడా తన విహారక్షేత్రానికి స్వస్తివాచకం పలికి, అంతఃపురానికి తిరిగివచ్చాడు. 'ఇకను ఎక్కడికీవెళ్ళను;

యిదే నాలోకం; పగలంతా విహారయాత్రలు జరిపే పడవ నౌక భగ్నమైంది. ఇప్పుడు యథాస్థానానికి చేరగలిగానా; విముక్తి దొరికింది' అని మనసులో అనుకున్నాడు.

భూపతిబాబు మనసులో ఒక సంస్కారం జతించుకు పోయివుట్టుంది. భార్యను వశపరచుకోటానికి ప్రయత్నించ నక్కరలేదు; భార్య ధృవనక్షత్రం మాదిరి స్థిరంగా ప్రజ్వలిస్తూవుంటుంది. అది గాలికి ఆరదు, తైలంతో పనిలేదు; బాహ్య ప్రపంచంతో తల బొప్పి కట్టివచ్చినా, అంతర్పురంలోకూడాయెక్కడైనా వగుళ్ళు యిచ్చి వేమో, పరిశీలించి చూద్దామనే తలపే లేదు అతనికి.

సందెచీకటి పడుతుండగా భూపతి వర్ధమానపుంచివచ్చి భోజనం ముగించుకొని తీరుబాటుగా కూర్చున్నాడు. అమలుని పెళ్ళి, నిదేశయాత్రను గురించి విపులంగా వినాలని చారు కుతూహల పడుతూఉంటుందని, త్వరగా గదిలోనికి వెళ్ళాడు. గదిలో మంచంమీద పడుకుని హుక్కా గొట్టము నోట్లో పెట్టుకుని బాగా త్రాగుతున్నాడు. పనిపాటలు తెములక కాబోలు, చారు యింతవరకు లోనికిరాలేదు. హుక్కాలో తంబాకు అయిపోయి భూపతి కునికిపాట్లు పడుతున్నాడు. మధ్యలో నిద్రాభంగమై వులికిపడి లేచి కూర్చుని, 'చారు యింకా రాలేదేమిటి' అనుకునేవాడు. చివరకు ఆతను నిబ్బరంలేక, చారును రమ్మనికబురు చేశాడు.

చారు కుతూహలంతో ప్రశ్నలవర్షం కురిపిస్తుందని భూపతి నిరీక్షిస్తున్నాడు. కాని ఆమెయేమీ అడగలేదు. అందుకు భూపతి కొంచెం దుఃఖితుడయాడు. 'చాడుకు అమలుడంటే

స్నేహభావం లేదా? అమలు ఇక్కడ వున్నంతకాలమూ, అతనితో ఆడుతూపాడుతూ వుండేది. వెళ్ళిపోగానే అతనివల్ల ఇంత ఉదాసీనత్వమా!' అని ఆలోచించసాగాడు. ఆమె విపరీత ప్రవర్తనకు అతని మనసు చివుక్కుమంది. 'అయితే చారు హృదయం గంభీరమైనదికాదా! ఆమెకు తెలిసింది ఆమోదప్రమోదాలు, ఆటపాటలేనా! ఆమె హృదయంలో స్నేహవాత్సల్యాలకు తావులేదా? స్త్రీలు ఇలా అనాసక్తులుగా ఉండటం మంచిదికాదు.'

చారు – అమలు స్నేహానికి భూపతి చాలా సంతోషపడేవాడు. వాళ్ళ బాల్యచేష్టలు, సలహా సంప్రదింపులు, అలగటం, ప్రతిమాలటం, అన్నీ అతనికి కుతూహలం కలిగించేవి. అమలునికి ఎప్పుడేమి కావాలో తగు శ్రద్ధ తీసుకుంటున్న ఆమె సుకుమార సహృదయతకు భూపతి మురిసిపోయేవాడు.

'ఇదంతా నటనేనా! హృదయంలో స్నేహమమత్వాలకు తావేలేదా! ఆమెకు హృదయమనేది లేకపోతే, నాకింకా ఆశ్రయమెక్కడ లభించను?' అని భూపతి పరిపరి విధాల ఆలోచించసాగాడు.

భూపతి ఆమెను పరీక్షించాలని నెమ్మదిగా ప్రసంగంలోకి దించాడు. "చారూ! ఈమధ్య నీ దేహస్వాస్థ్యం బాగానే ఉంటుందికాని నీ మనసు స్వస్థతగా వున్నట్టులేదే!" అన్నాడు

"లేదు, బాగానేవుంది" అన్నది ముక్తసరిగా.

"అమలుని పెళ్ళి జరిగిపోయింది–"అని చెప్పి, భూపతి వూరుకున్నాడు. ఆమె సమయోచితంగా మాట కలపాలని

ప్రయత్నించింది కాని నోటమాటరాక, స్థాణువుమాదిరి మెదలకుండా కూర్చుంది.

భూపతి ఏ నిమయాన్నీ అంతగా పట్టించుకోడు. కాని అమలుని యెడబాటుకు అతని మనసు ఖేదపడింది. అందువల్ల చారు ఉదాసీనతకు అతను నొచ్చుకున్నాడు. తన మాదిరే వ్యధ చెందుతున్న చారుతో అమలుని విషయం మాట్లాడి, హృదయభారాన్ని తగ్గించుకోవాలని అతని సంకల్పం. "పిల్ల అందంగావుంది-చారూ, నిద్రపోతున్నావా ?"

"పాపం అమలు వొంటరిగా వెళ్ళాడు. వెళ్లుకూర్చోగానే, పిల్లలమాదిరి వెక్కి వెక్కి యేడ్చాడు. అది చూసి ఈ వృద్ధాప్యంలో నేనూ కన్నీరు ఆపుకోలేకపోయాను. అదే పెట్టెలో కూర్చున్న తెల్ల వాళ్ళకు పురుషులు కంటతడిపెట్టటం అబ్బురంగా వుంది!"

చారు దీపం పెద్దదిచేసి, మంచంమీద పక్కకు వొత్తిగిలి పడుకుంది. తర్వాత అకస్మాత్తుగా లేచి, బయటికి వెళ్ళింది. భూపతి ఉలిక్కిపడి,-"వొంట్లో యేమీ బాగాలేదా చారూ!" అని అడిగాడు.

యేమీ సమాధానంరాక, దగ్గరవరండాలో కుమిలి యేడుస్తున్న శబ్దంవిని, ఆదరాబాదరా పరుగెత్తుకుంటూ వచ్చాడు. చారు గచ్చుమీద బోర్లా పడుకుని వొంగి పొరలే దుఃఖాన్ని నిగ్రహించుకోటానికి ప్రయత్నిస్తూంది. ఆశ్చర్యోద్వేగం చూసి, భూపతి నిర్విణ్ణుడయాడు. "చారును నేను సరిగా అర్థం చేసుకోలేదా! ఆమె నావద్దకూడా హృదయవేదన వెలిబుచ్చటానికి యిష్టపడలేదు! ఆమె స్వభావం అంత గంభీర

మైనదా? యిలాంటివారి ప్రేమతోపాటు వారివేదనకూడ అత్యధికమైనది కావచ్చు!" భూపతిబాబు లోలోపల బాగా ఆలోచించుకుని, సాధారణ స్త్రీలమాదిరి చారు ప్రేమ బయటికి పొంగేదికాదని అర్థంచేసుకున్నాడు. పూర్వమెన్నడూ ఆమెలో అంతటి ప్రేమోద్వేగాన్ని చూడలేదు. ఆమె ప్రేమ స్రోతస్సు ఆంతరంగికమైనదని యివాళ విస్పష్టంగా బోధపడింది. స్వతహా భూపతి ప్రేమ వ్యక్తపరచటంలో నిపుణుడు కాదు. అందువల్ల భార్య స్వభావంలోకూడా, గంభీరమైన ఆంతరంగిక హృదయావేగం వున్నదని గ్రహించి, అతనికి వొకవిధమయిన సంతృప్తి కలిగింది.

భూపతి చారువద్ద కూర్చుని, నెమ్మదిగా ఆమెశరీరం నిమురసాగాడు. ఆమెను యెలా వోదార్చాలో అతనికి తెలియదు. యెన్నడైనా అంధకారంలో శోకం దిగమ్రింగాలనుకునేటప్పుడు, అక్కడ మరోసాక్షి వుండటం, వారికి రుచించదని మాత్రం భూపతికి తోచలేదు.

14

భూపతి పత్రికకు వుద్వాసనచెప్పి, భావిపథకం వొకటి మనసులో రూపొందించుకున్నాడు. యెలాంటిదురాశలకులోను కాగూడదు; చారు చదువుసంధ్యలతో, అచ్చట ముచ్చట్లతో, గార్హస్థ్య ధర్మనిర్వహణలో జీవితం వెళ్లబుచ్చాలనిమనసులో ప్రతిజ్ఞ చేశాడు 'గార్హస్థ్యసుఖము సుఖరము,మధురమైనది' నిత్యనూతనమైశాకపవిత్రము,నిర్మలమూఅయినది అది అసహజ ప్రాప్తసుఖంతోనే నా జీవితగృహంలో వొక మూల సందె

దీపం వెలిగించి, అఖండ శాంతివాతావరణం సృష్టించుకుంటాను.' అని ఆలోచించుకున్నాడు. సరస సల్లాపాలు, హాస్యాలాపాలు, కులాసాకబుర్లు - వీటికి పెద్ద ప్రయత్నమేమీ అక్కరలేదని భావించాడు. కాని తీరా సమయానికి ఆ సుఖం అనుకున్నంత తేలికగా లభించేదికాదని తెలిసింది. వెల చెల్లించి కొన వీలులేని ఎన్నువు, అప్రయత్నంగా లభిస్తే తప్ప, మరో విధంగా సాధించగలగటం దుర్లభం!

చివరికి భూపతి, ఎలానూ చారుతో ఆత్మీయతను పెంపొందించుకోలేకపోయాడు; అందుకు కానే దోషినని నిర్ణయించుకున్నాడు. పది పన్నెండుసంవత్సరాలపాటు సంపాదకీయాలు వ్రాస్తూ, భార్యతో ఎలా సంభాషించాలోకూడా మరిచిపోయే దుస్థితిలోపడ్డాడు. సందెదీపాలు పెట్టగానే అతను పనిమాల యింటికి చేరుకున్నాడు. దంపతులు ముక్తసరిగా ఒకటి రెండు మాటలు మాట్లాడుకుంటారు కాని తర్వాత విషయం ఎవరికేమీ పాలుబోవటంలేదు. తనచేతకానితనానికి, భార్య యెదట చాల సిగ్గుపడేవాడు. భార్యతో కులాసాగా కబుర్లుచెప్పటం యెంత తేలిక అనుకున్నాడో, ఇప్పుడు అంత కష్టంగా తోచింది! ఇంతకంటె, సభల్లో ఉపన్యసించటం చాల సులువు!

దీపాలుపెట్టినాక, సరససల్లాపాలతో ప్రొద్దుపుచ్చాలని సంకల్పించుకున్న కాలం గడవటం, ఒక సమస్యగా తయారై కూర్చుంది. కొంచెంసేపు ప్రయత్నించి, మౌనంగా కూర్చుని యిక్కడనుంచి లేచివెళ్ళటం ఉత్తమం అనుకునేవాడు. కాని వెళ్ళిపోతే చారు ఎలా అర్థంచేసుకుంటుందోనని కదలలేక

పోయేవాడు. అకస్మాత్తుగా 'పేక ఆడదామా?' అనేవాడు. చారు మార్గాంతరంలేక, తలయెగరవేసి యిష్టంలేకపోయినా పేక తెచ్చేది. ఆమె మాటమాటకూ తప్పులాడి, ఓడిపోయేది. యిలా పేకాట యెవరికీ సంతోషం కలిగించేదికాదు.

భూపతి తీవ్రంగా ఆలోచించి ఒకనాడు– "చారూ! నీవు బొత్తిగా ఒంటరిదానివి అయావు. మందాకినిని పిలిపిద్దామా?" అన్నాడు.

ఆపేరు వినినవడగానే, చారుకు చుర్రుమంది. "వద్దు, ఆమెతో నాకేమీ అవసరంలేదు."

ఆమె జవాబుకు భూపతి నవ్వి, సంతుష్టుడయ్యాడు. లోలోపల! సతీసాధ్వులు, సతీధర్మ మర్యాదను యేమాత్రం అతిక్రమించటం జరిగినా, ఓర్వనహించలేరని అనుకున్నాడు.

చారు మొదటి విద్వేషతరంగము శాంతించినతర్వాత, 'ఒకవేళ మందాకిని వారిని కొంతవరకు ప్రసన్నుల్ని చేయగలదేమో!' ననుకుంది. భర్తవాంఛించే మానసికసుఖం చేకూర్చలేకపోతున్నందుకు, ఆమె చాలఖేదపడుతూవుంది. భర్తబాహ్య ప్రపంచంతో సంబంధం తెంచుకుని, సమస్తజీవితానందం తననుంచే పొందాలని ప్రయత్నిస్తున్నారు; వారి తదేకనిష్ఠకు, తన హృదయదైన్యానికి ఆమె అకస్మాత్తుగా భీతిల్లింది. 'ఇలా ఎంతకాలం సంసారం దొర్లుతుంది? వారు మరో వ్యాసంగం ఎందుకుకల్పించుకోరు? మరోపత్రిక పెట్టకూడదూ!' అని ఆలోచించేది. నిజానికి వారిమనసు రంజింపచేయటానికి ఏమీ అభ్యసించనక్కరలేకపోయింది; భర్తయేవిధమైనపరిచర్యను, సుఖాన్ని తననుంచి ఆశించలేదు. అలాంటి అవసరానికి అనుగుణ్యంగా

నైనా ఎప్పుడూ తనను తీర్చిదిద్దలేదు. ఇవాళ వారు అకస్మా
కంగా తన అవసరాలన్నీ చారుద్వారా తీర్చుకోవాలనుకుంటు
న్నారు. యిలాంటిస్థితిలో ఆమెకు అంతా అయోమయంగా
వుంది. భర్తకు ఏమికావాలో, ఎలా వారికి సంతృప్తికలుగు
తుందో, ఆమెకు సరిగా తెలియలేదు. ఒకప్పుడు తెలిసినా,
ఇప్పుడు అది ఆమెశక్తిని మించిపోయింది.

భూపతి నెమ్మదిగా ఒకొక్క అడుగు ముందుకువస్తే
చారుకు ఇంత కఠిన సమస్యగా తయారయేది కాదేమో! కాని
అతను వొక్కసారి తలుపుతీసి, రిక్తభిక్షాపాత్ర ఆమె ఎదుట
వుంచాడు. అప్పుడు ఆమె చాల అసమంజస స్థితిలో పడి
పోయింది.

"సరే, నుండాకినని పిలిపించండి; మీ పరిచర్యలకైనా
కొంతసులువుగా వుంటుంది."

భూపతి నవ్వి—"నా పరిచర్యలకా! నాకు మరెవరితో
పనిలేదు చారూ!" అన్నాడు.

"నేను వట్టి నీరస జీవిని, చారును ఏవిధంగానూ సుఖ
పెట్టలేక పోతున్నాను" అనుకుని దుఃఖితుడై, భూపతిబాబు
సాహిత్యచర్చలో నిమగ్నమయాడు. మిత్రులెవరైనా వచ్చి
అతను బంకించంద్రుడు, కెన్నిసను, బైరను యిత్యాదుల
గ్రంథాల్లో తలమునక లవటంచూసి విస్తుపోయేవారు.
మిత్రులు ఈ అకాల కావ్యప్రేమకు యెగతాళి చేసేవారు!
భూపతి నవ్వి—"వెదురుకూడా పుష్పిస్తుంది కాని ఎప్పుడు
పుష్పిస్తుందోమాత్రం చెప్పలేము!" అనేవాడు!

భూపతి ఒకనాడు గదిలోదీపం వెలిగించి, చాల సంకోచిస్తూ "ఏదైనా చదివి వినించనా!" అన్నాడు చారుతో.

"వినించండి!"

"ఏమి వినించేది!"

"మీ యిష్టం!"

ఆమెకు అంత ఆసక్తి లేనందుకు భూపతి మనస్సు తరుక్కుపోయింది. అయినా, అతను ధైర్యంచేసి—"ఒనిసను కవిత్వం అనువదించి వినిస్తాను" అని చెప్పాడు.

కాని, అంతా వృథా అయింది. సంకోచంతో, నిస్త్రాణతో కావ్యపఠనం కుంటువడసాగింది; ఆమెకు విప్పి చెప్పడానికి సరియైన శబ్దాలుకూడా సమయానికి తలపుకు రాలేదు. చివరికి చారు శూన్యదృష్టి గమనించి, ఆమె అన్య మనస్కంగా వుందని అర్థంచేసుకున్నాడు. దీపకాంతితో విలసిల్లుతున్న ఆ గదిలో, ఆ ఏకాంత రాత్రి సమయాన చారుల సినంత నిండుదనం రాలేదు.

భూపతినల్ల ఇలాంటి పొరపాటులే ఒకటి రెండుసార్లు జరిగినవి. చివరికి భూపతి భార్యవద్ద సాహిత్య ప్రసంగం తేవటమే విరమించుకున్నాడు.

15

గట్టిగా దెబ్బతగిలినప్పుడు, నరాలు మొద్దుబారుతవి. అప్పుడు నొప్పికూడా అనిపించదు; అలానే అమలుడు లేని లోటు చారు అనుభవానికి రాలేదు మొదట్లో! కాని రోజులు గడచినకొద్దీ, జీవితం క్రమంగా శూన్యంగా తోచసాగింది.

ఈ దారుణ శూన్యత్వం అవగతంకాగానే, ఆమె మతిబుద్ధి మాదిరి అయింది. బృందావనంనుంచి ఈ యెడారిలో వచ్చి పడ్డానేమిటి అని ఆలోచించసాగింది. కాలచక్రం తిరుగుతున్న కొద్దీ, యెడారి వైశాల్యం పెరుగుతూనే వుంది. యిదివరకు యెడారి వున్నదనికూడా తెలియదు. నిద్రాభంగం కాగానే, గుండె ఆగినంతపని జరుగుతుంది – మొదట తలపుకొచ్చేది అమలుడు లేడని! వుదయం వరండాలో ఆకూ వక్కలు ముందుపెట్టుకు కూర్చున్నప్పుడు, అమలుడు వెనకనుంచి రాడుగదా అని ప్రతిక్షణమూ అనుకునేది. అప్పుడప్పుడు పరాకుగా ఎొకట్టి ఆకులకు ఈనెలు తీస్తేది. కాని హఠాత్తుగా కాంబూలం యెక్కువగా నేవించే మనిషిలేడని జ్ఞప్తికివచ్చేది. భాండాగారంలో అడుగుపెట్టగానే, అమలునికోసం ఫలహారం విడిగా తీసివుంచనక్కరలేదని గుర్తుకొచ్చేది. ఆమె మనసులోని అధీరత అంతఃపురంలో ప్రవేశించి, ఇవాళ అమలుడు కాలేజి నుంచి రాడని తలపుకు తెచ్చేది. నవీనగ్రంథం, నవీన రచన – యెవరిపద్దనుంచీ ఆశించడానికే వీలులేదు. అల్లికపనిలేదు, రచనావ్యాసంగంతో పనిలేదు. విలాసవస్తువులుకూడా తెప్పించి వుంచవలసిన పనిలేదు. ఆమెకు!

చాలు యీ దుర్భర కష్టానికి, చాంచల్యానికి విస్తు పోయింది. అవిశ్రాంత మనోవేదనా భారానికి ఆమె భయపడ సాగింది. "నాకు యెందుకు ఇంత దుఃఖం కలుగుతూవుంది? అమలుడు నాకు యేమంత దగ్గరబంధువు, వానింత బాధపడ టానికి? దాసదాసీలుకూడా నిశ్చింతగా కాలం గడుపుతారు. నాకు ఈ దుస్థితి యేమిటి? ఆ పరమాత్ముడు నన్నెందుకు

ఇలా ఆవదలపాలుచేశాడు?" అని ప్రశ్నించుకుని, అబ్బురపడుతుండేది. కాని ఆమె దుఃఖం లవలేశమూ తగ్గలేదు. అమలుని స్మృతి, ఆమె బాహ్యాభ్యంతరాలలో పరివ్యాప్తమై, ఆమెకు యెక్కడా సుఖమనేది లేకుండా చేసింది.

న్యాయానికి భూపతిబాబు ఆమెను అమలుని స్మృతికి గురికాకుండా చూడవలసింది. కాని ఆ స్నేహశీలి వియోగ వేదనాకులుడై పదేపదే అమలుని జ్ఞప్తికితెచ్చేవాడు. చివరికి ఆమె చుక్కాని గాలికి విడిచిపెట్టింది. అంతర్ద్వంద్వానికి స్వస్తి చెప్పి, నిర్నిరోధంగా పరాజయాన్ని స్వీకరించింది. అమలుని స్మృతి సమాదరంగా హృదయంలో ప్రతిష్ఠించుకుంది. క్రమంగా యేకాగ్రచిత్తంతో అమలుని ధ్యానే కాణాచి అయింది. అతనిస్మృతే జీవితంలో మహా అభిమానపడవలసిన విషయమయింది. యింటిపనులు తెమలగానే దీనికొక వేళ నిర్ణయించుకుంది. గదిలో యేకాంతంగా తలుపులు బిగించుకుని అమలునితో సంబంధం వున్న సంఘటనలన్నిటినీ తలపోసేది; ఒకసారి దిండుమీద బోర్లా పడుకుని అమలుని పలవరించేది. సుదూర ప్రాంతంనుంచి ఈయేమిటి పదినా!" అని పలవరించి నట్టుండేది. చారు అశ్రుసిక్త నిమీలిత నేత్రాలతో 'అమల్, నీవు లోవంతో ఎందుకు వెళ్ళావు? నావల్ల నేమీ నేరంలేదు. నీవు చిరునవ్వుతో చెప్పివెళ్ళితే నేను ఇంతదుఃఖానికి గురి అయేదాన్ని కాదేమో!' నని చెప్పేది. అమలుడు యెదట వుంటే ఎలా మాట్లాడేదో, సరిగా అలానే మాట్లాడేది. 'అమల్! నిన్ను నేను ఒక్కనాటికీ మరవలేను, క్షణక్షణమూ నా స్మృతిపథంలో మెదులుతున్నావు. నా జీవితంలోని శ్రేష్ఠ

వస్తువులు వికసింపజేసిందినీవే! నాజీవితంలోని పుజ్వలభాగంతో ప్రతినిమూ నిన్నే పూజిస్తుంటాను.'

చారు ఇలా సమస్త గృహస్థధర్మాల అధోభాగంలో ఒక సారంగంతవ్వి ఆ నిరాలోక, నిస్తబ్ధ అంధకారంలో అశ్రు మూలా శోభితమైన గుప్తశోకానికి ఒక రహస్యమందిరం నిర్మించుకుంది. అక్కడ తనభర్తకేకాదు, ప్రపంచంలో ఎవరికీ ప్రవేశించేహక్కులేదు. ఆ తావు యెంత గోప్యమైనదో అంత గంభీరమైనది, ప్రియమైనదీను! ఆమె ఈ విధంగా సంపూర్ణ ప్రపంచిక ఛద్మవేషాన్ని త్యజించి, తన రహస్యమందిరంలోనికి నిరావృత ఆత్మస్వరంతో ప్రవేశించేది. అక్కడినుంచి వెలికి రాగానే మళ్ళీ ఛద్మవేషాన్ని ధరించి, ప్రపంచిక హాస్యా లాపాల్లో కర్మకాండలో పాల్గొనేది.

16

చారు యిలా మనస్సుతో వివాదపడటం మాని, తన ఈ గంభీర విషాదంలో కూడా ఒకవిధమైన ప్రశాంతి పొందింది. తదేకనిష్ఠతో భర్తకు పరిచర్యలుకూడా చేస్తూవుంది. భూపతి నిద్రించేటప్పుడు, ఆమె నెమ్మదిగా అతని పాదాలవద్ద శిరస్సు వుంచి, పాదధూళి పాపట్లో అద్దుకునేది. భర్త సేవా శుశ్రూషల్లో కుటుంబ నిర్వహణలో మునిగితేలుతూ కూడా, అతని చిన్నచిన్న అవసరాలను యేమరి వుండేదికాదు. బంధువుల వల్ల, ఆశ్రితులవల్ల యేమాత్రం వుపేక్షజరిగినా, భూపతిబాబు దుఃఖితులవుతారని రవంతలోటు రానిచ్చేదికాదు. యిలా

స్వయంగా పనులన్నీ చేసుకుని, భర్త వుచ్ఛ్వాస ప్రసాదంభుజించి కాలం వెళ్ళబుచ్చుతూ వుంది.

ఈ సేవా శుశ్రూషలతో భూపతికి నవయవ్వనం తిరిగి ప్రాప్తించినట్టుంది; చారుతో ఇంతకాలానికి కొత్తగా వివాహ మయినట్టుగానూవుంది. హోసవరిహోసాలతో, అలంకరకాలతో అతను ప్రపన్నుడై ప్రపంచిక దుశ్చింతలన్నింటినీ వశ్యంకు త్రోసివేశాడు. జబ్బుపడి లేచిన వ్యక్తికి ఆకలి పెరిగిన మాదిరి శరీరంలో భోగశక్తి, వికాస జ్ఞానము, అనుభవం కాసాగిన రీతిగానే, భూపతి మనసులోకూడా యింత కాలానికి ఎంత అపూర్వ ప్రబల భానోద్రేకం కదలబారింది. అతను మిత్రులకు – చివరికి చారుకుకూడా తెలియకుండా కవిత్వప్రవచనం ప్రారంభించాడు. "అష్టకష్టాలకు గురిఅయ్యి, వ్రతిక మూసివేసి ఇంతకాలానికి భార్యను పొందగలిగాను" అని మనసులో అనుకోసాగాడు.

భూపతి ఎంకనాడు–"చారూ, ప్రస్తుతం నీకేమీ వ్రాయటం లేదేం?" అని అడిగాడు.

"నేను మహా వ్రాయగలనుగదూ!"

"నిజంగా చారూ, ఆధునిక రచయిత్రుల్లో నీమాదిరి చక్కని భావ బలుకొద్దిమంది వ్రాయగలరేమో! 'విశ్వ బంధు' వెలిబుచ్చిన అభిప్రాయంతో నేను నూటికి నూరు పాళ్ళూ యేకీభవిస్తా"

"చాల్లెండి, ఎవరైనా వింటే నవ్విపోతారు!"

"ఇదుగో చూడు" అంటూ 'సరోరుహ' వ్రతి ఒకటితీసి భూపతిబాబు, అమలుడు–చారు శైలినిపోల్చి చెప్పసాగాడు.

చారు మోము యెర్రవారి, భూపతి చేతిలోనుండి ఆ పత్రికని లాక్కొని చీరకొరగుమాటున దాచింది. "తోడులేనిదే వ్రాత సాగదు, నెమ్మదిగా నేనూ అలవాటు చేసుకుంటూనూ. అప్పుడు గాని చారుకు ఉత్సాహం కలగదు" అని భూపతి ఆలోచించుకున్నాడు. అతను చాలా గోప్యంగా రచనా వ్యాసంగానికి ఉపక్రమించాడు. నిఘంటువు దగ్గరపెట్టుకుని, చీటికి మాటికి కొట్టివేసి, మళ్ళీ వ్రాస్తూ నిరుద్యోగావస్థను ఎలాగో వెళ్ళబుచ్చుతున్నాడు. ఇంత శ్రమపడుతున్న ఫలితంగా తన రచనలమీద తనకే నమ్మకం, మమత్వం పెంపొందసాగింది. తరువాత ఒకనాడు తనరచన ఎవరిచేతనో కాపీచేయించి, నవ్వుతూ చారు చేతికి ఇచ్చి—"నా మిత్రుడొకడు క్రొత్తగా వ్రాస్తున్నాడు, నా కేమీ తెలియదాయె, ఒకసారి చదివి చూడు ఎలావుందో!" అని, భయ సంభ్రమాలతో బయటికివెళ్ళాడు. చారు తక్షణమే సరళహృదయుడైన భర్త నాటకం గ్రంథించింది!

చారు పేజీలు తిరగవేసి చూచింది. విషయము, శైలి చూసి కొంచెం నవ్వుకుంది. "ఇంతగా భర్తకు పరిచర్యలు చేస్తున్నప్పటికీ, వారు పసిపిల్లల మాదిరి, నేను సమర్పించుకునే అర్ఘ్యాన్ని తోసివేస్తున్నారెందుకో? తన ముఖతః ప్రశంస వినాలని ఈ ఆర్భాటమేమిటో? వారు తన మనసును ఆకర్షించటానికి ప్రయత్నించకుండా ఉంటే, భర్తను పూజించటం తనకు సులభమయే దేమో!" భూపతిబాబు తనను ఎందులోను ఆమెకంటె తక్కువగా భావించకూడదని చారు సంకల్పం!

చారు ఆ రచన మడిచి, గుప్పిట్లో గట్టిగా పట్టుకుని దిండుకు ఆనుకుని దూరంగా చూస్తూ, ఆలోచనా ప్రవాహంలోపడి కొట్టుకుపోయింది. అమలుడూ ఇలానే నూతన రచనలు చదవమని యిచ్చేవాడు.

మరచీటి పడినాక భూపతిబాబు పడకగదికి ఎదురుగా ఉన్న వరండాలో పూలకుండీలు చూస్తున్నాడు. ఆమెను రచన సంగతి హెచ్చరించటానికి ధైర్యం చాలలేదు. చివరికి చారు తనే మాట్లాడింది. "ఇది మీ మిత్రుని తొలి రచనా?"

"అవును!"

"చాల చక్కగా వ్రాశారు. ఎక్కడా తొలి రచన అనిపించలేదు."

భూపతిబాబు చాలప్రసన్నుడై —"మాకు పేరుతో వున్న ఈ రచనమీద తన ముద్ర ఎలా పడాలా?" అని ఆలోచించసాగాడు. క్రమంగా అతని రచనలతో పుస్తకాలు నిండిపోతున్నవి. పేరు ప్రకటించుకోవటానికికూడా ఎక్కువ రోజులు పట్టలేదు.

17

విదేశాలనుంచి యేతారీఖు వుత్తరం వస్తుందో చారు బాగా గుర్తుపెట్టుకునేది. మొదట ఏడెన్‌నుంచి, తర్వాత సూయజ్‌నుంచి భూపతిపేర వుత్తరం వచ్చింది. అమలుడు 'పదిన'కు నమస్కారాలు చెప్పాడు. మాల్టానుంచి వ్రాసిన వుత్తరంలో నమస్కారాలు చెప్పాడుకాని ఆమెపేర వొక్క వుత్తరంకూడా వ్రాయలేదు. చివరికి భూపతివద్దనుంచి వుత్తరా

అన్నీ తీసుకుని, ఎొకటికి రెండుసార్లు చదువుకుంది. కాని మొక్కడా 'ననుస్మరాలు' మినహా, మరొక మాటకూడా లేదు.

చారు ఈ మధ్య కొన్నాళ్ళనుంచి, తాను ఆశ్రయం పొందిన ప్రశాంత విషాద చందువా, అమలుని వుపేక్షతో బొత్తిగా ఛిన్నాభిన్నమై పోయింది. మళ్ళీ ఆమె హృదయంలో ఎొకవిధమైన ద్వంద్వం బయలుదేరింది. గృహస్థ ధర్మనిర్వహణలో మళ్ళీ భూకంపమాదిరి కల్లోలం ప్రారంభమయింది.

భూపతి ఎొకానొకరోజు అర్ధరాత్రి లేచిమూస్తే, చారు మంచంమీద కన్పించేదికాదు. వెదికితే, ఆమె దక్షిణపువేపు తెరచిన కిటికీవద్ద కూర్చునివుండేది! భూపతిబాబును చూడగానే లేచి - "ఇవాళ చాల వుమ్మరంగా వుంది; చల్లగాలికి యిటువచ్చి కూర్చున్నాను!" అని చెప్పేది.

భూపతిబాబు వుద్యోగ్నుడై మంచంవద్ద పంకా లాగించే ఏర్పాటుచేశాడు; అప్పటినుంచి ఆమె ఆరోగ్య విషయంకూడా చాలా జాగ్రత్తతీసుకోసాగాడు. చారు నవ్వి - "నేను చాల హాయిగావున్నాను, మీరు వృథాగా బెంగపెట్టుకుంటారు దేనికి?" అనేది. యీమాత్రం నవ్వుతెచ్చుకోటానికికూడా చారు తన మనోబలాన్నంతా కూడదీసుకోవలసివచ్చేది!

అమలు విదేశం చేరాడు. దారిలో విడిగా తనకు వుత్తరం వ్రాయటం కుదరలేదేమో, స్టీమరు దిగీ దిగటంతో, తనపేర పెద్ద వుత్తరం వ్రాస్తాడని చారు ఆశించింది. కాని ఆ సూచనలేమీ పొడకట్టటంలేదు!

విదేశీ టపా వచ్చేనాడు, యింటిపనులు చూసుకుంటూ తలుగురితో మాట్లాడుతూనే మనసులో విలవిలలాడి పోతుండేది. నీపేర యేమీ రాలేదని యెక్కడ వినవలసివస్తుందోనని భూపతిబాబును అడగటానికి సాహసించలేకపోయేది!

టపా వచ్చేనాడు, ఒకసారి భూపతిబాబు పెళ్ళినడకతో లోనికి వచ్చాడు. చారు విచిత్ర మనఃస్థితిలో వుంది. అతను మునిముని నవ్వులు నవ్వుతూ – "నేనొక వస్తువు తెచ్చాన్సూ చూడూ!" అన్నాడు చారుతో!

ఆమె శరీరం పులకించి త్రుళ్ళిపడింది. చాల సంభ్రమంతో – "యేదీ చూద్దాము!" అంది.

భూపతి ఆవస్తువేమిటో చూపకుండా సరససల్లాపాలతో నూతిన దాంపత్యసుఖం ఆస్వాదించాలని ప్రయత్నించాడు. చారు అధీరురాలై, భూపతి ఉత్తరీయం చాటున దాచుకున్న వస్తువును లాక్కోవాలని ప్రయాసపడుతూంది. "ఇవాళ తప్పక ఉత్తరం వస్తుందని నా మనసు ఉదయంనుంచీ చెప్పేది వృథా అవుతుందా?" అని లోలోపల అనుకోసాగింది. భూపతిబాబు ఆ సరస వాతావరణం అలానే ఉంచాలనే సంకల్పంతో ఆమెకు అందకుండా మంచంచుట్టూ తిరగసాగాడు. చారు అతన్ని వెంబడిస్తూవుంది. చివరకు ఆమె అలసిపోయి, కోపగించుకుని మంచంమీద చతికిలబడింది. నేత్రాలు చెమ్మగిల్లినవి. ఆమె తీవ్ర కుతూహలానికి అతను చాల సంతుష్టుడై తన రచన వొకటి చప్పున ఆమె వొడిలో వేసి–"ఇదుగో తీసుకో, కోపగించవద్దు!" అన్నాడు.

18

చదువు ప్రారంభించటంవల్ల కొన్నాళ్ళదాకా ఉత్తరాలు వ్రాయటానికి అవకాశముండదని అమలుడు భూవతికి వ్రాశాడు. కాని ఎంతకీ రెండు టపాలలో ఉత్తరమేమీ రాక పోయేటప్పటికి, చారుకు సంసారం ముళ్ళపాన్పుగా తోచింది. సందెవేళ భూవతి రాగానే, మాటలమధ్య చారు ఉదాసీనంగా శాంతస్వరంతో "కొలిగ్రాము ఇచ్చి అమలుడు ఎలావున్నాడో తెలుసుకోకూడదూ!" అంది.

"రెండువారాల క్రితమేగదా స్టడీసు మొదలెట్టాలనీ, ఉత్తరాలు వ్రాసే వ్యవధి వుండదనీ అతని దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది!"

"సరే పోనివ్వండి! కాని తావు; ఏమైనా సుస్తీ చేసిందేమో వనుకున్నాను. ఎలానమ్మటం!"

"అదికాదు, జబ్బుచేస్తే తెలియజేసేవాడే! కొలిగ్రాముకు చాల డబ్బవుతుంది!"

"చాలడబ్బు అవుతుందాయేమిటి? నేను యే రెండు మూడు రూపాయలో సరిపోతవనుకున్నాను."

"కాదు కాదు. వచ్చుకాగితానికి తక్కువకాదు!"

"అయితే కష్టమే!"

చారు రెండురోజులు గడిచినాక—"మా చెల్లెలు ఇంకా 'చూంచడా'లో వుంది. మీరు ఎంకసారి వాళ్ళని వలకరించి వస్తే బాగుంటుంది" అని చెప్పింది భూవతితో.

"ఏం జబ్బుగావుందా?"

'కాదు, జబ్బు చేయటంకాదు. మీరు అక్కడికివెళ్ళి చూసివస్తే వాళ్ళు ఎంతసంబరపడతారో మీకు తెలియదూ?"

చాలు బలవంతంమీద, భూపతి బండి చేసుకుని స్టేషనుకు బయలుదేరాడు. దారిలో బండ్లు నిలిచి సందులేకుండా వున్నవి. అందువల్ల చాలసేపు బండి కదలలేదు. అంతలో అతన్ని ఎరిగిన టెలిగ్రాఫు ప్యూను అటువెళ్తూ చూసి భూపతి బాబు పేర వచ్చిన టెలిగ్రాము యిచ్చాడు ! ఫారెన్ టెలిగ్రాము చూసి, భూపతి గుండె దడదడ లాడింది. అమలుడు జబ్బుపడ్డాడేమోనని భయపడుతూ చదివాడు "నేను క్షేమంగా వున్నాను" అర్థమేమిటి ? తిప్పి చూశాడు. జవాబుకు డబ్బు కట్టిన టెలిగ్రాము !

భూపతి బండి వెనక్కు తిప్పించి, ఇంటికివచ్చి టెలిగ్రాము భార్య చేతికి యిచ్చాడు. టెలిగ్రాము చూసి చూడగానే ఆమె మోము వెలవెలపోయింది. "దీనికి అర్థమేమిటో? నాకేమీ తోచటంలేదు" అన్నాడు భూపతి.

భూపతి పరిశోధనచేసి, వివరాలన్నీ సేకరించాడు. చాలు తన నగ తాకట్టుపెట్టి ఆ డబ్బుతో టెలిగ్రాము చేసింది. "ఇంత యిదేమివచ్చింది ? మరొకసారి చెపితే, నేను టెలిగ్రాము చేసేవాణ్ణికదా ! పరిచారకులద్వారా నగ బజార్లో కుదవపెట్టటం, మంచిపని కాదు." మాటి మాటికీ అతని మనసులో మరో ప్రశ్న వుదయించేది "చాలు ఎందుకింత అవివేకంగా ప్రవర్తించింది ?" ఒక అస్పష్టమైన సందేహం అజ్ఞాత రూపంగా అతని హృదయాన్ని పీడించసాగింది. ఆ సందేహం

ప్రత్యక్షంకావటం యిష్టంలేక, మరవటానికి ప్రయత్నించాడుం కాని ఆవేదన అతన్ని వెన్నాడుతూనేవుంది.

19

అమలుని ఆరోగ్యం బాగాఉన్నప్పటికీ, అతను ఉత్తరం వ్రాయడంలేదు. ఇంతదారుణంగా అన్యోన్యతకు ఎలా భంగం కలిగింది. ఆమెకు స్వయంగావెళ్ళి, ముఖాముఖిని అడిగితెలుసు కోవాలనివుంది. కాని మధ్యలో పెద్ద అడ్డంకివుంది సముద్రం. దాటిపోయే దెబ్బకి నిష్కరము నిరుపాయమైన విచ్ఛేదము! సమస్తప్రశ్నలకు, ప్రతిక్రియలకు అతీతంగావుంది ఈ విచ్ఛేదము! చారు తనను సంబాళించుకుని, స్థిమితపడలేకపోయింది. ఇంటిపనులు మూలపడసాగినవి. దాసదాసీలు చేతికి అందిన వస్తువులు ఎత్తుకెళ్ళుతున్నారు. ఆమె దైన్యంచూసి నలుగురూ గుసగుసలాడుతున్నారు. బయట ఇంతజరుగుతున్నా, ఆమె మనలోకంలోలేదు. చారు రానురాను ఆకస్మాత్తుగా త్రుళ్ళి పడేది. మాట్లాడుతూనే మధ్యలోలేచి, ఏకాంతంగా కూర్చుని కన్నీరుకార్చేది. ఎవరైనా ఆమెఎదట, అమలునిప్రస క్తితెస్తే చాలు, మొహాన నెత్తురుచుక్క ఉండేదికాదు.

భూపతిబాబు యిదంతా గమనించకపోలేదు. కల్లో కూడా ఊహించరాని విషయం ఆలోచించవలసి వచ్చింది. ప్రపంచము అతనికి జీర్ణ, శుష్క-వృద్ధునిమాదిరిగా తోచ సాగింది.

ఆనందోన్మేషంలో కళ్లు మూతలుపడిన కొద్దిదినాలు

తలపుకువచ్చి, భూపతిబాబు సిగ్గువడిపోతున్నాడు. అభంశుభం తెలియనివానరం రత్నాన్ని గుర్తించలేదని, శిలాఖండంతో దానిని వంచించటం న్యాయమా? భూపతిబాబు ఇప్పటిదాకా మైమరచిన చారుమూటలు, ప్రేమకలాపాలే ఒక్కొక్కటే గుర్తుకు వచ్చి, అతన్ని 'మూర్ఖుడా' అని కొరడావాతలు పెడుతున్నట్టుంది.

అతనికి హఠాత్తుగా తాను కష్టపడి వ్రాసిన రచనలు జ్ఞప్తికివచ్చి, భూదేవిని ప్రార్థించాడు! అంకుశతాడితమత్తేభం మాదిరి, ఆదరాబాదరా చారువద్దకు పరుగెత్తి– 'నా రచనలు యేవి?' అని అడిగాడు. చారు 'నావద్దఉన్నవి.' అని చెప్పింది. 'తీసుకురా' అన్నాడు భూపతి.

చారు అప్పుడు చేగోడీలువండుతూవుంది భర్తకోసం! "ఇప్పుడే కావాలా?"

"ఆఁ ఇప్పుడేకావాలి!"

చారు భగోణీ దించి, అలమారులోనుంచి రచనలు తెచ్చింది. భూపతి ఆలస్యానికి ఓర్వలేక, ఆమెచేతిలోనుంచి లాక్కుని మండుతున్న పొయ్యిలోవేశాడు. చారు త్వరగా బయటికి లాగటానికి ప్రయత్నిస్తూ– 'యిదేమిపని!' అంది.

భూపతి ఆమె చెయ్యివట్టుకుని గర్జిస్తూ– "వద్దు, తీయవద్దు." అన్నాడు.

చారు నివ్వెరపోయి అలానే నిలబడింది. ఆ రచనలన్నీ కాలి, భస్మమయినవి. చారు అర్థంచేసుకుని, నిట్టూర్చింది. వండే చేగోడీలుమాని, నెమ్మదిగా అక్కడనుంచివెళ్ళిపోయింది.

అతనికి చారుయెదటే తన రచనలు తగలబెట్టాలనిలేదు.

కాని, యెదురుగా మండుతున్న పొయ్యిచూసి, ఎొళ్ళుజై తెలియలేదు. నిబ్బరించుకోలేకపోయాడు. వంచితభర్త కృషి అంతా, వంచకురాలైన భార్య కళ్ళముందరే నిష్ఫలమయింది. అంతా కాలి బూడిదకాగానే, అతని ఆగ్రహం కొంత శాంతించింది. చారు తన అపరాధాలభారంతో ఎలా గంభీరవిషాదంతో నిశ్శబ్దంగా తలవంచుకుని వెళ్ళిందో అతనికి స్మరణకు వచ్చింది! ఎదురుగావున్న భగ్నోపంకచూసి– "నాకు చేగోడీలంటే ప్రాణమని, తనచేతిమీదగా యెంతశ్రద్ధతో వండుతూంది!" అనుకున్నాడు.

భూపతి వరండాలోకివెళ్ళి, ఆలోచించుకోసాగాడు. "యీ అవిశ్రాంతప్రవంచనలను, ప్రయత్నాలను మించి ప్రపంచంలో కరుణాజనకమైన విషయం యేమివుంటుందీ? ఈ వంచనను వంచకురాలి ఛలనామాత్రంగా భావించ వీలులేదు – ఇందుకుగాను, ఆ దురదృష్టవంతురాలు తన విదీర్ణ హృదయంలోని గాఢవేదనను ద్విగుణీకృత మొనర్చుకొని, ప్రతీక్షణమూ తన రక్తాన్ని యెంత ధారపోసిందో!"

మళ్ళీ మనసులో ఆ అబల దుఃఖితనుగురించి "ఈ నటనంతా దేనికి కావలసివచ్చింది? యిన్నాళ్ళనుంచి నేను ఆశించిన ప్రేమ లభించకపోయినా, పల్లెత్తుమాట అనలేదే! నా కాలమంతా సంపాదకీయాలు, ప్రూఫులతో గడిచిపోతూవుంది; నన్ను పథ్యపెట్టటానికి యీ తంతు దేనికి?" అని తలపోయసాగాడు.

అప్పుడు భూపతి తన జీవితాన్ని, చారుజీవితంనుంచి వేరుచేసి, డాక్టరు అసాధ్యవ్యాధిగ్రస్తుడైన రోగిని చూసినట్లు,

నిస్సంపర్క వ్యక్తి మాదిరి పరిశీలించసాగాడు. బలీయమైన ప్రపంచం నలుదిక్కులనుంచీ దుర్బల నారీహృదయాన్ని పీడిస్తూ వుంది. స్వీయగాధ చెప్పుకోదగిన వ్యక్తిగాని, భాషారూపంలో వ్యక్తపరచవలసిన విషయంగాని, హృదయం విప్పి, దుఃఖం వెళ్లబోసుకుని హృదయాన్ని తేలికపరచుకునే తావుగాని లేదు – అయినా యీమె, అప్రకాశ్యము, అపరిహార్యము, అప్రతివిధేయమూ అయి, క్షణక్షణ ప్రవర్ధమానమయ్యే దుఃఖభారం వహిస్తూ, స్వస్థచిత్తులైన యిరుగుపొరుగు స్త్రీల మాదిరి యథాప్రకారం ఇంటిపనులు చక్కబెట్టుకోవలసి వస్తూంది!

భూపతి పడక గదిలోకి వెళ్ళాడు, కిటికీ చువ్వలు పట్టుకుని. చారు శుష్కనేత్రాలతో రెప్పవేయకుండా వెలుపలికి చూస్తూవుంది. అతను నెమ్మదిగా ఆమె వెనుకకు వెళ్ళి నిలబడ్డాడు – మెదలకుండా ఆమె తలమీద చేయివేసి పూరుకున్నాడు.

20

మిత్రులు భూపతిని "యివేళ యేదో విశేషంవుండే చాల హడావుడిగా వున్నావు!" అన్నారు.

"పత్రిక వొకటి—"

మిత్రుడు మధ్యలోనే అందుకున్నాడు. "యిల్లూవాకిలి అంతా పత్రికతో చుట్టి గంగపాలు చేద్దామని నిశ్చయించుకున్నావా?"

"అదికాదు, నేనుగా పత్రిక పెట్టటంలేదు!"

"మరి యెవరట?"

"మైసూరునుంచి కొత్తగా ఒక పత్రిక వెలువడుతుంది. దానికి నన్ను సంపాదకునిగా వుండమన్నారు."

"అయితే, యిల్లూ వాకిలి వదిలిపెట్టి మైసూరు ప్రయాణం తలపెట్టావన్నమాట! చారుకూడా వస్తుందా?"

"లేదు, బంధువులందరూ యిక్కడే వుంటారు."

"యింతకూ నీకు సంపాదకీయాల పిచ్చి వదల్లేదు!"

"మానవమాత్రుణ్ణి భాయీ! మనిషికి యేదోవొక పిచ్చిలేనిదే బ్రతికేది యెలా?" అన్నాడు భూపతి.

♦ ♦ ♦

భూపతి వెళ్ళేటప్పుడు – "మళ్ళీ యెప్పుడు వస్తారు?" అని అడిగింది చారు.

"నీకువొంటరితనంభారమనిపించినప్పుడు, నాకుత్వాయి. నేను బయలుదేరి వస్తాను."

భూపతి గుమ్మందాకా వెళ్ళాడు. చారు హఠాత్తుగా పరుగెత్తుకువెళ్ళి, అతనిచేయి పట్టుకుని – "నన్ను వొంటరిగా విడిచి వెళ్ళకండి. నన్నుకూడా తీసుకు వెళ్ళండి!" అంది.

భూపతి నివ్వెరపడి, ఆమె మోమువంక చూస్తూ వుండిపోయాడు. పిడికిలి బిగువు తప్పి, అతని చేతిమీదనుంచి చారుచెయ్యి జారిపోయింది. అతనుచారుకు కొంచెందూరంగా వెళ్ళి వరండాలో నిలబడ్డాడు.

అమలుని విమోహగస్మృతి నలుదిక్కులా గ్రసింప జూస్తున్న ఈ ఇంట్లోనుంచి దావానలంలో చిక్కుపడ్డ లేడివలె

చారు బయటపడ చూస్తుందని భూపతికి వెంటనే స్ఫురించింది. "కాని నా విషయం ఈమె ఒక్క-పర్యాయమైనా ఆలోచించిందీ! నేను యెక్క-డకువరుగెత్తాలో! నిరంతరం హృదయంలో వరులను ధ్యానించే స్త్రీని, దూరప్రాంతం వెళ్ళినా, మరవటానికి అవకాశం లభించదు. నిర్జన బంధువిహీన ప్రవాసంలో కూడా నిత్యమూ యీమెకు తోడ్పడుతూ ఉండాలి. పగ అంతా చాకిరిచేసి యింటికి వచ్చినప్పుడు సందెవేళలు ఆ నిస్తబ్ధశోకాకులస్త్రీపల్ల యెంత భయంకరంగా వుంటవి. హృదయంలో శవభారం వహిస్తూవున్న ఆమెను నా హృదయ సమీపాన ఎంతకాలమనిబంధించివుంచగలను? నిత్యమూ ఎంత కాలం ఇలాజీవించటం? ఆశ్రయగృహము విరిగి కూలిపోయింది. ఆకలప, రాళ్ళు, పెంకులుకూడా ఎక్క-డివక్క-డ విడిచిపెట్టి పోవటానికి నోచుకోలేదునేను. ఆ బరువు నెత్తిమీద పెట్టుకునే వెళ్ళాలా?" అని లోలోపల అనుకోసాగాడు భూపతి.

అతను చారువద్దకువచ్చి "కాదు, ఇక నావల్లకాదు" అన్నాడు.

తృణమాత్రంలో ఆమె మొహాన నెత్తురుచుక్క లేదు. ఆమె మోము కాగితంమాదిరి తెల్లబడి, శుష్కించిపోయింది. చారు మంచంపట్టె పట్టుకుని అతి శ్రమమీద నిలబడగలిగింది.

భూపతి వెంటనే "పద చారూ! వెళ్దాం" అన్నాడు.

"వద్దులేండి!" అంది చారు.

ఒ కే రా త్రి

సురబాల, నేనూ ఒక బళ్ళో చదువుకున్నాము, జతగా దాగుడుమూత లాడాము! తరచుగా వారింటికి కూడా వెళ్ళుతుండే వాణ్ణి. సురబాల తల్లికి నేనంటే, అమిత వాత్సల్యం! అప్పుడప్పుడు మా ఇద్దరినీ ఒకచోట నిలబెట్టి, మావంక రెప్పవేయకుండా చూస్తూ—"చక్కని ఈడుజోడు" అంటుండేది.

అప్పటికి చాలా చిన్నవాణ్ణి. కాని ఆమాట అర్థం చేసుకోవటంలో నేనేమీ పొరపడలేదనుకుంటాను. కారణం, చిన్నతనంనుంచీ సురబాలమీద, ఇతరుల కెవరకూలేని ప్రత్యే కాధికారం నాకు ఉందనే అభిప్రాయం మనసులో స్థిరపడి పోయింది. ఆ మైకంలోపడి, యిష్టారాజ్యంగా ఆమెమీద పెత్తనం చలాయించాను ఒకవేళ ఆమెకు అన్యాయం జరిగి వున్నా, అందులో ఆశ్చర్యం పడవలసిందేమీ లేదు. కాని సురబాల ఎంతో సహనంతో నా ఉత్తరువులన్నిటినీ తు. చ. తప్పకుండా పాటించేది. అలా పాటించనప్పుడు నేను విధించే శిక్షను అంగీకరించేది! ఆ పేటలో వారంతా ఆమె చక్కదనాన్ని పొగుడుతుండేవారు. కాని నాలాంటి పెంకెఘటం వద్ద దానికి విలువ ఏముంటుంది? సురబాల నేను చెప్పినట్లు

నడుచుకోవటానికే గడ్డమీద పుట్టిందనుకుని, ఆమెను ఒక లెక్కగా చూసేవాణ్ణికాదు.

మాతండ్రిగారు ఆవూరు జమీందారుగారింట్లో పైయెత్తున అన్నిపనులూ చూస్తుండేవారు. నాకు వ్రాత కుదిరి నాక, కొన్నాళ్ళు జమీందారీ ఆఫీసులో పనిచేర్పి, ఎక్కడైనా గుమాస్తాగా పెట్టాలని తండ్రిగారి ఉద్దేశం! కాని నాకు ఆమాటవింటేనే, లోలోపల చిరాకుగా ఉండేది. మాపేట లోని నీలిరతను కలకత్తా పారిపోయి, అక్కడే చదువుకుని, ప్రస్తుతం కలెక్టరు పర్సనలు అసిస్టెంటుగా పనిచేస్తున్నాడు. నా జీవితానికికూడా అదే ఆదర్శమని చెప్పవచ్చు! పర్సనలు అసిస్టెంటును కాకపోతే మానె, కనీసం కోర్టు హెడ్‌క్లర్కు నయినా అవుదామని మనసులో సంకల్పించుకున్నాను.

మా తండ్రిగారు కోర్టుసిబ్బందికి విశేషంగా చేసే ఆదర సత్కారాలు నాకు వూహ తెలిసినప్పటినుంచి చూస్తున్నాను. పండుగ-పబ్బాలకు కాయగూరలు, పండ్లుఫలాలు కానుకలతో వారిని అర్చించటం నాకళ్ళారా చూశాను. అందువల్ల కోర్టు బిళ్ళబంట్రోతుకూడా నా మనసుకు సన్మానపాత్రుడుగా తోచాడు. నిజానికి వీరు మన దేశానికి దైవసమానులు. ముప్పయిమూడు కోట్ల దేవతలకు వీరు మారురూపమని చెప్పవచ్చు!

నేనుకూడా నీలరత్నను తారాకాణంగా తీసుకుని, ఒకే నాడు వీలుచిక్కగానే కలకత్తా వుడాయించాను. ముందు మావూరివారు పరిచయస్తులుంటే, అక్కడకి వెళ్ళాను. ఆతరు

వాత మా తండ్రిగారుకూడా కొద్దిగా డబ్బుపంప నారంభించారు; క్రమంగా చదువు సాగుతూవుంది.

మధ్యమధ్య సభలకు, సమావేశాలకు వెళ్లుతుండేవాణ్ణి. దేశంకోసం ప్రాణాలర్పించవలసిన అవసరం యెంతయినా వుందని గట్టిగా నమ్మాను. కాని ఈ దుర్ఘటకార్యం యెలా నెరవేర్చాలో బోధపడలేదు; ఎవరినయినా అనుకరిద్దామంటే, దృష్టాంతం కన్పించలేదు.

కాని నాలో వుత్సాహానికి తిరుగులేదు. మేము పల్లెటూరులో పుట్టి పెరిగాము. కలకత్తా బాలురమాదిరి ప్రతి విషయాన్ని తేలికగా చూడటం మావల్ల కానిపని! అందువల్లనే మా దేశభక్తి చాలా గాఢమైనదనుకుంటాను. మా కార్యకర్తలు వుపన్యాసాలిచ్చేవారు. మేమేమో చందాలలిస్టు చేతపట్టుకుని, నిద్రాహారాలు మాని, మిట్టమధ్యాహ్నంపూట ఇంటింటికి బిచ్చానికి బయలుదేరేవాళ్ళము; రోడ్డుప్రక్కన నిలబడి కరపత్రాలు పంచటమూ, మిఠాయిగులకు కుర్చీలు, బల్లలు సర్దటమూ, మా కార్యకర్తలను యెవరయినా పల్లెత్తు మాటలంటే, తగాదాకు కాలుదువ్వటమూ మాకార్యక్రమం!

పట్టణ బాలురు మాప్రవర్తనచూసి, 'పల్లెటూరి సరుకు' అని, పేరుపెట్టేవారు మాకు!

పర్సనలు అసిస్టెంటు నవుదామని కలకత్తా చేరి, గారీ బాల్డీని కావాలని కలలుగంటున్నాను.

ఇంతలో సురబాల తండ్రి, మా తండ్రి సంప్రదించుకుని సురబాలను నాకిచ్చి పెళ్లిచేద్దామని ప్రయత్నాలు చేస్తున్నారు.

నేను పదిహేనోయేట కలకత్తా వచ్చాను; అప్పటికి

సురబాలకు యెనిమిదేళ్లుంటవి. ఇప్పుడు నాకు పద్దెనిమిది జరుగుతూంది. పెళ్ళియీడు దాటిపోతుందని తండ్రిగారు అభిప్రాయపడ్డారు. ఇక్కడ నేను 'జీవితాంతం బ్రహ్మచారిగా వుండి, దేశంకోసం ప్రాణాలర్పించాలని' లోలోపల శపథంచేశాను. 'చదువు పూర్తికానిదే, పెళ్ళినిషయం తలపెట్టవద్దని' ఇంటికి వుత్తరం వ్రాశాను.

రెండుమూడు మాసాలు గడిచినాక, వకీలు రామలోచనుతో సురబాల పెళ్ళి అయిందని తెలిసింది. పతిత భారత దేశంకోసం చందాల వసూల్లో మునిగితేలుతున్న నాకు ఈ వార్త చాల తుచ్ఛంగా కన్పించింది.

ఎంట్రెన్సు పూర్తిచేశాను. మొదటి సంవత్సరపు పరీక్షలు దగ్గరకు వస్తున్నవి. ఇవ్వాడే తండ్రిగారి మరణవార్త వచ్చింది. అందువల్ల ఉద్యోగాన్వేషణకు బయలుదేరవలసి వచ్చింది. చివరికి నానా తిప్పలుపడి మారుమూలస్కూల్లో సెకండరీగ్రేడు నౌకరి సంపాదించాను.

నాకు తగినపని దొరికిందని వుబలాటపడ్డాను. విద్యార్థులకు దేశపరిస్థితులు బోధచేసి, ఉత్సాహం పురికొల్పి దేశసేవకులుగా తయారు చేద్దామనుకున్నాను.

వుద్యోగంలో ప్రవేశించాను. అందరిదృష్టీ దేశకళ్యాణం మీదకంటే రాబోయే పరీక్షలమీదే యెక్కువగావుంది. విద్యార్థులకు గ్రామరు, అల్జిబ్రా తప్ప ప్రపంచవిషయాలు బోధించడం హెడ్మాష్టరుగారికి గిట్టదు. రెండుమాసాలకే నా ఉత్సాహమంతా సన్నగిలింది.

నాలాంటి ప్రతిభావిహీనులు అనేకం సంకల్పించు

కుంటూ ఉంటారు. కాని కార్యక్షేత్రంలో అడుగిడి మెడమీద కాడిమోపి తోక మెలిపెట్టినప్పుడు తలవంచి అన్నిటికీ సహిస్తూ పగలంతా దున్నుతుంటాము. దానికి ప్రతిఫలంగా రాత్రికి కడుపునిండా తిండి దొరుకుతుంది. సంతుష్టి చెందుతాము. ఇక మనలో ఉత్సాహోద్రేకాలు నశించి పోతవి.

ఆ రోజుల్లో అగ్నిప్రమాదాలు జాస్తి కావటంచేత ఒక మాష్టరు న్యూక్లోనే ఉండేవాడు. నేను ఒంటరిగాణ్ణి గనుక ఆ భారం నామీద పడింది. న్యూక్లుకు ఆనుకుని పూరిపాక ఉంది. నేను అందులో ఉంటున్నాను.

న్యూక్లు పూరికి కొంచెం పెడగా చెరువుపిడ్డనవుంది. చుట్టూ పోకచెట్లు, కొబ్బరిచెట్లు పెరిగినవి. న్యూక్లునానుకుని పెద్ద నిమ్మచెట్లు రెండువున్నవి. వాటినీడ మాష్టర్లకూ, విద్యార్థులకూ చాలా ఉపయోగించేది.

నే నొకవిషయం మరిచాను. అది ఇప్పటివరకు వుల్లేఖించ తగినదిగా తోచలేదు. యిక్కడ గవర్నమెంటు ప్లీడరు రామలోచనబాబు యిల్లు మా న్యూక్లుకు సమీపంలోనే వుంది. వారితోపాటు వారిభార్య-నాబాల్య స్నేహితురాలు సురబాలకూడా ఉంటున్నదని నే నెరుగుదును.

రామలోచన బాబుతో నాకు పరిచయమయింది. సురబాలతోటి నా బాల్య స్నేహాన్నిగురించి వారికి తెలుసో తెలియదో నేను చెప్పలేను. నేనుకూడా ఈ కొద్దిపరిచయంతో వారిపద్ద యీప్రస్తి తేవటం మంచిదికాదనుకున్నాను. అసలు సురబాలతో ఎొకప్పుడు, జీవితంలో నాకు గాఢస్నేహమున్న దనికూడా మనసుకు రాలేదు!

ఒకసారి సెలవురోజున వారింటికివెళ్ళాను. ఏవిషయాన్ని గురించో చర్చిస్తున్నాము. బహుశా భారతదేశ దుస్థితిని గురించేమో ! ఆ విషయంమీద ధూమపానంచేస్తూ గంటల తరబడి అనర్గళంగా మాట్లాడుతూ గడపవచ్చు.

ఇంతలో పక్క గదిలోనుంచి గాజుల గలగల, దుస్తులు సవరించిన శబ్దము, సుకుమార పాదాల సవ్వడి వినిపించినవి. ఎవరో కిటికీ తలుపు సందునుంచి కుతూహలంతో నావంక చూస్తున్నారనిపించింది.

మరుక్షణమే నాకు సురబాల నేత్రాలు తలపుకు వచ్చినవి. విశ్వాసము, సారళ్యము, బాల్యప్రేమ చిప్పిల్లుతుండేవి. ఆమె నేత్రాలు – నల్లని కనుపాపలు, స్థిరమైన స్నిగ్ధదృష్టి ఉన్నట్టుండి ఎవరో నా హృదయాన్ని గుప్పెట్లో బిగించి నొక్కివేస్తున్నట్లుంది; వేదనతో నా హృదయము పచ్చి పుండు మాదిరి అయింది.

నేను పూటపాకకు తిరిగివచ్చాను. కాని బాధ యథాతథంగానేవుంది. నేను నా పనిపాటలు చూసుకునేనాణ్ణి కాని ఆవేదన తగ్గలేదు. మనస్సు భారాక్రాంతమై తల్లడిల్లుతూవుంది.

రాత్రికి కొంచెం స్థిమితపడి 'ఇలా జరిగించేమిటా ?' అని ఆలోచించసాగాను. 'నీ సురబాల యేమయింది ?' అని మనస్సు ప్రశ్నించింది.

"మనస్ఫూర్తిగా వద్దనుకున్నాను. కాకపోయినా ఎల్ల కాలమూ నాకోసం కనిపెట్టుకు కూర్చుంటుందా ?" అని నచ్చ జెప్పటానికి ప్రయత్నించాను.

"ఆనాడు కావాలనుకుంటే, పొందగలిగేవాడిని. ఇవాళ తల బద్దలుచేసుకున్నా, ఒక్కసారి కంటితో చూసే సాహసం కూడా లేదు. ఆ చిన్నప్పటి సురబాల నీకెంత ఆత్మీయురాలు అయినప్పటికీ, ఇవాళ ఆమె గాజులరవళి, శిరోజాలు వెదజల్లే తమ్మని సువాసనలు మనసార తిలకించుకోవచ్చు. కాని మధ్యను అడ్డుగోడమాత్రం వుంటుంది."

"అయితేమాకై, అసలు సురబాల నాకు యేమవుతుంది?"

"ఇవాళ ఏమీకాదని అంగీకరిద్దాము. కాని ఒకనాడు యెంత సన్నిహితురాలు కావటానికి అవకాశంవచ్చింది?"

అమాట అతిశయాలవాస్తవం! కావాలనుకుంటే, ఆనాడు అందరికంటె సన్నిహితురాలు, ఆత్మీయురాలు అయేది. నా కష్టసుఖాల్లో పాలుపంచుకునేది. కాని నేడు దూరమైపోయింది. పరాయిమనిషి అయింది. నేను కంటితో చూడరాదు, మాట్లాడితే తప్పు. ఆమెనుగురించి ఆలోచిస్తే పాపం! రామలోచనుడనే అపరిచిత వ్యక్తిఎక్కడినుంచో వచ్చి, నాలుగుమంత్రాలు వుచ్చరించి, సురబాలను తృణకాలంలో దూరంగా తన్నుకు పోయాడు.

మానవసమాజంలో నవ్యనీతిని నేనేమీ ప్రచారం చేయబోవడం లేదు; సాంఘిక కట్టుబాట్లను తుత్తునియలు చేయటంకూడా నాకిష్టంలేదు. నేనుమాత్రం నా మనోభావాలను వెలిబుచ్చుతున్నాను. నా మనసులో వున్నవుయ్యే భావాలన్నీ ఆలోచించదగినవా? కాని నేను ఏం చేయను? రామలోచనుని ఇంట్లో గోడచాటున నిలబడివున్న సురబాల,

వారికంటె నాకే యెక్కువ ఆత్మీయులనే భావం నన్ను వెన్నాడుతూ వుంది. యిలా ఆలోచించటం, అసంగతము, అన్యాయమనికూడా అంగీకరిస్తాను కాని ఈమాదిరి జరగటం అస్వాభావికము మాత్రం కాదు.

నాకు యేపనీ చేయబుద్ధి పుట్టటంలేదు. మధ్యాహ్నము క్లాసులో పిల్లలు చదువుకునేటప్పుడు, వెచ్చని గాలులు సిమ్మ పూత సువాసనలతో మిళితమై వస్తున్నప్పుడు నా మనస్సు పరి పరివిధాల పోయేది. నా మనోరథ మేమిటో నాకే తెలియదు. కాని, భవితవ్యాన్ని గురించిన కలలతో, విద్యార్థుల్ని దేశ సేవకుల్నిగా రూపొందించాలనే సంకల్పంతో, స్కూలులో వ్యాకరణ దోషాలు యెత్తి చూపటంతో జీవితం గడపాలనే శోరికమాత్రం బొత్తిగా లేదని నొక్కి చెప్పగలను.

స్కూలు చివరిగంట కొట్టినాక, వొంటరిగా కూర్చోవటం మనస్కరించటంలేదు; పెద్దమనిషి యెవరైనా కలుసుకుందామని వస్తే, అదీ చికాకుగా వుంటుంది. సాయంకాలం చెరువుగట్టున పోకచెట్లు, కొబ్బరిచెట్ల మర్మర ధ్వనులువింటూ యెన్నో ఆలోచించేవాణ్ణి. మానవ సమాజము జటిలమైన ఒక భ్రాంతిజాలం వంటిది! సకాలంలో పనులు నిర్వర్తించటం యెవరికీ గుర్తువుండదు; ఆ తర్వాత అకాలంలో అనుచిత వాంఛలతో క్రిందుమీదవుతూ వుంటాము.

నాలాంటి వ్యక్తి సురబాలను పెళ్ళాడి, జీవితం సుఖంగా వెళ్ళబుచ్చేపని; కాని నేను గారీ బాల్డ్‌ని కావాలని బయలు దేరాను. చివరకి జరిగిందేమిటి? ఒక పల్లెటూరు స్కూలులో సెకండరీ గ్రేడు టీచరు నయాను! రామలోచనుడు వకీలు;

వారికి ప్రత్యేకించి సురబాలనే భార్యగా పొందవలసిన అవసర మేమీలేదు; మూడుముళ్లూ పడేక్షణం వరకూ, వారికి సుర బాల అయినా ఎొకటే, ఇందుబాల అయినా ఎొకటే! ఆ రామలోచనబాబే, దూరదృష్టిలేకుండా సురబాలను చేబట్టి గవర్నమెంటు ప్లీడరయి, రెండుచేతులా డబ్బు సంపాదిస్తు న్నాడు. పాలు కాటువాసన వచ్చినరోజున సురబాలమీద కసురుకుంటాడు. మనస్సు ప్రసన్నంగావున్నరోజున కంసాలిని పిలిచి, ఆమెకు నగలుచేయిస్తాడు. వారు స్థూలకాయులు, కోటు వేస్తుంటారు; జీవితంలో అసంతృప్తి అనేది యెరగరు. వాడికి యేనాడూ చెమటపుట్టున కూర్చుని, రాత్రిళ్ళు నక్షత్రాలు లెక్కిస్తూ గడప వనిలేదు!

రామలోచనబాబు కోర్టువని తగిలి, పొరుగూరువెళ్లారు. స్కూల్లో నామాదిరే, సురబాలకూడా యింట్లో యేకాకిగా వుండవచ్చు!

ఆనాడు సోమవారమని గుర్తు! వుదయంనుంచీ మబ్బు పట్టింది. పదింటికి వర్షం ప్రారంభమయింది. హెడ్మాష్టరు మొయిలు చూసి, స్కూలుకు సెలవిచ్చారు. కారుమబ్బులు యేదో మహాసన్నాహంతో ఆకాశంలో అటూ ఇటూ పగ లంతా పరుగులిడుతున్నవి. మరుచటిరోజు సాయంత్రానికి కుంభ వర్షంతోపాటు, పెనుగాలికూడా సాగింది. ప్రొద్దుపోయిన కొద్దీ గాలి-వాన వుధృతమయింది. మొదట్లో తూర్పుగాలి కొట్టింది; తర్వాత క్రమంగా వుత్తరంనుంచి, ఈశాన్యమూలనుంచి గాలి వీస్తూవుంది.

హెడ్‌క్లర్క్‌ను, కలెక్టరు పర్సనల్ అసిస్టెంటును, గారీ బాల్డిని—యేవీకాలేదు; చివరికి వల్లెటూరు బడిపంతులిని అయినాను! నా సంపూర్ణ జీవితంతో తులనాకాలంపాటు, ఒక అనంతరాత్రి ఉద్భవిల్లింది. నా దీర్ఘాయువ్యులో ఆ 'ఒక్క-రాత్రి' యీ క్షుద్రజీవితంలో పరమసార్థక మయినట్లు యెంచుతున్నాను.

శాస్త్రీయ నవల

'అల్లాహో అక్బర్' నినాదంతో రణరంగము ప్రతిధ్వనించింది. ఒకవంక మూడులక్షలమ్లేచ్ఛ సైన్యము, మరొక వంక మూడు వేల ఆర్యసైన్యము వుంది. పరదమధ్య పిప్పలీ వృక్షం మాదిరి హిందూ వీరులు అహోరాత్రులుయుద్ధంచేస్తూ చెక్కు-చెదరకుండా నిలువరించి వున్నారు. కాని ఇప్పుడు పరాజయలక్షణాలు కనుచూపుమేరలో గోచరిస్తున్నవి. పరాజయం పొందగానే భారతవిజయపతాక నేలకు వొరుగుతుంది. నేటి అస్తాచలగామి సూర్యునితోపాటు, భారతగౌరవభానుడు అస్తమిస్తాడు.

'హరహర మహాదేవ్' పోరకులారా, ముప్పయివిదుమంది అనుచరులను వెంటబెట్టుకుని, విచ్చుకత్తి చేబట్టి, అశ్వారూఢుడై, భారతఅధిష్ఠానదేవతచేతితోవిసరినవజ్రదండంమాదిరి శత్రుసైన్యంమీద విరుచుకుపడిన ఆ యువకుడెవరో చెప్పగలరా? ఎవని శౌర్యప్రతాపాలకు సమస్తతురుష్కసైన్యము, ప్రచండ ఝంఝామారుతానికి అడవిలోని చెట్లమాదిరి గజగజలాడిపోయినవో వూహించగలరా? ఎవని వజ్రకంఠంనుంచి వుద్ఘోషితమైన 'హరహర మహాదేవ్' నినాదంవిన్న మూడులక్షలసైనికులు 'అల్లాహోఅక్బరు' ఆకాశంలోవిలీనమయిందో, తళతళ మెరిసే, యెవని ఖడ్గ సమక్షాన, శార్దూలాక్రమిత

మేమంమాదిరి శత్రుసేన తొక్కిడించి, వలాయనమంత్రం పఠించిందో, ఆనాటి ఆర్యావర్త సూర్యభగవానుడు, తన సహస్ర రక్త కర స్పర్శతో యెవని రక్తసిక్త ఖడ్గాన్ని ఆశీర్వదించి, అస్త్రాదికి విశేషించటానికి వెళ్ళాడో వూహించగలరా?

అతనే కాంచీరాజ్య సేనాధిపతి, భారత దేశ చరిత్రలో ధ్రువనక్షత్రము అయిన, మన లలితసింహుడు!

2

ధివాళ కాంచీనగరంలో యెందుకు నేడుకలు జరుగుతున్నవి? రాజప్రాసాదాలమీద విజయపతాకం ఎందుకులా వుయ్యాలలూగుతూవుంది? గాలి వుర వడికా? కాదు, కాదు, ఆనందోద్వేగంతో! ప్రతివాకిట కదళీవృక్షాలు, మంగళ తోరణాలు అమర్చారు. యింటింటా జయధ్వానాలు మారు మ్రోగుతున్నవి; దారిపొడుగునా దీపమాలలు విరాజిల్లుతున్నవి. నగరమంతటా, చివరికి గోడలమీదకూడా, జనం క్రిక్కిరిసివున్నారు. పురవాసులు ఇంత ఉత్సుకతతో ఎవరి కోసం నిరీక్షిస్తున్నారు?

ఆకస్మాత్తుగా పురుషకంఠాలు జయధ్వానాలు, కామినీ కంఠాల హర్షధ్వానాలు మిళితమై, ఆకాశాన్ని భేదిస్తూనక్షత్ర లోకాన్ని అందుకున్నవి. ఆకాశంలోని నక్షత్రాలన్నీ గాలికి కంపించే దీపశిఖలమాదిరి కంపిస్తూన్నవి.

ఉత్తమాశ్వాన్ని అధిరోహించి, పురద్వారాన ప్రవేశించే ఆ వీరశిఖామణిని గుర్తించారా? అతనే మనపూర్వ పరిచిత కాంచీరాజ్య సేనాధిపతి లలితసింహుడు! శత్రు

సంహారంచేసి, కాంచీమహారాజు పాదపద్మాలకు, శత్రురక్త రంజితమయిన ఖడ్గాన్ని బహూకరించటానికి మన సేనానాయకుడు విచ్చేస్తున్నాడు; అందుకే యీ వుత్సవాలు !

కాని, యీ విజయధ్వానాలను సేనాపతి పరికిస్తున్నట్టు లేదు. పురకాంతలు కురిపించే పుష్పవృష్టిమీదికి అతని చూపు పోవటంలేదు. అడవిలో దప్పికగొన్న బాటసారి సరోవరం వద్దకు పరుగుతీస్తు, నెత్తిమీదరాలే యెండుటాకుల విషయం ఆలోచిస్తాడా ? అధీరచిత్తుడైన లలితసింహునికి యీ సన్మానోత్సవాలు యెండుటాకుల మాదిరి నీరసంగా, సూమామాలు విషయంగా కన్పించినవి !

అంతఃపుర ప్రాసాదంవద్దకు రాగానే కళ్ళింలాగి, అశ్వరాజాన్ని క్షణకాలం నిలిపాడు. అతను వొకసారి ప్రసాదగవాక్షంవైపు తృషిత నేత్రాలతో చూశాడు. క్షణకాలంపాటు లజ్జావనత దృష్టి అతనిమోము మోదికి ప్రసరించింది విద్యుల్లతమాదిరి ! రెండు అనింద్యహస్తాలు పైనుంచి వొక పూమాలను జారవిడిచినవి. లలితసింహుడు తక్షణమే క్రిందకిదిగి, నేలమీదపడిన ఆ పూమాలను తీసి, మకుటానికి అద్దుకుని, కృతార్థదృష్టితో పైకి కన్నెత్తిచూశాడు. అప్పటికే తలుపులు మూయబడినవి. దీపం ఆరిపోయింది.

3

వేలాది శత్రుసేనలముందు చలించని ఆ వీరుడు మృగనేత్రి సమక్షాన పరాజితుడయ్యాడు. అతను చాలాకాలంనుంచి రాతికోటవలె ధైర్యం కాపాడుకుంటూ వస్తున్నాడు. నిన్న

సాయంకాలం లజ్జాదరాలు మిళితమైన ఆ మృగనేత్రి దృష్టి కోట పునాదులు కదిలించివేసింది. ఇన్నాళ్ళ ధైర్యమూ తృణ కాలంలో మంటకలిసింది. ఛీ, ఛీ సేనాపతీ! విశ్వవిజేతలైన మీలాంటి వీరపురుషులు, దొంగమాదిరి అంతఃపుర వుద్యాన వనకుడ్యాన్ని లంఘించటం సబబా?

కాని నవలా రచయితకు అడ్డంకులేమీ వుండవు. అతనిని ద్వారపాలకులు అడ్డగించరు, అసూర్యంపశ్యలు తర ఫునకూడా అతనికేమీ అభ్యంతరం రాదు! కాబట్టి, యీ చక్కని సందెవేళ దక్షిణవాయువులు వీచే, అంతఃపుర వుద్యాన వనంలోకి ఒకసారి ప్రవేశించాలి! పాఠకులారా, మీరుకూడా రండి! పాఠకులారా, యిష్టమయితే, మీరూ మా వెనువెంట రావచ్చని అభయమిస్తున్నాను!

ఒక్కసారి పరిశీలించిచూడండి. సంధ్యాతారవలె, వకుళ వృక్షంవద్ద వచ్చికపరువుమీదవున్న రమణీమణి యెవరో గుర్తించారా? ఇంత చక్కదనం మీరెన్నడైనా చూశారూ? ఈ చక్కదనం వర్ణించగలమా? భావయేదైనా మంత్రశక్తితో ఈ సజీవ యవ్వనసౌందర్యాలను చిత్రించగలదా? పాఠకులారా! మీకు రెండోపెళ్ళి అయివుంటే, భార్యమోమును మనసుకు తెచ్చుకోండి! అందాలుచిందే పాఠికలారా! ఏ యువతిని చూసి, మీరు మీ చెలికత్తెతో – "చూపులకి యేమంత అందంగావుంది; మొత్తంమీద పరవాలేదులే!" అని చెప్పబడిన యువతి మోమును గుర్తుకు తెచ్చుకొనండి! ఆ పొగడచెట్టు క్రింద కూర్చున్న రాకుమారితో, ఆ యువతిని పోల్చవచ్చును! ఆమే మన రాకుమారి విద్యున్మాల!

రాకుమారి ఎొళ్ళో పూలుపోసుకుని, తలవంచుకుని దండగుచ్చుతూవుంది. ఆ సుకుమారమైనవనికూడా చేయలేక ఆమె చేతివేళ్ళు నొప్పిపుడుతున్నవి. ఆమె వుదాసీనదృష్టి యెచ్చటో చింతారాజ్యంలో పరిభ్రమిస్తూవుంది. ఇంతకూ ఆమె యేమి ఆలోచిస్తున్నట్టు ?

కాని, ఈ ప్రశ్నకు నేనుగా సమాధానం చెప్పను. రాకుమారి యేకాంతహృదయ మందిరంలో ఈ నిస్తబ్ధసంధ్యా సమయాన, యేమర్త్యదైవానికి నీరాజనాలు అర్పింపబడు తున్నవో ! అపవిత్రకుతూహలంతో అక్కడకు ప్రవేశించ కూడదు. అదిగో, వెచ్చని నిట్టూర్పు, సువాసనలు వెదజల్లే పూజాధూపధూమముమూదిరి, గాలిలోకలిసిపోయింది. రెండు కన్నీటిచుక్కలు, కోమలకుసుమ కోరకాలవలె అజ్ఞాతదేవత పాదాలవద్ద రాలినవి.

ఇంతలో వెనకనుంచి గంభీర వుద్వేగంతో కంపించే పురుషకంఠం 'రాకుమారీ!' అని పిలిచింది.

రాకుమారి భయంతో చీత్కారంచేసింది. నలుదిక్కుల నుంచి సైనికులు పరుగెత్తుకుంటూవచ్చి, అపరాధిని కైదు చేశారు. ఆమెకు తెలివివచ్చేవ్వటికి, సేనావతి బంధింపబడ్డాడని తెలిసింది.

4

యీఅపరాధానికి న్యాయశాస్త్రం పురిశిక్షవిధిస్తుంది. కాని మహారాజు, సేనావతి సేవలను స్మరించి, పదవీభ్రష్టుణ్ణి చేసి, వదిలాడు. సేనాని మనసులో 'రాకుమారీ! నీ నేత్రాలు

కూడా నన్ను వంచించినప్పుడు, యింకా ప్రపంచంలో సత్య మనేది యెక్కడవుంది? నేటినుంచి నేను మానవజాతికే పరమ శత్రువును' అనుకున్నాడు. అనాటినుంచి వొక దొంగల ముఠాకు నాయకుడై, అడవుల్లో వుంటున్నాడు.

పాఠకులారా? అప్పుడు మనమైతే యేంచేసివుండేవాళ్ళము? తక్షణమే మరొక వుద్యోగంకోసం అన్వేషించేవారము; లేకపోతే వార్తాపత్రిక నొకదాన్ని నెలకొల్పేవారము! అందులోనూ కష్టాలు యెదుర్కొవాలసి వస్తుందనటంలో సందేహమేమీలేదు కాని, నవలల్లో సులభమూ, వాస్తవ ప్రపంచంలో దుర్లభమైన నేనాధిపతివంటి వీర పురుషులు ఆ రెంటిలో యేదీ చేయరు! వారు సుఖంగావుంటే, ప్రపంచానికంతటికీ మేలు చేకూరుస్తారు. తమ మనోరథానికి యేమాత్రము భంగం వాటిల్లినా, కల్లెర్రజేసి – "రాక్షస ప్రపంచమా, రాక్షస సమాజమా, నిన్ను కాలరాచి పగసాధిస్తాను' అని, తక్షణమే బందిపోటునాయకుడై, తన కార్యక్రమానికి పుస్తకమిస్తాడు. ఇలాంటివి ఆంగ్ల కావ్యాలలో తగులుతుంటవి; రాజపుత్రులలో కూడా ఈ సాంప్రదాయం వున్నదని గట్టిగా చెప్పవచ్చు.

బందిపోటు దొంగల వువ్వదవాసికి దేశమంతా భయభ్రాంతులయారు; కాని ఈ గజదొంగలు అనాధులకు సాయపడుతున్నారు; దీనులకు ఆపత్తులు, దుర్బలులకు ఆశ్రయంగా వున్నారు. కేవలం ధనికులకు, రాజకుటుంబీకులకు, రాజ కర్మచారులపాలిటి మాత్రం కాలయములని చెప్పవచ్చు!

దట్టమైన అడవి; ప్రొద్దుగ్రుంకుతూవుంది. చెట్లనీడవల్ల అకాలంలోనే చీకట్లు ముసురుతున్నవి. యెవరో యువకుడు

వొంటరిగా అపరిచితమార్గానపడి వెళ్ళుతున్నాడు. అతని సుకుమార శరీరము, మార్గాయాసంచేత బడలిక జెందింది; అయినా అతనిలో దీక్ష, దృఢత్వం కానవస్తున్నవి. నడుమున ప్రేలాడుతున్న ఖడ్గంకూడా అతనికి భారంగా వున్నట్లు తోస్తూ వుంది. చుట్టుపక్కల యే కొంచెం అలికిడి అయినా ప్రుళ్ళిపడి లేడిమాదిరి బెదిరిపోతున్నాడు. కాని చీకట్లు దట్టముపుతున్న రాత్రివేళ, యెన్నడూ అడుగిడని అరణ్యమార్గానపడి, దృఢ సంకల్పంతో సాగిపోతున్నాడు.

దూతగలు నాయకునివద్దకువచ్చి – "ఇవాళ పెద్దజంతువు చిక్కింది! శిరసున మకుటము, రాజదుస్తులు, నడుమున ఖడ్గం ప్రేలాడుతూ వుంది" అని వర్ణించి చెప్పారు.

"నేను వేటాడుతాను, మీరు ఇక్కడేవుండండి."

ఆ బాటసారికి హఠాత్తుగా యెండుటాకుల గలగల వినిపించింది; ఔత్సుక్యంతో అతను నలువైపులా కలయ జూస్తున్నాడు.

ఇంతలో అతని వక్షస్థలంలో రివ్వున ఒక బాణం వచ్చి గుచ్చుకుంది. అతను 'అమ్మా!' అని నేలకు వొరిగాడు.

ఆ సర్దారు దగ్గరకు వెళ్ళి, మోకరిల్లి, వంగి, ఆహత గాత్రుని మోమువంక చూశాడు. ఆ బాటసారి సర్దారు చేయి పట్టుకుని, మృదుస్వరంతో ఒక్కసారి – 'లలిత్!' అన్నాడు!

ఆ సర్దారు హృదయం ప్రయ్యలయింది; 'రాకుమారీ!' అని పెద్దపెట్టున ఆర్తనాదం చేశాడు!

దొంగలందరూ వచ్చారు. వేటకాడు, వేటాడబడిన వ్యక్తీ యిద్దరూ ఆలింగనబద్ధులై చచ్చివడివున్నారు !

రాకుమారి ఒకనాడు సందెవేళ, అంతఃపుర వుద్యాన వనంలో, తెలియక, లలితసింహనినిమోద రాజదండం విసిరింది; లలితుడు అలానే సందెవేళ, తెలియక, రాకుమారినిమోద బాణం విసిరాడు. యీ ప్రపంచానికి వెలుపల యెక్కడయినా వీరిద్దరూ కలునుకునివుంటే, పరస్పరం క్షమించుకుని వుంటారని ఆశిస్తాను.

సమర్పణ

బృందావనుడు రోషంతో "నేనిక ఈ కొంపలో ఒక్కక్షణం వుండను." అన్నాడు తండ్రితో.

"కృతఘ్నుడా! బాల్యంనుంచీ పెంచి పెద్దవాణ్ణిచేశాను. ముందు ఆ ఋణం తీర్చుకో. తర్వాత పౌరుషం చూపుదువుగాని" అన్నాడు తండ్రి యజ్ఞనాథుడు.

ఆ కుటుంబంలో అన్నవస్త్రాల పద్దుచూసి, పెద్దగా ఖర్చు అవుతుందనటానికి సావకాశంలేదు. పూర్వకాలపు మహర్షులవలె అన్నవస్త్రాల విషయంలో మితిలేని పొదుపుతో జీవితం గడుపుతున్నాడు. యజ్ఞనాథుని వైఖరిలో ప్రాచీన ఋషుల ఆదర్శమే ప్రతిబింబిస్తూంది. కాని, కొంత ఆధునిక సమాజ సంసర్గ దోషంవల్లా, కొంత శరీరరక్షణకు సంబంధించిన అనివార్యమైన ప్రకృతి నియమాల ఒత్తిడివల్లా, అతను సంపూర్ణసిద్ధిని అందుకోలేక పోయాడు.

పెళ్ళికానంతవరకు కుమారుడు అన్నీ సహించాడు. కాని ఆ మూడుముళ్ళూ పడగానే, అన్నవస్త్రాల విషయంలో తండ్రికొడుకుల ఆదర్శాలు కలియలేదు. భేదిస్తూవచ్చినవి. కుమారుని ఆదర్శం క్రమంగా ఆధ్యాత్మికంనుంచి భౌతికానికి మళ్ళుతూవుంది. తుట్టిపాసలకు, శీతాతపాలకు విలవిలలాడే

యీ పార్థివజగత్తును చూసి, బృందావనుని అన్నవస్త్రాల వరి మాణంకూడా క్రమంగా వృద్ధిచెందుతూ వుంది.

ఈ విషయాన్ని గురించి తండ్రికొడుకులు తరచుగా కేచులాడుకునేవారు. చివరికి బృందావనుని భార్యను పెద్దజబ్బు చేసి, నాటువైద్యుడు ఖరీదైన మందుమాడాలని చెప్పినప్పుడు తండ్రి ఆ వైద్యుని 'వట్టి చవట' అని నిర్ణయించి వెంటనే సాగ నంపాడు. కుమారుడు మొదట తండ్రిని కాళ్ళూ చేతులూ పట్టుకొని బ్రతిమాలాడు; తర్వాత హోట్లాటాడు; కాని ఏమీ ప్రయోజనం లేకపోయింది. భార్య మరణానంతరము, కుమారుడు తండ్రిని 'హంతకుడని' నిందించాడు.

"మందు వాడిన వాళ్ళెవరూ చనిపోవటంలా? ఖరీదైన మందులు ఇచ్చినంత మాత్రానరోగి ప్రాణాలు నిలిస్తే, రాజులు మహారాజులు కలకాలమూ యిహలోకంలో వుండేవారేగా? నీ తల్లి ముత్తవ కాలధర్మం చెందినట్టుకాక, నీ భార్య గొప్ప ఆడంబరంగా తనువు చాలించాలేమిటి?" అని తండ్రివాదన!

నిజానికి, బృందావనుడు శోకాంధుడు కాకుండా, నిబ్బరంగా ఆలోచిస్తే, కొంత వూరట కలిగేదే! ఆతని తల్లీ, ముత్తవ చనిపోతూ యెవరూ చికిత్స అనేది యెరుగరు. ఈ ఆచారం వారి యింట్లో పారంపర్యంగా వస్తూవుంది. కాని ఈ కాలవువాళ్ళు పాతపద్ధతులలో చావుకుకూడా యిష్టపడరు. నేను చెప్పేది ఆంగ్లేయులు మన దేశంలో ప్రవేశిస్తున్ననాటి సంగతి! కాని అప్పటి ప్రాచీనులు, ఆనాటి కొత్తకారు ఆచార వ్యవహారాలకు దిగ్భ్రమ చెంది, అమితంగా ధూమ్రపానం చేశేవారు!

కాని చివరికి జరిగిందేమిటంటే, అప్పటి నూతన, శకానికి చెందిన బృందావనుడు, ప్రాచీనకాలాన్ని ప్రతిబింబించే యజ్ఞనాథుతో తగాదాపడి, – "నేనిక ఈ కొంపలో వొక్క క్షణం వుండను" అని చెప్పాడు.

తండ్రి తక్షణమే అనుమతిస్తూ, నలుగురి యెదుట "బృందావనుడికి నేను చిల్లిగవ్వ ముట్టజెప్పినా, గోహత్య చేసినట్టు!" అన్నాడు.

కుమారుడుకూడా నలుగురిలో "నీ డబ్బు యెర్రని యీగాని ముట్టుకున్నా, మాతృహత్య చేసినట్టే!"అని శపథం చేశాడు.

తర్వాతి తండ్రీకొడుకులు దూరమైపోయారు వొకరి కొకరికి. ప్రశాంతంగా వుండే పల్లెలో, యీచిన్న తిరుగుబాటు గ్రామస్తులకు కొంచెం వుల్లాసం కలిగించింది. ముఖ్యంగా బృందావనుడు, వారసత్వాధికారానికి యెడమైనందువల్ల,ఇంచుమించు అందరూ శక్తికొద్దీ యజ్ఞనాథుని దుర్భరవ్యక్తివియోగ దుఃఖాన్ని వుపశమింపజేయటానికి ప్రయత్నిస్తున్నారు."భార్యను వెనకవేసుకవచ్చి, తండ్రితో దెబ్బలాడటం యీ కాలపు వాళ్ళకే తగిపోయింది!" అనేవారు అందరూ!

"భార్యపోతే, మరొక భార్య చిటికెలో వస్తుంది. కాని తండ్రివిషయంలో అదెలా సంభవం?" అని యుక్తియుక్తంగా వాదించేవారు. ఇది దృఢప్రమాణమని నిస్సందేహంగా చెప్పవచ్చుగాని బృందావనులాంటి వ్యక్తిమాత్రం ఈ వాదన విని, అనుతాప తప్తుడవకపోగా, నిశ్చింతుడయేవాడని నా నమ్మిక!

కుమారుడు వెళ్ళిపోయినందుకు, తండ్రి మనసు ఎక్కువ కలత పడిందని చెప్పలేము. ఒకటి ఖర్చు తగ్గింది; రెండు, పెద్ద బెడద తీరిపోయింది. కొడుకు యే నిమిషాన విషం పెట్టి చంపు తాడోనని దిగులుగా వుండేది! అసలే తాను తినేది పిట్టమెతుకులు; దానిమీద చావు భయం! కోడలు పోవటమూ, కొడుకు యిల్లు విడిచి వెళ్ళటముతోటి యిప్పుడు నిశ్చింతగా వున్నాడు!

అతన్ని ఒక్క-బాధమాత్రం పీడిస్తూఉంది. వెళ్ళేవాడు తానొక్కడే వెళ్ళక, బృందావనుడు నాలుగేళ్ళ కుర్రవాణ్ణి కూడా లాక్కుపోయాడు. అందరికన్న ఆ కుర్రవాడి ఖర్చు కూడా తక్కువ. అందుకనే యజ్ఞనాథుకు మనుమడిమీద అంతులేని ప్రేమ! అంత నిర్మల దుఃఖంలోకూడా అతని మనసులో జమాఖర్చుపద్దు వొక్క ఘడియకాలం తలుక్కున మెరిసింది-ఇద్దరూ లేనందువల్ల ఖర్చుతాతా ఎంత తగ్గింది, సాలుకు ఎంత మిగులుతుంది; దానిమీద ఎంతవడ్డీ వస్తుందని!

కాని, ఆ శూన్యగృహంలో చిలిపిపనులుచేసే ముద్దుల మనుమడు గోకులచందు లేకపోవటంమాత్రాలాన, అతనికి ఇంట్లో వుండటం దుర్భరంగావుంది. ప్రస్తుతం పూజ నిర్విఘ్నంగా సాగిపోతూవుంది; అన్నానికి కూర్చున్నప్పుడు ఎవరూ కలబడి లాక్కుని తినటంలేదు, జమాఖర్చులు వ్రాసుకునేటప్పుడు యెవరు సిరాబుడ్డి తీసుకు పరుగెత్తటంలేదు! నిరుపద్రవంగా, ప్రశాంతంగా నిత్యకృత్యాలు జరిగిపోతున్నందుకు అతనిమనసు చాల ఆరాటపడుతూ ఉంది.

మరణానంతరమే, ఇలాంటి నిరుపద్రవమైన శూన్యత సంభవమని తోస్తూవుంది–మనమడు పక్క గుడ్డకు పెట్టిన బెజ్జాలు, కూర్చునేచావబీద వేసినసిరాబొమ్మలు చూసి, అతని మనసు తల్లడిల్లిపోయేది. ఆ కొంటెపిల్లవాడు రెండేళ్ళనాడే, తాత కట్టుకునే ధోవతి చింపి పోగుపెట్టినందుకు నానా చివాట్లు తిన్నాడు! కాని గదిలో పండుకున్నప్పుడు, ముప్పయిమూడు ముళ్ళు వేసి, మురికివోడే ఆ చింపిరిగుడ్డను చూడగానే అతని నేత్రాలు చెమ్మగిలినై. అది పాత గుడ్డగానో, దీపం వత్తులకో వాడకుండా, భద్రంగా వెట్టెలోదాచి, 'గోకుల్ తిరిగివచ్చి, సంవత్సరానికి వొకధోవతి చొప్పున చింపివేసినా, పల్లెత్తు మాట అన'నని మనసులో వొట్టుపెట్టుకున్నాడు.

కాని గోకుల్ రాలేదు. యజ్ఞనాధునికి కాలచక్రం వెనకటికంటె గిర్రున తిరిగిపోతున్నట్టుంది. నానాటికి యిల్లు బావురుమంటున్నట్టుంది.

అతను యింట్లో క్షణం కుదురుగా కూర్చోలేకపోతున్నాడు. పెద్దలందరూ భోజనాలుచేసి సుఖంగా నిద్రపోతుంటే, ఆ మిట్టమధ్యాహ్నం యజ్ఞనాధుడు పొగత్రాగుతూ వీధుల వెంట తిరుగుతున్నాడు; పిల్లలు అతన్ని చూసి ఆడే ఆటలు మాని నిరాదరస్థానానికి వరుగుతీసేవాళ్ళు. అతని మితవ్యయం మీద స్థానిక కవులు రచించిన గేయ సాహిత్యాన్ని అతనికి వినవడేటట్టు గొంతెత్తి గానంచేసేవాళ్ళు; అతనిపేరు తలిస్తే వస్తులు తప్పవేమోనని పితృదత్తనామంకూడా యెవరూ వుచ్చరించేవారు కాదు! జనం యెవరికి తోచిందివారు, మారుపేరు పెట్టారు. పెద్దలు అతనికి 'యజ్ఞనాశము' అని నామకరణం

చేశారు; పిన్నలు 'గబ్బిలాయి' అని యెందుకు పిలిచేవాళ్ళో స్పష్టంగా చెప్పలేకుండా వున్నాము.

2

ఒకనాడు నడిజామున మామిడిచెట్ల నీడవున్న వల్లె టూరు రోడ్డుమీద తిరుగుతున్నాడు. ఒక అపరిచిత బాలకుడు పిల్లలగుంపుకు నాయకుడై, అల్లరి చేయటంలో కొత్తపుంత త్రొక్కుతున్నాడు. పిల్లలందరూ కొత్త కుర్రవాడి గుండె దిటవుకూ నవీన కల్పనాశక్తికీ ముగ్ధులై వశ్యులైపోయారు.

మిగతా పిల్లలమాదిరి ఈ అపరిచిత బాలకుడు ఆటలు మాని పారిపోకుండా, యజ్ఞనాధునివద్దకు వచ్చి పైగుడ్డ మీద దులిపాడు. అందులోనుంచి ఎొకబల్లి ఆ వృద్ధునిమీద పడి, తుర్రున చెట్టుమీదికి పారిపోయింది. ఈ ఆకస్మిక భయానికి వృద్ధుని రోమాలు నిక్కబొడిచినై! పిల్లల ఆనందానికి మేర లేకుండావుంది. యజ్ఞనాధుడు నాలుగడుగులు ముందుకు సాగగానే, భుజంమీది అంగవస్త్రం మాయమయింది. వెనుదిరిగి చూస్తే; అది అపరిచిత బాలకుని తలగుడ్డగా శోభిస్తూంది.

ఆ కొత్త కుర్రవాడి వినూత్న శిష్టాచారానికి యజ్ఞనాధు పరమానందభరితుడయాడు. చాలాకాలంనుంచి యింత విస్మయోచిత మమతాత్వాన్ని పొందలేదు. చాలాసార్లు బుజ్జిగించి రకరకాల ఆశలు చూపి, ఆకుర్రవాడిని కొంతవరకు లోబరచుకున్నాడు.

"నీ పేరేమిటి ?"

"నిత్తాయీ చాందపాల్ !"

"మీ యిల్లెక్కడ ?"

"నేను చెప్పను !"

"మీ నాన్న పేరు ?"

"చెప్పను !"

''ఎందుకని ?"

"నేను పారిపోయి వచ్చాను !"

"ఎందువల్ల ?"

"మా నాన్న నన్ను బళ్ళో చేర్చాడు !"

ఇలాంటి కుర్రవాణ్ణి బళ్ళో వేయటం డబ్బు దండుగ్గ అది తండ్రి తెలివి లేమిని సూచిస్తూవుందని అతను లోలోపల అనుకున్నాడు.

"మా యింటికి వెళ్దాము, వస్తావా ?"

కుర్రవాడేమీ అభ్యంతరం చెప్పలేదు. ఇంటికివచ్చి దారిలో చెట్టునీడను ఆశ్రయం పొందినట్లు, నదురూ బెదురూ లేకుండా తిరుగుతున్నాడు; పైగా తిండి తిప్పల విషయంలో ముందే డబ్బు చెల్లించివున్నట్లు, ఇష్టంవచ్చినమాదిరి అధికారం చలాయిస్తున్నాడు. మధ్య మధ్య గృహస్వామితో తగాదా పెట్టుకుంటున్నాడు. కన్న కొడుకుమీద మన మూట సునాయాసంగా నెగ్గుతుంది; కాని పరాయిపిల్లవాడి యెదుట యజ్ఞనాథే తలవొగ్గవలసి వచ్చింది.

3

యజ్ఞనాథునిఇంట్లో నితాయికిజరిగే ముద్దుమురిపాలు చూసి గ్రామస్తులు ముక్కుమీద వేలు వేసుకున్నారు. 'ముస

లాడు యెక్కువరోజులు జీవించేటట్లులేడు; చస్తూ ఆ పరాయి పిల్లవాడికే తనయావదాస్తి ముట్టజెప్పేటట్లున్నాడని గ్రామస్థులందరికీ క్రూరవాడిమీద ఈర్ష్యగావుంది. వాడికి యెలా కీడు చేయటమూ అని ఆలోచనలో పడ్డారు. కాని వృద్ధుడు నితాయిని కంటికి రెప్పగా చూసుకుంటూ, వాడిని క్షణకాలంకూడా విడిచివుండటంలేదు! పిల్లవాడు నడుమనడుమ వెళ్ళిపోతానని బెదిరించేవాడు. యజ్ఞనాథుడు వాడితో 'నా ఆస్థి అంతా నీకే యిస్తాన'ని ఆశచూపేవాడు. ఆ క్రూరవాడిది చిన్నవయసే, కాని అమాటకు అర్థతాత్పర్యాలు చక్కగా గ్రహించగలుగు!

గ్రామస్థులు ఆ క్రూరవాడి తల్లిదండ్రులెవరో విచారించటం మొదలెట్టారు. 'పాపం ఆ తల్లిదండ్రులు యెంత వటించిపోతున్నారో! ఈ క్రూరకుంక ఇంటికివెళ్ళితానే వ్యూసేఎత్తడు!' అంటూ, బూతుకూతలు కూయసాగారు. వారిలో న్యాయదీక్షకంటె, స్వార్థపరత్వమే మిక్కుటంగా కన్పించేది!

"దామోదరుడనే ఆయన పారిపోయిన కొడుకును వెదుక్కుంటూ ఇక్కడవస్తున్నాడ"ని ఎవరో బాటసారివృద్ధుని చెవిని వేశాడు.

నితాయికి ఈ వార్త వినగానే ముచ్చెమటలుపోసినవి; వాడు ముందురాబోయే ఆస్తిపాస్తులకు నీళ్ళువదులుకునిఎట్లైనా పారిపోవ సిద్ధమయ్యాడు.

యజ్ఞనాథుడు వాడితో-"నిన్ను ఎవరూ కనుకోలేని తావున వుంచుతాను" అని, నచ్చజెప్పసాగాడు.

నితాయికి కుతూహలం కలిగింది. "ముందు చూపించు యెక్కడో?"

"ఇప్పుడు చూపితే, రహస్యం వెల్లడిఅవుతుంది. రాత్రికి చూపుతాను!"

నితాయి నూతనరహస్యం చేజిక్కే ఆశతో పుష్పి పోయాడు. 'మా నాన్న ఊరంతాగాలించి, చిన్నబోయిన మొఖంతో వెళ్ళిపోయినాక, పిల్లలతో దాగుడుమూత లాడు కోవచ్చు! ఎంత వెదికినా, కనపడను. బలే తమాషాగా వుంటుంది. మానాన్న వూళ్లో సందుగొందులన్నీ కాళ్లు అరిగే ట్లు గాలించటమూ, గమ్మత్తుగానేవుంటుంది!' అనుకున్నాడు మనసులో !

అమధ్యాహ్నం యజ్ఞనాధుడు నితాయిని ఇంట్లోదాచి, యెక్కడికోవెళ్ళాడు. అతను వచ్చినాక, నితాయి సవాళ్ళు వేసి, వేపుకుతిన్నాడు.

మసక పడకముందే "వెళ్ళుదాం పద !" అన్నాడు నితాయి.

"కనుచీకటి పడనివ్వు!"

"యింకా ఎప్పుడు వెళ్ళేది?"

"అందరూ నిద్రపోయినాక!"

నితాయి తుణకాలం వూరుకుని "ఇప్పుడు నిద్రపోయా రులే పద" అన్నాడు.

చీకటి దట్టమవుతూంది. కుర్రవాడికి నిద్ర తూలుతూ వుంటే, అతి ప్రయత్నంమీద అపుకుంటున్నాడు. అయినా కునికిపాట్లు పడుతున్నాడు. యజ్ఞనాధు అర్ధరాత్రివేళకు నితాయి చేయిపట్టుకుని మాటుమణిగిన వూరి చీకటిదారిన వడి వెళ్ళుతున్నాడు. అంతటా నిస్తబ్ధతగా వుంది. యెక్కడా

ఒక్క పురుగులేదు. అప్పుడప్పుడు కుక్కల అరుపుమాత్రం వినిస్తూవుంది. కాళ్ళ అలికిడికి నిశాచరపక్షులు యెగిరి, అడవి కేసి పోతున్నవి. నితాయి అమిత భయపడి, వృద్ధునిచేయి గట్టిగా పట్టుకున్నాడు. ఆకటికచీకట్లో నడిచీనడిచీ చివరకు అడవిలో ఒక పాడుబడిన దేవాలయంలోకి చేరారు.

నితాయి కొంచెం వుదాసీనుడై "యిక్కడా?" అని అడిగాడు.

ఆ కుర్రవాడు వూహించినమందిరి లేదు. ఇందులో పెద్ద రహస్యమేముందిగా? తాను ఇల్లువిడిచి దేశ సంచారానికి బయలుదేరినప్పుడు, యెన్నో రాత్రులు ఇలాంటి దేవాలయాల్లో గడిపాడు. ఈ ప్రదేశం దానుడుమాత్రకి పనికిరాకపోదు. కాని దొంగను పట్టుకోటం అతికష్టమేమీ కాదు.

యజ్ఞనాథుడిమధ్యలో పెద్దబండతీశాడు. నితాయి లోనికి తొంగిచూశాడు. క్రింద ఒక కొట్టుమాదిరిఉంది. దీపం వెలుగుతూ వుంది. ఆ కుర్రవాడికి సంభ్రమాశ్చర్యాలతో పాటు భయంకూడా కలగసాగింది.

వృద్ధుడు నిచ్చెన వేసుకుని క్రిందికి దిగాడు. అతని వెంట నితాయికూడా జంకుతూ జంకుతూ దిగాడు.

చుట్టూ ఇత్తడిబిందెలు, మధ్యలో ఒకపీట, దానికి ముందు పసుపు కుంకుమ, పూలదండలు – యిత్యాది పూజాద్రవ్యాలు అమర్చివున్నవి.

నితాయి కుతూహలం కొద్దీ ముందుకు ఒకడుగువేసి చూశాడు. బిందెలనిండా రూపాయలు, మొహరీలు ఉన్నవి.

"నితాయీ! నా యావదాస్థీ నీకిస్తానని చెప్పలేదూ? నావద్ద పెద్దగా ధనంలేదు. నా సర్వస్వమూ ఈ బిందెలలోదే! ఇవాళ అంతా నీకు సమర్పిస్తాను."

ఆ క్రూరవాడు ఆనందంతో యెగిరి గంతువేశాడు. "ఈ డబ్బంతా నాదే! ఇందులో ఒక్క రూపాయికూడా తీసుకోవాగ్?"

"తీసుకుంటే నాచేతులువిరగాలి! కాని ఒక్కవిషయం! నామనమడు గోకులుగాని, లేక గోకులు పుత్రపౌత్రాదుల్లో ఎవరైనా గాని వస్తేమాత్రం ఈధనం వాళ్ళకి అప్పగింతపెట్టాలి!"

నితాయి ముసలాడికి మతి మళ్ళిపోయిం దనుకుని, తక్షణమే అతని షరతుకు అంగీకరించి-"సరే!" నన్నాడు.

"అయితే ఈ పీటమీదకూర్చో!"

"ఎందుకు?"

"నీకు పూజ జరగాలి!"

"దేనికి?"

"అది ఆచారం!"

నితాయి పీటమీద కూర్చున్నాడు. యజ్ఞనాథు వాడికి మంచిగంధంపూసి, బొట్టుపెట్టాడు; మెడలో పూదండవేసి, యెదురుగా కూర్చుని, అస్పష్టంగా యేవోమంత్రాలు వల్లిస్తున్నాడు.

దైవం మాదిరి, వున్నతాసనం అధిష్ఠించి, మంత్రాలు వినటానికి నితాయి భయభ్రాంతుడై-"తాతా!" అని పెద్దగా అరిచాడు!

వృద్ధుడు మారు మాట్లాడకుండా. మంత్రోచ్చారణ చేస్తున్నాడు.

చివరికి కష్టమీద వొళ్ళొక బిందె, నిత్తాయి దగ్గరకు, లాగి, సమర్పిస్తున్నాడు. "నిత్తాయీపాల్ నయిన నేను, పరమానంద కుండూపుత్రుడు యజ్ఞనాధకుండూ, తస్యపుత్రుడు బృందావనకుండూ, తస్యపుత్రుడు గోకులచందుకుండూ, లేక అతని పుత్రపౌత్రులకూ లేక న్యాయంగా చెందవలసిన అతని వంశీకులకు యావత్తు స్థిరచరాస్తులు అప్పగించగలను" అని నిత్తాయిచేత ప్రతీసారీ చెప్పించాడు.

ఇలా వొకేమాట పుచ్చరించీ, పుచ్చరించీ కుర్రవాడు హతబుద్ధి అయాడు. వాడిమాట తడబడుతూంది. ఈ అనుష్టానం పూర్తి అయేవరకు, దీపపు పొగకూ, చెడుగాలికీ లోప లంతా ఆవిరితో నిండిపోయింది; కుర్రవాడి నాలుక తడి ఆరింది; కాళ్ళూచేతులు వెచ్చబడినై; వూపిరాడని పరిస్థితి యేర్పడింది.

దీపంకొడి తగ్గి, ఆరిపోయింది గప్పుమని! ఆ చీకట్లో యజ్ఞనాధు నిచ్చెన యెక్కి పైకివెళ్ళుతున్నాడని కుర్రవాడు గ్రహించి, వ్యాకులపడుతూ – "యెక్కడికి వెళ్లుతున్నావు తాతా?" అని అడిగాడు.

"నేను వస్తాను. నీవు ఇక్కడే వుండు; ఇక నిన్ను నర మానవుడు కనుకోలేడు. కాని గుర్తు పెట్టుకో, యజ్ఞనాధుని పౌత్రుడు, బృందావనుని పుత్రుడు గోకుల్‌చందు"–అని చెప్పి ఆ వృద్ధుడు పైకివచ్చి, నిచ్చెన లాగివేశాడు.

పిల్లవాడికి వూపిరాడటంలేదు.నూతిలోనుంచి మాట్లాడు

తున్నట్టు – "తాతా, నేను మా నాన్నదగ్గరకు వెళ్ళుతా" అన్నాడు.

యజ్ఞనాధు బండమూతపెట్టి చెవిఆనించి వింటున్నాడు– నితాయి క్షీణస్వరంలో చివరిసారిగా "నానా నానా" అంటున్నాడు.

కొంచెంసేపటికి ఏదోపడిన చప్పుడయింది; ఆ తర్వాత శబ్దమూ వినిపించలేదు. తన యావదాస్తి అప్పగింతపెట్టి, ఆ వృద్ధుడు బండను మట్టితో కప్పివేయసాగాడు. దానిమీద పాడువడిన గుడిలోని ఇటుకరాతిముక్కలు పేర్చి, వచ్చిక, మొక్కలుకూడా పెట్టాడు. ఇంచుమించు తెల్లవారవస్తోంది. కాని అతను ఆతావునిడిచి వెళ్ళలేకపోయాడు. మాటిమాటికీ నేలకు చెవిఆనించి వినటానికి ప్రయత్నించసాగాడు. బహుదూరాన, పాతాళంలోనుంచి విలపిస్తునట్టుగావుంది. ఆరాత్రి ఆకాశమంతా ఆధ్వనితోనే ప్రతిధ్వనిస్తున్నట్టు, నిద్రావస్థలోవున్న సమస్తభూతకోటీ తమ పక్కలమీదనుంచి లేచికూర్చుని చెవియొగ్గి వింటున్నట్టుగా తోస్తోంది.

యజ్ఞనాధు తడబడుతూ, వూరికే మట్టిపోస్తున్నాడు లోకం నోటికి మూతపెడదామన్నట్టు!

"నానగారూ!" అని పిలుస్తున్నది యెవరబ్బ!

ఆ వృద్ధుడు మట్టిని కాలితోతన్ని–"యెవరైనావింటారు. మాట్లాడమాకు!" అన్నాడు.

మళ్ళీ యెవరో నానగారూ అనిపిలిచారు.

ప్రొద్దెక్కింది! అతను భయపడుతూ పొలాలకేసి పాగాడు.

అక్కడకూడా యెవరో 'నానగారూ' అనికేక పెట్టినట్టుంది! యజ్ఞనాధు త్రుళ్ళిపడి వెనుదిరిగి చూశాడు–బృందావనుడు!

"నానగారూ! మా అబ్బాయి మీ దగ్గరకు వచ్చి, దాగాడని తెలిసింది. యేడీ వాడు?" అని అడిగాడు బృందావనుడు.

యజ్ఞనాధు ముఖం చిట్లించుకుని, బృందావనుని ముఖంకేసి వంగిచూస్తూ "నీ కొడుకా!" అన్నాడు.

"అవును, గోకుల్! ఇప్పుడు వాడిపేరు నితాయిపాల్! నాపేరేమో దామోదరుడు! చుట్టుపక్కల మీ పేరు ప్రతిష్టలుచూసి, సిగ్గుతో పేర్లుమార్చుకున్నాము. లేకపోతే వచ్చి మంచినీళ్ళు పుట్టేవా?"

ఆమాట చెవిని పడగానే యజ్ఞనాధు ఔన్యాన్ని చేతులతో తడవుతూ, గాలిని పట్టుకోటానికి ప్రయత్నించినట్టుంది. కాని చేతికి ఏమీచిక్కలేదు, వున్నట్టుండి విరమించుకుని నేలమీద పడిపోయాడు.

తెలివి వచ్చినాక, బృందావనుణ్ణి గుడివైపు లాక్కువెళ్ళి–"యేడ్పు విన్పిస్తోందా?" అని అడిగాడు.

"లేదే!"

"చెవి ఆనించి, వినుమా! 'నానా' అని యెవరైనా పిలుస్తున్నారా?"

"లేదు!"

యజ్ఞనాధు అప్పుడు పూర్తిగా నిశ్చింతుడైనట్టుండి. ఆరోజునుంచీ యజ్ఞనాధు అందరినీ "యేడ్పు వినిపిస్తుందా?" అని అడుగుతుంటాడు.

ఆ మతిలేని మాటకు అందరూ నవ్వుకునేవారు.

ఇలానే నాలుగైదు సంవత్సరాలు గడిచినై. యజ్ఞనాథుకు చివరి గడియలు సమీపించినవి. కళ్ళకు చీకట్లు కమ్మినవి; యెగశ్వాస ప్రారంభమయింది. ఆ వికారోద్రేకంలో లేచి కూర్చుని, నలుదిక్కుల రెండుచేతుల్తో తడవుతూ "నితాయీ నా నిచ్చెన యెవరుతీశారు?" అని అన్నాడు.

యజ్ఞనాథుకు, గాలిరాని ఆ చీకటిబిలంలో నుంచి వెలికిరావటానికి నిచ్చెన దొరకకపోయేటప్పటికి, మళ్ళీ మంచం మీద పడిపోయాడు; అతను ఈ నశ్వరజగత్తు అహోరాత్రులు దాగుడుమూతలాటలో, ఒకర్ని ఒకరు అన్వేషించే సావకాశం లేని తావుకు ప్రయాణమయాడు!

— : —

రవీంద్రుని రచనలు

రాణీఘాట్	నవల	3 0
శేషకవిత	,,	3 0
పూదోట	,,	2 0
కంటకం	,,	3 0
చదరంగం	కథలు	2 0
కూలినకుటీరం	,,	2 0
లేబరేటరీ	,,	2 0
రవీంద్ర కథామంజరి	,,	3 0
ముక్తధార	నాటకం	2 0
గీతాంజలి	గేయాలు	2 0

vaaradhionline.com